మనం

జనం కోసం.. అక్షర యజ్ఞం..

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | TADEPALLIGUDEM | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

హైదరాబాద్ సంపుటి: 2 • సంచిక: 44 • పేజీలు:12+16 • వెల: రూ.6 ఆదివారం • 14-1-2018 www.manamnews.com /manamnews



ఏకమవుతారు!



రేపటికల్లా జడ్జిల మధ్య సయోధ్య.. మీరే చూస్తారుగా: ఏజీ వేణుగోపాల్

గీత దాటలేదు: ఇద్దరు జడ్జిల మాట; రాహుల్‌జీ.. రాజకీయం వద్దు: బీజేపీ

భయం వదిలి బయటకు రండి.. కేంద్ర మంత్రులకు యశ్వంత్ సిన్హా పిలుపు



న్యూఢిల్లీ, జనవరి 13:

సుప్రీం కోర్టు జడ్జిలు సోమవారానికల్లా ఏకమైపోతారని అటార్నీ జనరల్ కె.కె.వేణుగోపాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. ''న్యాయమూర్తులందరూ మేధావులు, రాజనీతిజ్ఞులు, అనుభవజ్ఞులు... న్యాయవ్యవస్థ దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా వాదవివాదాలన్నీ సమసిపోతాయి. వారి మధ్య సయోధ్యను కక్షిదారులు, న్యాయవాదులు స్వయంగా చూస్తారు. పరిస్థితి ఇంకా విషమించడాన్ని వారు అనుమతించరని ఆశిస్తున్నాను'' అన్నారు. చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రాకు

మిగతా 7లో..



40 మంది పిల్లలతో..

పడవ మునక

ఐదుగురు విద్యార్థులు గల్లంతు

35 మందిని రక్షించిన గస్తీ నౌక

దహను తీరం సమీపంలో ఘటన

కార్తీ ఇల్లు, కార్యాలయాలపై

ఈడీ దాడులు

చిదంబరం నివాసంలోనూ సోదా

16న విచారణకు కార్తీ

ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసు

వివరాలు 7లో..

ఓఎన్‌జీసీ హెలికాప్టర్

గల్లంతు

ఏడుగురు సిబ్బందితో పయనం

పావుగంటకే సముద్రంలో..

5 మృతదేహాల గుర్తింపు

మిగతా ఇద్దరి కోసం గాలింపు



నింగిలో పతంగుల హరివిల్లు!

కైట్, స్వీట్ కల్చరల్ ఫెస్ట్ ప్రారంభం

'పెరేడ్' గగనతలం రంగులమయం

అలరించిన వివిధ ఆకారాల కైట్స్

ఆకర్షిస్తున్న వేయి రకాల స్వీట్లు

3 రోజుల సంక్రాంతి సంబరాలు

ఎన్‌సీసీ విద్యార్థుల మార్చ్‌పాస్ట్ అదుర్స్..

6లో..

చుక్కలు చూపించిన పల్లెటూర్



హైదరాబాద్‌లో రెండు రోజులుగా నరకం

రాత్రి 10 దాటితే రోడ్ల నిండా వాహనాలే

10 గంటలకు రావాల్సిన బస్సు.. 3.30కి

అర్ధరాత్రి చలిలో రోడ్డుమీదే ఎదురుచూపు

ఊళ్లు వెళ్లాల్సిన ప్రయాణికులు ఉసూరు

బెంగలూరు కంటే విజయవాడ రూటే బిజీ

సందట్లో సడేమియా.. క్యాబ్‌ల తీరింతేనయా

ఎయిర్‌పోర్టు నుంచి దొరకని ఓలా.. ఉబర్

భారీగా ధరలు పెంచేసిన క్యాబ్ ఎగ్రిగేటర్లు

అమీర్‌పేట-మియాపూర్ మార్గమంతా జామ్

ఎల్బీనగర్ సర్కిల్.. అన్నివైపులా పద్మవ్యూహం



హైదరాబాద్, జనవరి 13:

సంక్రాంతి సీజన్ వచ్చేసింది. వరుస సెలవులు కూడా కలిసొచ్చాయి. రెండో శనివారం, ఆదివారం, సోమవారం పండుగ సెలవుతో పాటు మంగళవారం ఒక్కరోజు సెలవు పెట్టుకుంటే ఎంచక్కా ఊళ్లో తిరగొచ్చని అందరూ భావించారు. జన్మభూమి మట్టివాసన

మిగతా 6లో..



మార్చిలో పాస్‌బుక్‌లు

11న రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు పంపిణీ.. రాష్ట్రపతి లేదా ప్రధానమంత్రికి ఆహ్వానం

సమగ్ర భూ రికార్డుల ప్రక్షాళన ఇక్కడే

ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శప్రాయం

ప్రక్షాళన 'పార్ట్-ఎ' ఓకే.. త్వరలో 'పార్ట్-బి'

'ధరణి' పేరుతో కొత్త ల్యాండ్ వెబ్ సైట్

కొత్త రిజిస్ట్రేషన్ విధానం 11నే ప్రారంభం

8 గంటల సమీక్షల్లో సీఎం కేసీఆర్ వెల్లడి



హైదరాబాద్, జనవరి 13:

రాష్ట్రవ్యాప్తంగా మార్చి 11న అన్ని గ్రామాల్లో ఒకేరోజు కొత్త పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రకటించారు. కొత్త

మిగతా 2లో..

వారిది అధికార కాంక్ష

టీఆర్ఎస్‌పై అనవసర విమర్శలు

జైలులో చిప్పకూడు తిన్నోళ్లు

అవినీతి గురించి అడుగుతున్నారు

వారి ఆరోపణలపై స్పందించబోం

ఆధారాలుంటే కోర్టుకు వెళ్లొచ్చు

నిరంతర విద్యుత్‌పై కడుపుమంట

అందుకే కాంగ్రెస్ రాద్ధాంతం

మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్



హైదరాబాద్, జనవరి 13 (మనం ప్రతినిధి):

తెలంగాణలో టీఆర్ఎస్ స్థిరపడితే అధికారంలోకి రాలేమనే భయంతోనే కాంగ్రెస్ నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జైల్లో చిప్పకూడు తిన్నవారూ అవినీతి గురించి మాట్లాడితే స్పందించాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. శనివారం ఆయన తనను కలిసి మీడియా మిత్రులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యుత్ కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై స్పందిం చారు. రాష్ట్రంలో రాష్ట్రంలో 24 గంటల

మిగతా 6లో..

ఇదీ లోకం!



వాతావరణం



తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వాతావరణం పొడిగా ఉంటుంది. పగటి ఉష్ణోగ్రత స్వల్పంగా పెరుగుతుంది. చలి తీవ్రత తగ్గుతుంది. గంటకు 11 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.

గరిష్ఠ ఉష్ణోగ్రత: 32 డిగ్రీలు

కనిష్ఠ ఉష్ణోగ్రత: 18 డిగ్రీలు

గాలిలో తేమ: 44 శాతం

ముహూర్తం

శ్రీహేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం, తిథి: త్రయోదశి తె.2.31 తదుపరి చతుర్దశి; నక్షత్రం: జ్యేష్ఠ మ.1.12 తదుపరి మూల; వర్జ్యం: రా.10.14-12.02; దుర్ముహూర్తం: సా.4.29-5.13; రాహుకాలం: సా.4.34-5.57; శుభసమయం: ఉ.7.00-9.00, మ.2.00-3.00.

సూర్యోదయం: 6.53

సూర్యాస్తమయం: 5.57

రానీ.. బిర్యానీ!

డిష్ ఆఫ్ ద ఇయర్-2017

ఏడాదిలో ఎక్కువ ఆర్డర్లు దీనికే

చికెన్ బిర్యానీపై మనోళ్ల మక్కువ

స్పెషల్‌గా తినాలంటే ఇదే ముందు

ఏడాదిలో 1415 చికెన్ బిర్యానీలు

ఒకే ఒక్క కస్టమర్ రికార్డు ఆర్డర్లు

విదేశీ వంటలెన్నున్నా.. ఇదే టాప్

'స్విగ్గీ' సర్వేలో తేలిన విషయాలు

హైదరాబాద్ సహా 7 నగరాల్లో సర్వే

భారతీయులకు.. కోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. శుభకార్యమైనా, అశుభమైనా కూడా కోడి తెగాల్సిందే. విందు, వినోదాలలోనూ చికెన్ తప్పనిసరి. వినడానికి విడ్డూరంగా అనిపించినా.. వివరాలు వింటే అవాక్కవ్వాల్సిందే! సంక్రాంతి వస్తేనే కాదు.. మామూలు రోజుల్లో కూడా కోళ్లు తెగ తెగుతున్నాయట.

6లో..



మనం సండే స్పెషల్



ఉద్యమంలో చెన్నారెడ్డి కీలకం

ప్రత్యేక ఆకాంక్షను పతాకస్థాయికి తీసుకెళ్లారు

ఆయన స్ఫూర్తితోనే కేసీఆర్ మలిదశ ఉద్యమం

చెన్నారెడ్డి జయంతి వేడుకల్లో నాయిని

తెలంగాణ ఉద్యమానికి మూల పురుషుడు

పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి

హైదరాబాద్, జనవరి 13 (మనం ప్రతినిధి):

తెలంగాణ ఉద్యమంలో చెన్నారెడ్డి కీలకపాత్ర పోషించారని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. ఆయన చేసిన ఉద్యమ తీవ్రతను గమనించే ఆనాటి

మిగతా 6లో..

శిలాఫలకాల కూల్చివేత

- **మహబూబాబాద్ జిల్లా కురవిలో ఘటన**
- **మంత్రులు ప్రారంభించిన 24 గంటల్లోనే**
- **పేర్లు లేవని రెడ్యా అనుచరుల ఆగ్రహం**
- **మండల నాయకత్వంపై కార్యకర్తల అసంతృప్తి**

మహబూబాబాద్, జనవరి 13(మనం ప్రత్యేక ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో టీఆర్ఎస్ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, తుమ్మల నాగేశ్వర్‌రావు, అల్లోల ఇంద్రాకరణ్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అయితే వారు శిలా ఫలకాలు ఆవిష్కరించి 24 గంటలు గడవక ముందే టీఆర్ఎస్‌కు చెందిన రెడ్యానాయక్ వర్గీయులు వాటిని కూల్చేశారు. శిలాఫలకాలపై తమ పేర్లు లేవనే కారణంతో రెడ్యానాయక్ వర్గంలోని కొందరు ఈ శిలాఫలకాలను కూల్చివేశారు. నిన్నటి వరకు తిరుగులేని నాయకుడుగా ఉన్న రెడ్యాకు ఈ వ్యవహారం తలపోటుగా మారింది. కొత్తూరు (సీ) సరిహద్దు ప్రాంతమైన స్టేజీ నుంచి చిన్నగూడూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు రెడ్యానాయక్ రాష్ట్ర మంత్రితో శంకుస్థాపన చేయించారు. శిలాఫలకంపై పేర్లు రాసేందుకు సంబంధించి అధికారులు కొత్తూరు, చింతపల్లికి చెందిన నాయకులను సంప్రదించలేదని, కనీసం గ్రామం పేరు లేకుండా శిలాఫలకం రూపొందించారని ఇరు గ్రామాలకు చెందిన నేతలు చెబుతున్నారు. కొత్తూరు (సీ) సర్పంచ్ తండ ఉమారాణి పేరును కూడా శిలా ఫలకంపై రాయకపోవడంతో గ్రామానికి చెందిన కొందరు రెడ్యా అనుచరులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో రాత్రికిరాత్రే ఆమె పేరును చిన్న అక్షరాలతో రాయించారు. సర్పంచ్ పేరు తండ ఉమా రాణి కాగా వారు తండ ఉమ అని రాయడంతో వారు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ మహిళా సర్పంచ్ అయినందునే నా పట్ల చిన్నచూపు చూస్తున్నారని సర్పంచ్ ఉమారాణి, ఆమె భర్త తండ మల్లేషంగౌడ్ పలువురు సీనియర్ నాయకుల దగ్గర వాపోయినట్లు సమాచారం. ఇక కొత్తూరు ఎంపీటీసీ లక్‌పతి పేరు అసలు శిలాఫలకంలో పెట్టకపోవడంతో గిరిజన కార్యకర్తలు మండల నాయకత్వంపై గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. కొత్తూరు, చింతపల్లి పరిసర ప్రాంతమైతే కందికొండ నుంచి చిన్నగూడూరు రహదారి అని శిలాఫలకం మీద రాయడం ఏమిటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఇరు గ్రామాలకు చెందిన కొందరు ప్రారంభోత్సవానికి ముందు సంబంధిత డీఈని ప్రశ్నించగా వారికి దురుసుగా సమాధానం చెప్పినట్లు తెలిసింది. చింతపల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ ఛైర్మన్ బికోజీనాయక్, ఎంపీటీసీ సభ్యుడు భూక్య విజయ, సర్పంచ్ కూరాకుల రమణ పేర్లను శిలాఫలకంలో పెట్టకుండా చిన్నగూడూరు, కందికొండ, సూధనపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు పేర్లు పెట్టడం ఏంటని వారు అధికారులను ప్రశ్నిస్తున్నారు. శిలా ఫలకాల కూల్చివేతతో ఇన్నాళ్ల రెడ్యా వర్గీయుల్లో అంతర్గతంగా ఉన్న విభేదాలు బయటపడ్డాయని పలువురు చర్చించుకుంటున్నారు. కురవి మండలానికి చెందిన నలుగురు నాయకులే అన్ని విషయాల్లో చక్రం తిప్పుతున్నారని, ఇతరులకు గుర్తింపు ఉండడం లేదని వివిధ గ్రామాలకు చెందిన రెడ్యా అనుచరులు వాపోతున్నారు. మంత్రుల సభలకు సంబంధించిన సమాచారం కూడా ఇవ్వడం లేదని, వారి తీరు వల్లే చింతపల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ ఛైర్మన్ బికోజీ, మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రంగన్నగౌడ్ శిలాఫలకాలు ధ్వంసం చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ఇరువురు రెడ్యానాయక్ ప్రధాన అనుచరులు. కాగా, శిలాఫలకాల కూల్చివేత విషయంపై సంబంధిత ఏఈని వివరణ కోరగా, కూల్చివేసిన వారిపై కేసులు పెడతామన్నారు.





పీఆర్ చట్టం ముసాయిదా రెడీ

- **ఒకట్రెండు రోజుల్లో సీఎం కేసీఆర్‌కు సమర్పణ**

హైదరాబాద్, జనవరి 13(మనం ప్రతినిధి): నాలుగు రోజులుగా పంచాయతీ రాజ్ చట్టం ముసాయిదాపై మంత్రివర్గ సబ్‌కమిటీ చర్చించిన నివేదిక తుది దశకు చేరుకుంది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన శనివారం సబ్‌కమిటీ మారోమారు సమావేశమై తుది రూపు కల్పించింది. నూతన పంచాయతీరాజ్ చట్టం ముసాయిదాకు సబ్ కమిటీ ఆమోదం తెలిపి సీఎం కేసీఆర్‌కు ఒకటీ రెండు రోజుల్లో అందజేసే అవకాశం ఉంది. పీఆర్ చట్ట బిల్లుపై అఖిల పక్షం సమావేశం లేకుండా మారోమారు అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి బిల్లును ఆమోదింపజేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు మంత్రి జూపల్లి తెలిపారు. వాస్తవానికి ముసాయిదాను శనివారమే సీఎం కేసీఆర్‌కు సమర్పించాల్సి ఉంది. కానీ వివిధ కారణాల రీత్యా సమర్పించలేకపోయారు. అయితే అఖిల పక్ష సమావేశం నిర్వహించకపోవడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీలో ఈ చట్టం ముసాయిదాను ప్రవేశపెడితే.. తీవ్ర స్థాయిలో చర్చించాలని కాంగ్రెస్ నేతలు గట్టిగా పట్టుబట్టాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ బిల్లును టీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తూ ఏకపక్ష ధోరణిలో తీసుకొస్తుందని వామపక్షాలు మండిపడుతున్నాయి.



మళ్లీ డ్రగ్స్ కలకలం

- 20 లక్షల విలువైన జీహెచ్‌బీ స్వాధీనం
- ఎనిమిది మంది నిందితుల అరెస్టు

హైదరాబాద్, జనవరి 13(మనం న్యూస్): హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. రాజేంద్ర నగర్ పరిధిలో సుమారు రూ.20 లక్షలు విలువ చేసే జీహెచ్‌బీ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఎనిమిది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. శనివారం శంషాబాద్ డీసీపీ పద్మజ మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కడపకు చెందిన పాత నేరస్థుడు దాసరి బాబు కొద్ది రోజులుగా నగరానికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. అతనిపై తాడిపత్రిలో బాంబుల కేసు, ఎర్రచందనం స్మగ్లింగ్, రద్దయిన నోట్ల చెలామణి, పలు చోరీ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా కడప నుండి ఈ మాదకద్రవ్యాలను బెంగూళూరుకు సరఫరా చేస్తుండేవాడు. ప్రస్తుతం నగరంలోని క్లబ్‌లకు మాదకద్రవ్యాలను సరఫరా చేయడానికి వస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో నిఘా వేసి పట్టుకున్నామని డీసీపీ పద్మజ పేర్కొన్నారు. ఈ ముఠా వెనుక ఎవరున్నారనేదానిపై లోతైన విచారణ చేస్తున్నామన్నారు. కాగా.. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో శంషాబాద ఎయిర్‌పోర్టులో హై అలర్ట్ ప్రకటించారు. ఈ నెల 31వ తేదీ నుంచి వరకు సందర్శకులకు పాసులను నిలిపివేశారు.

ఫిబ్రవరిలో టీజేఏసీ విస్తృతస్థాయి భేటీ

- పార్టీ ఏర్పాటుపై సభ్యులతో చర్చ
- ఆ తర్వాత బహిరంగ సభలో ప్రకటన
- పరిశీలనలో పలు పేర్లు.. టీజేఏసీ

హైదరాబాద్, జనవరి 13(మనం ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా దూసుకెళుతున్న టీజేఏసీ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఫిబ్రవరి మొదటి వారంలో వరుసగా సభలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. వచ్చే నెల 3 లేదా 4న జేఏసీ సభ్యులు 4వేల మందితో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి రాజకీయ పార్టీ ఏర్పాటు విషయమై చర్చించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నాంపల్లిలోని టీజేఏసీ కార్యాలయంలో శనివారం నాడు టీజేఏసీ స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు, రైతుల సమస్యలు, 24 గంటల విద్యుత్, పెండింగ్ ప్రాజెక్టులు, నిర్వాసితులకు నష్టపరిహారం, ఇసుక మాఫియా తదితర అంశాలపై చర్చించింది. ఫిబ్రవరి మొదటివారంలో రైతు సభ నిర్వహించాలని టీజేఏసీ నేతలు తీర్మానించారు. ఈ సందర్భంగా కొత్త పార్టీ ఏర్పాటు విషయం ప్రస్తావనకు వచ్చింది. ఫిబ్రవరిలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి జేఏసీ సభ్యులు, నేతలందరితో కలిసి చర్చించాక తదుపరి కార్యాచరణ ప్రకటించాలని నిర్ణయించారు. కాగా, భేటీ తర్వాత భారీ సభ ఏర్పాటుచేసి.. పార్టీ ఏర్పాటును ప్రకటించే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. టీజేఏసీ పూర్తి స్థాయిలో రాజకీయ పార్టీగా మారే క్రమంలో.. పార్టీ పేరుపైనా చర్చ జరిగినట్లు తెలుస్తుంది. టీజేఏసీకి దగ్గరగా ఉన్న వాటిలో తెలంగాణ జన చైతన్య సమితి, తెలంగాణ ప్రజాచైతన్య సమితి, తెలంగాణ జన సమితి, తెలంగాణ ప్రజాసమితి, తెలంగాణ ప్రజా సాధన సమితి... పేర్లను టీజేఏసీ నేతలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ సమావేశంలో రైతు అధ్యయన యాత్రల పురోగతిపై టీజేఏసీ నేతలు సమీక్షించారు. యాత్రలు చివరి దశకు చేరాయని, ఆ తర్వాత ఈ నెలాఖరులో జిల్లాల పరిధిలో నిర్వహించిన అధ్యయనాల ఫలితాలపై సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా టీజేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు గోపాల శర్మ అరెస్టుకు సంబంధించిన పరిణామాలను స్టీరింగ్ కమిటీలో చర్చించారు. టీజేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు గోపాల్‌పై వస్తున్న వార్తలను టీజేఏసీ తీవ్రంగా ఖండించింది. త్వరలో ఈ విషయమై పూర్తి వివరాలను ప్రకటిస్తామని టీజేఏసీ తెలిపింది.

మార్చిలో పాస్‌బుక్‌లు

(మొదటిపేజీ తరువాయి)

పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్రపతి లేదా ప్రధాన మంత్రిని ఆహ్వానించనున్నట్లు సీఎం వెల్లడించారు. స్వతంత్ర భారత చరిత్రలో తెలంగాణలో మాత్రమే సమగ్ర భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టామని వెల్లడించారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ కార్యక్రమం తర్వాత భూమి వివరాలు ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని, ఈ వివరాలతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను ముద్రిస్తున్నట్లు తెలిపారు. ఇవే వివరాలను ప్రభుత్వ వెబ్ సైట్‌లో కూడా పెడతామన్నారు. కోర్ బ్యాంకింగ్ తరహాలో ల్యాండ్ వెబ్‌సైట్ నిర్వహిస్తామని, దీనికి 'ధరణి' అనే పేరును ఖరారు చేశామని చెప్పారు. అవినీతికి ఆస్కారంలేని పారదర్శక కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని తీసుకొస్తున్నామని, పూర్తిస్థాయి సంస్కరణలతో మార్చి 11 నుంచే దీన్ని కూడా అమలు చేస్తామని సీఎం ప్రకటించారు. అదేరోజు మండల రెవెన్యూ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. రెవెన్యూ శాఖ పరిధిలోనే ఇకపై భూముల నిర్వహణ, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. అందువల్ల రెండు శాఖల మధ్య మరింత సమన్వయం సాధించడానికి ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గా కొనసాగు తున్న వాకాటి కరుణకే రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు కేసీఆర్ చెప్పారు. కొత్త పాస్ పుస్తకాల జారీ, రిజిస్ట్రేషన్ విధానంలో సంస్కరణలపై శనివారం ప్రగతి భవన్‌లో దాదాపు 8 గంటలపాటు సుదీర్ఘ సమీక్ష సాగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించిన సమగ్ర భూ ప్రక్షాళన ద్వారా వచ్చిన ఫలితాలను ఈ సమావేశంలో విశ్లేషించారు.

రాష్ట్ర భూ భాగం వివరాలు

తెలంగాణ వైశాల్యం 1,12,077 చదరపు కిలోమీటర్లు కాగా, మొత్తం మొత్తం భూభాగం 2.8 కోట్ల ఎకరాలుగా నమోదైంది. ఇందులో ఎలాంటి వివాదాలు లేని వ్యవసాయ భూమి 1.42 కోట్ల ఎకరాలు కాగా, 17.89 లక్షల ఎకరాలు కోర్టు కేసులు, వివాదాలు, చిక్కుల్లో ఉంది. ఇక రైతులవద్ద 11.95 లక్షల ఎకరాల మేర వ్యవసాయేతర భూమి ఉండగా... చెరువులు, కుంటలు, కాలువలు, రైల్వే లైన్లు, సబ్ స్టేషన్లు, విద్యా సంస్థలు, ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ ఆస్తుల కింద, కోర్టు కేసులలోని అటవీభూమిసహా 84 లక్షల ఎకరాలున్నాయి. ఇక నగరాలు, పట్టణాలు, గ్రామీణ ఆవాసాలు, వివాదాలు లేని అటవీభూమి 24 లక్షల ఎకరాలుగా లెక్కతేలింది.

గ్రామీణ భూముల్లో 93 శాతంపై స్పష్టత

రాష్ట్రంలో వంద రోజులపాటు నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళనలో 'పార్ట్-ఎ' విజయవంతమైందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతానికిపైగా భూముల యాజమాన్య హక్కుపై స్పష్టత వచ్చిందని చెప్పారు. ఈ వివరాల ఆధారంగానే కొత్త పాస్ పుస్తకాల జారీ, పంట పెట్టుబడి మద్దతు పథకం అమలు చేస్తామని తెలిపారు. కోర్టు కేసులు, ఇతర వివాదాలు, అభ్యంతరాలున్న భూములను 'పార్ట్-బి'లో పరిష్కరిస్తామని చెప్పారు. దీనిపై తీసుకోవాల్సిన విధాన నిర్ణయాల కోసం త్వరలో మంత్రివర్గ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. పార్ట్-ఎ కింద లెక్కతేలిన భూములకు సంబంధించి 71 లక్షల మేర వ్యవసాయ ఖాతాలు ఉన్నట్లు పేర్కొన్నారు. వారందరికీ కొత్త పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు.

కోర్ బ్యాంకింగ్ తరహాలో 'ధరణి' నిర్వహణ

రాష్ట్రంలోని ప్రతి ఎకరా భూమి వివరాలతోపాటు ఎప్పటి మార్పులను అప్పుడే నమోదు చేస్తూ భూ రికార్డుల వెబ్‌సైట్ 'ధరణి'ని కోర్ బ్యాంకింగ్ తరహాలో నిర్వహిస్తామని సీఎం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక ఐటీ విభాగం కూడా ఏర్పాటవుతుందని చెప్పారు. రిజిస్ట్రేషన్, పేరు మార్పిడి తదితర వివరాలు అదేరోజు ఇందులో చేరిపోతాయన్నారు. మండల స్థాయినుంచి రాష్ట్రస్థాయిదాకా ఈ వెబ్‌సైట్ నుంచి వివరాలు తీసుకోవచ్చని తెలిపారు. అలాగే విదేశాల్లో ఉన్నవారు కూడా 'ధరణి' సమాచారంతో క్రయవిక్రయాలు చేసుకోవచ్చన్నారు.

ప్రతి ఎమ్మార్వో కార్యాలయంలో రిజిస్ట్రేషన్

రాష్ట్రంలోని ప్రతి మండల కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు వెసులుబాటు కల్పించాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం 584 మండలాలు ఉండగా 141 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు ఆయా మండల పరిధికి పరిమితమవుతాయన్నారు. మిగిలిన 443 చోట్ల ఎమ్మార్వోలకే సబ్-రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఎమ్మార్వోలు తామిచ్చిన అపాయింట్‌మెంట్ తేదీలకు అనుగుణంగా శని, ఆదివారాలు, ఇతర సెలవులు మినహా వారానికి ఐదు రోజులు ఉదయం పూట రిజిస్ట్రేషన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వారు అందుబాటులో లేకపోతే డిప్యూటీ తహశీల్దార్లకు ఆ బాధ్యతలు అప్పగిస్తారని పేర్కొన్నారు. భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్, రికార్డు నిర్వహణలో వందశాతం పారదర్శకత, అవినీతి నిరోధం, నకిలీ పాస్ పుస్తకాలను



అరికట్టడం వంటి లక్ష్యాలతో సంస్కరణలు తెస్తున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. ''రైతులు, ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే బాధ తప్పాలి. ఒకే ఒక్కసారి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి రావాలి. పాస్ పుస్తకం వారి ఇండ్లకే చేరాలి. ఎవరి వద్దకూ వెళ్లకుండానే ఒక్కరోజులో పని పూర్తికావాలి. నూటికి నూరుశాతం పారదర్శకంగా పనులు జరగాలి'' అని సీఎం స్పష్టం చేశారు.

ప్రతిపాదిత కొత్త రిజిస్ట్రేషన్ విధానం

అమ్మేవారు, కొనేవారు పరస్పర అంగీకారానికి వచ్చాక సబ్-రిజిస్ట్రార్ అపాయింట్‌మెంట్ కోరాలి. క్రయవిక్రయ పత్రాల తయారీకి లైసెన్సుడు డాక్యుమెంటు రైటర్లు కార్యాలయం వద్దే ఉంటారు. క్రయవిక్రయదారులు స్వయంగా పత్రాలు సిద్ధం చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఇందుకోసం వారికి నమూనాలను కూడా అందుబాటులో ఉంచుతారు. అపాయింట్‌మెంట్ పొందిన తేదీనాడు క్రయవిక్రయదారులు పాసుపుస్తకాలతో సబ్ రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలి. బయోమెట్రిక్ విధానంలో వారి వేలిముద్రలు, ఫోటోలు, సంతకాలు తీసుకుంటారు. విక్రయించే భూ విస్తీర్ణాన్ని వారి పాస్ పుస్తకం నుంచి సబ్ రిజిస్ట్రార్ తొలగిస్తారు. ఆ పరిమాణాన్ని కొన్నవారి పాస్ పుస్తకంలో జోడించి నమోదు చేస్తారు. భూమిని కొత్తగా కొంటున్నట్లయితే కొత్త పాస్ పుస్తకం ఇచ్చి సదరు భూమి వివరాలు నమోదు చేస్తారు. రెండు పక్షాల పాస్ పుస్తకాలను అదేరోజు ఒకేసారి ఎమ్మార్వోకు పంపుతారు. అక్కడ భూమి యజమాని పేరు మార్పిడి (మ్యుటేషన్) చేస్తారు. ఈ వివరాలను అక్కడి భూ రికార్డుల్లో నమోదు చేస్తారు. ఈ వివరాలను ఐటీ అధికారికి పంపితే వారు వెబ్‌సైట్‌లో నమోదు చేస్తారు. ఆ మేరకు క్రయవిక్రయదారులకు ఎస్సెమ్మెస్ వెళ్తుంది. పేరు మార్పిడి కాగానే పాస్ పుస్తకాలను అదేరోజు తిరిగి సబ్ రిజిస్ట్రార్‌కు పంపుతారు. అనంతరం వాటిని కొరియర్ ద్వారా రెండు పక్షాలకూ పంపిస్తారు. కొన్నవారికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు పంపుతారు. ఈ ప్రక్రియ ముగియగానే రెండు పక్షాలకూ ఎస్సెమ్మెస్ వెళ్తుంది.

తెలుగు సంస్కృతికి కాకతీయలతో ఘన కీర్తి

- **రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బిరామిరెడ్డి**
- **17న 'కాకతీయ కళా వైభవోత్సవం'**

హైదరాబాద్, జనవరి 13: టీఎస్సార్ కాకతీయ లలిత కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లో 'కాకతీయ కళా వైభవోత్సవం' నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు టీ.సుబ్బిరామిరెడ్డి శనివారం విలేకరులతో మాట్లాడారు. కాకతీయుల పరిపాలన స్వర్ణయుగం అని, 600 ఏళ్ల క్రితమే తెలుగు సంస్కృతి, నాగరికతకు ఘన కీర్తి తెచ్చారన్నారు. శ్రీకృష్ణ దేవరాయులు కంటే ముందు తెలుగుజాతికి వారసత్వాన్ని అందించారన్నారు. వరంగల్ రాజధానిగా 300 ఏళ్లు తెలుగువారిని పరిపాలించారన్నారు. వాళ్ల పేరు మీద 'కాకతీయ కళా వైభవోత్సం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో మహారాష్ట్ర గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు చేతుల మీదుగా వేడుక ప్రారంభమవుతుందన్నా. ఈ వేడుకలోనే ప్రముఖ సినీనటుడు మోహన్‌బాబును 'విశ్వ నట సార్వభౌమ' బిరుదుతో సత్కరిస్తున్నామన్నారు. ఆధ్యాత్మిక. రాజకీయ. సినీ, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో మూడు నెలలకు ఒకసారి కాకతీయ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రముఖ సినీనటుడు మోహన్‌బాబు



మాట్లాడుతూ కళలను, కళాకారులను గౌరవించే వ్యక్తుల్లో టి. సుబ్బరామిరెడ్డిగారు ముందుంటారన్నారు. కాకతీయుల కళా వైభోగాన్ని ప్రజలకు చాటి చెప్పాలనుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత-నటుడు పరుచూరి గోపాలకృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యుడు, కాకతీయ కళా వైభవోత్సవం ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కూచిపూడి నత్య కళాకారులు పద్మజ, సుజాత పాల్గొన్నారు.

'చెరువు ఆక్రమణలపై వివరణ ఇవ్వండి'

హైదరాబాద్, జనవరి 13(మనం లీగల్ ప్రతినిధి): హైదరాబాద్ శివారు పటాన్‌చెరు మండలం అమీన్‌పూర్‌లోని చెరువు ఆక్రమణలపై వివరణ ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా రెవెన్యూ. పంచాయతీ రాజ్ శాఖలతో పాటు హెచ్ ఎండీఎలను హైకోర్టు ఆదేశించింది. చెరువుల ఆక్రమణలపై చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి హైకోరులో ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై హెచ్ఎండిఎ లాయర్ స్పందిస్తూ చెరువు ప్రాంతంలో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు జరిగాయని ఒప్పుకున్నారు. దీంతో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

ప్లేస్కూల్స్ జాడేదీ..?

ఏర్పాటులో తీవ్ర జాప్యం.. రాష్ట్రంలో 62 స్కూళ్ల ఏర్పాటు

- **హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే !**
- **స్థల పరిశీలనలో ఆగిన ప్రక్రియ**
- **నిరాశలో మధ్య తరగతి కుటుంబాలు**



హైదరాబాద్, జనవరి 13(మనం ప్రతినిధి): కామారెడ్డి జిల్లాకు చెందిన శిరీష, మధు దంపతులు ఇద్దరూ ఉద్యోగస్తులే. వారికి మూడేళ్ల పాప ఉంది. ఉద్యోగరీత్యా ఇద్దరూ ఉదయం తొమ్మిది గంటలకే ఆఫీసుకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో పాపను జిల్లా కేంద్రంలోని ఓ ప్లేస్కూల్‌లో నెలకు రూ.6000 చెల్లించి జాయిన్ చేశారు. వారు విధులకు వెళ్లేటప్పుడు స్కూల్‌లో వదిలి.. తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్లేటప్పుడు తీసుకెళ్తారు. అయితే వారిద్దరికీ కలిపి నెల వేతనం మహా అయితే రూ.25 వేలు. ఒక్క పాపను ప్లే స్కూల్‌లో చేర్పించినందుకే నెలకు రూ.6 వేలు ఖర్చవుతుంటే.. ఇక నెలంతా ఏలా? ఇంటి అద్దె నుంచి పాలు, ఇంటి సామగ్రి వంటి వాటికోసం మరో రూ.2 వేలు అప్పు చేయాల్సి వస్తోంది. పోనీ ఒక్కరి ఇంటి వద్ద ఉండి పాపను చూసుకుందామంటే.. కుటుంబం గడవడం కష్టం. మరోవైపు ప్లేస్కూల్‌లో చేర్పిస్తే..పాపకు మంచి భవిష్యత్తు ఉంటుందనే ఆలోచన. ఇలాంటి పరిస్థితి ఒక్క శిరీష, మధు దంపతులదే.. కాదు రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివారు కొకోల్లలు.



బంగారు భవితకు పునాది..



చిన్నారులకు ఆటపాటలతో విద్యనందిస్తే.. వారి భవితకు మంచి పునాదులు పడతాయని తల్లిదండ్రులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా పట్టణాలు, నగరాల్లో చిన్నారులను ప్లేస్కూల్స్‌లో చేర్పించే సంస్కృతి పెరుగు తోంది. అయితే ఈ వ్యవహారం ఖర్చుతో కూడుకున్నది. ఈ క్రమంలో ప్రభుత్వం ముందుకొచ్చి చిన్న పట్టణాలలో సైతం ప్లేస్కూళ్లను ఏర్పాటు చేస్తే మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాకు 2 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 62 ప్లే స్కూళ్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందులో ఒకటి బాలురకు, మరొకటి బాలికలకు కేటాయించాలని నిర్ణయించారు. ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్లకు మార్చి నెలలోనే మౌఖిక ఆదేశాలు అందాయి. ఏర్పాటుకు అన్ని వసతులు ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల వసతి గృహాలను పరిశీలించాలని శాఖ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించినట్లు సమాచారం. నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్లగొండ, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల రీజనల్ అధికారులు పరిశీలన పూర్తి చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. ఈ మొత్తం తంతు ముగిసి 8 నెలలు గడుస్తోంది.

ఇదీ అసలు లక్ష్యం..

ప్లే స్కూల్స్‌లో పిల్లల వయసుకు తగ్గ ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పిస్తారు. నర్సరీతో పాటు నాలుగు తరగతులు నిర్వహిస్తారు. పిల్లల ఆలనా పాలనా చూసేందుకు ఆయాలను, ప్రత్యేక సిబ్బందిని నియమిస్తారు. మంచి వాతావరణంలో వారికి ఇష్టమైన ఆటలు ఆడిస్తూ.. పద్యాలు చెబుతూ విద్య నేర్పిస్తారు. పిల్లలను లాలిస్తూ.. ఉత్సాహం, ఉల్లాసం కలిగేలా బోధన సాగుతుంది. చిట్టిపొట్టి కథలు, నీతివాక్యాలు, ఆంగ్ల, తెలుగు పద్యాలు చెబుతూ.. చిన్నతనంలోనే చదువుతో పాటు క్రమశిక్షణ అలవాటు చేయాలన్నది లక్ష్యం. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కార్పొరేట్ పాఠశాలలతో నెగ్గుకురావాలంటే.. బడిలో చేరడానికి ముందే.. చిన్నారులకు విద్య, ఆటలు అనే అంశాలపై అవగాహన తప్పక ఉండి తీరాలి. ఈ దిశగా ప్రస్తుతం ఉన్న అంగన్‌వాడీలు కొంతమేరకు ఫలితాన్ని ఇస్తున్నాయి. ప్రస్తుతం ప్రైవేటు ప్లేస్కూల్స్‌లో చేరిన చిన్నారులతో పోలిస్తే.. సాధారణ చిన్నారుల్లో చాలా తేడా ఉంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్లేస్కూల్స్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని తల్లి దండ్రులు కోరుతున్నారు.

కేజీ టు పీజీలో భాగం..

కేజీ టు పీజీ విద్యను ఉచితంగా అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా గురుకుల పాఠశాలలు, డిగ్రీ కళాశాలలను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లో చిన్నారు లకు ఉపయోగపడేలా ప్లే స్కూళ్లను ప్రారంభించాలని తలచింది. వీటిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తామని స్వయంగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. అయితే, పలు కారణాలతో ప్లేస్కూల్స్ ఏర్పాటు మరింత ఆలస్యమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. వేసవి సెలవుల అనంతరం జూన్‌లో పాఠశాలలతో పాటు వీటిని ప్రారంభించాలని తొలుత భావించారు. అయితే, విద్యా సంవత్సరం ప్రారంభమై 8 నెలలు కావొస్తుంది. ప్లే స్కూళ్ల ఏర్పాటుకు ఆయా జిల్లాల్లో అనువైన స్థలాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు. ఈ తంతు ముగిసి కూడా నెలలు గడుస్తోంది. అయినా వీటి ఏర్పాటుకు ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయలేదు. మంత్రులు, అధికారులు మౌనం పాటిస్తున్నారు. ఈ ఏడాది వీటి ఏర్పాటుపై నీలినీడలు కమ్ముకున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు నిరాశకు గురవుతున్నాయి.

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 'మనం'

మనం క్యాలెండర్ ఆవిష్కరణలో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 13(మనం న్యూస్): 'మనం' దినపత్రిక ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేయాలని తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ వెస్ట్ జోన్ 'మనం' దినపత్రిక క్యాలెండర్‌ను మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని తన గృహంలో శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు అక్షర యజ్ఞం చేస్తున్న 'మనం' ప్రజాభిప్రాయానికి నాలుకగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. అనతి కాలంలోనే 'మనం' పాఠకుల అభిమానం పొందడం



అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను వెలికితీసి, వాటి పరిష్కారంకోసం పనిచేసే శక్తిగా 'మనం' ముందడుగు వేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కాలగమనానికి అనుగుణంగా 'మనం' నూతన సంవత్సర క్యాలెండర్ బాగుందని ఆమె ప్రశంసించారు.

కొత్త అధ్యాయానికి నాంది కావాలి: ఎంపీ మల్లారెడ్డి

హైదరాబాద్, జనవరి 13 (మనం న్యూస్): జనం కోసం మనం, మనం కోసం జనం అనే విధంగా మనం దినపత్రిక ప్రజలకు చేరువకావాలని మల్కాజగిరి ఎంపీ చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ వెస్ట్ జోన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ని శనివారం ఆయన బోయిన్‌పల్లిలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా, ప్రజాభిప్రాయానికి పెద్ద పీట వేస్తూ ఆసక్తికర కథనాలు ప్రచురిస్తుండడం మనం ప్రత్యేకత అని అన్నారు. పత్రికా విలువలు కాపాడడంతో పాటు, ప్రజల హక్కుల రక్షణకు మనం ఎప్పుడూ ముందు ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. పాఠకుల ఆసక్తికి అనుగుణంగా వార్తలను, వాస్తవ కథనాలను ప్రచురిస్తున్న 'మనం' పత్రికా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలకాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో 'మనం' వెస్ట్ జోన్ ఇన్‌చార్జి పి.వెంకటేశ్వరరావు, రిపోర్టర్లు



బి.లింగస్వామి, జి.అశోక్, పి.నర్సింహ, శివకుమార్, సూర్యకిరణ్ పి.రాజు, పి.గంగరాజు, ఎస్.రాము, సి.నర్సింగరావు పాల్గొన్నారు.



అధికారం శాశ్వతం కాదు

- నిరంకుశత్వాన్ని వీడితే మంచిది
- కేసీఆర్‌కు టీటీడీపీ నేతల హితవు
- వంటేరు, మంద కృష్ణ అరెస్టుపై గవర్నర్‌కు ఫిర్యాదు

హైదరాబాద్, జనవరి 13 (మనం ప్రతినిధి): అధికారం శాశ్వతం కాదని, పక్క రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి జైల్లో చిప్పకూడు తిన్న విషయాన్ని గుర్తించి. నిరంకుశత్వాన్ని వీడాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీటీడీపీ నేతలు హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణమాదిగలపై పెట్టిన కేసులను ఎత్తివేసి వారిని జైలును విడుదల చేసే విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌ను కలిసి టీడీపీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, పొలిట్‌బ్యూరో సభ్యుడు మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ.. తమ విజ్ఞప్తిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన ప్రతాప్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో తనను ఓడిస్తాడేమోనన్న భయంతోనే కేసీఆర్ అతనిపై అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపాడని ఆరోపించారు. దాదాపు 25 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మంద కృష్ణమాదిగను రాష్ట్ర ప్రభుత్వం జైల్లో పెట్టించడం దారుణమన్నారు. వారిరువురిపై పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయకపోతే భారీ ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉస్మానియా విద్యార్థులపై నిర్బంధకాండ కొనసాగుతుందని, ప్రభుత్వ అప్రజాస్వామిక పోకడలను ప్రశ్నించినవారిపై అక్రమ కేసులు పెడుతున్నారని వారు అన్నారు. ఈ విషయాన్ని కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు వెళ్లి మంద కృష్ణమాదిగ, వంటేరు ప్రతాప్‌రెడ్డిని టీడీపీ నేతలు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, నన్నూరి నర్సిరెడ్డి, పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాధారణ సెలవుకు ఎంఈఓకు దరఖాస్తు

హైదరాబాద్, జనవరి 13(మనం ప్రతినిధి): ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సాధారణ సెలవులకోసం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ద్వారా మండల విద్యాధికారి(ఎంఈఓ)కు దరఖాస్తు పంపాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులు వెంటనే ఈ ఉత్తర్వులను అమలు చేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఎంఈఓకు పంపే సాధారణ సెలవుల దరఖాస్తుల వివరాలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రికార్డు మెయింటెన్ చేయాలని విద్యాశాఖ సూచించింది.

ఆ ఉత్తర్వును ఉపసంహరించుకోవాలి

- సెలవులపై టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

హైదరాబాద్, జనవరి 13(మనం ప్రతినిధి): సాధారణ సెలవులపై పాఠశాల విద్యాశాఖ విడుదలచేసిన ఉత్వర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.రాములు, చావ రవి డిమాండ్ చేశారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సాధారణ సెలవుల కోసం ఎంఈఓకు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం పాఠశా ల విద్యాశాఖ ఉత్తర్వులను విడుదల చేసిన నేపథ్యంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ ఉత్తర్వులు ప్రభుత్వ సాధారణ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. జీఓ నెం.70 ప్రకారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సహ ఉపాధ్యాయులకు ఆకస్మిక సెలవులు మంజూరు చేసే అధికారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకే ఉంటుందన్నారు. కేవలం హెచ్‌ఎంలకు మాత్రమే ఎంఈఓ సీఎల్ మంజూరు చేస్తారని, ఏకోపాధ్యాయ పాఠశాల హెచ్‌ఎం సెలవు పెట్టినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాటుకు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఆకస్మికేతర సెలవులను మాత్రమే అందరూ ఉపాధ్యాయులకు ఎంఈఓ మంజూరు చేస్తారని, ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నంగా విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం సమంజసం కాదన్నారు.

నేటి నుంచి కేటీఆర్ విదేశీ పర్యటన

హైదరాబాద్, జనవరి 13 (మనం న్యూస్) : మంత్రి కేటీఆర్ ఆదివారం నుంచి ఈ నెల 27 వరకు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. దక్షిణ కొరియా, డెన్మార్క్, జపాన్, స్విట్జర్లాండ్, యూఏఈలలో పర్యటించనున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో 23 నుంచి 26 వరకు జరిగే ప్రపంచ ఆర్థిక వేత్తల సదస్సుకు హాజరవుతారు. కేటీఆర్‌తో పాటు తెలంగాణ ప్రభుత్వ రెసిడెంట్ కమిషనర్ అరవింద్ కుమార్, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ దావోస్ సదస్సుకు వెళ్తున్నారు.

విద్యుత్ వెలుగుల్లో అవినీతి

కమీషన్ల కోసమే 'ప్రైవేట్' కొనుగోళ్లు

- కుట్రతోనే జెన్‌కో సామర్థ్యం తగ్గింపు: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 13 (మనం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ కొనుగోళ్లు, ప్రాజెక్టుల నిర్మాణాల్లో రూ. వేలకోట్ల అవినీతి కుంభకోణాలు దాగున్నాయని కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి ఆరోపించారు. జెన్‌కో విద్యుత్ సంస్థల ఉత్పత్తి సామర్థ్యాలను కుట్రపూరితంగానే ప్రభుత్వం దశలవారీగా తగ్గిస్తోందని ఆరోపించారు. కమీషన్ల కోసమే ప్రైవేట్ విద్యుత్ కొనుగోళ్ల వైపు ప్రభుత్వం దృష్టి సారిస్తూ జెన్‌కో వంటి సంస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. శనివారం గాంధీభవన్లో ఎమ్మెల్యే సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్ కుమార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ విషయంలో సీఎం అనుసరిస్తున్న తీరుతో 23 మంది అధికారులపై కేసులు నమోదు చేయాలని గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశించిందన్నారు. 23 మంది కాదు ఇద్దరిపైనే చర్యలని స్వయంగా టీఆర్ఎస్ ఎంపీ బాల్కసుమన్ చెప్పారని అన్నారు. తెలంగాణలో కరెంటు కొరతల్లేకుండా చేసిన ఘనత కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వందేనన్నారు. జనాభా ప్రతిపాదికన కాకుండా వినియోగం మేరకు విద్యుత్ కేటాయింపులు ఉండేలా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ విభజన చట్టంలో చర్య తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం చేసిన తప్పుడు ఒప్పందాలతో దాదాపు రూ.957 కోట్లు జెన్‌కోపై భారం పడిందని ఆరోపించారు. కమీషన్ల మోజులో పడి రోజూ విద్యుత్ కొనుగోళ్ల పైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. విద్యుత్ చీకటి ఒప్పందాలపై ఇంద రభస జరుగుతున్నా విద్యుత్ మంత్రి జగదీశ్‌రెడ్డి, సీఎం మాట్లాడకపోవటం తమ ఆరోపణలను అంగీకరించటమేనన్నారు.సీఎం దోపిడీకి బాల్క సుమన్ కాపలా కాస్తున్నారని, ఆయన మతి తప్పి మాట్లాడుతున్నారని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందని, అధిక ధరకు కొనుగోలు చేయలేమని దక్షిణ మధ్య రైల్వే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని తెలిపారు. కేంద్రంతోపాటు ఏపీ ప్రభుత్వం తక్కువ ధరకు విద్యుత్ సరఫరా చేస్తామంటున్నా టీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ధరలకు కొనుగోలు చేయటంలో ఆంతర్యమేంటని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్లపై చేసిన ఆరోపణలకు కట్టుబడి



ఉన్నానన్నారు. ఆరోపణలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయటం టీఆర్ఎస్ నేతలకే దక్కిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ఒప్పందాలు చేసుకున్న సీఎంకేసీఆర్‌కు జైలు తప్పదని స్పష్టం చేశారు.

రాజకీయ లబ్ధి కోసమే 'పంచాయతీరాజ్'లో మార్పులు

- ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 13 (మనం ప్రతినిధి): రాజకీయలబ్ధి కోసమే పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు తెచ్చేందుకు టీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మాట్లాడారు. సర్పంచ్‌ల ఎన్నికలను పరోక్ష పద్ధతిలో నిర్వహించేందుకు సీఎం కేసీఆర్ చట్టంలో మార్పులను తీసుకువచ్చే పనిలో పడ్డారని విమర్శించారు. ఈ విషయంలో 14వ ఆర్థిక సంఘం ఏంచేస్తుందో అర్థం కావటం లేదన్నారు. అఖిలపక్ష సమావేశం పెట్టిన తర్వాతనే పంచాయతీరాజ్ చట్టంపై నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలన్నారు. వ్యక్తిగత ఎజెండాతో కాకుండా ప్రజల ఎజెండాతో టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. టీఆర్ఎస్‌లో గ్రూపుల లొల్లి ప్రారంభమైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు ఈ రోజు మంత్రులుగా కొనసాగుతున్నారని ఆ పార్టీ మంత్రులే చెబుతున్నారన్నారు.

కేసీఆర్‌వన్నీ అబద్ధాలే

- విద్యుత్ కొనుగోళ్లపై చర్చకు సిద్ధం: షబ్బీర్ అలీ

హైదరాబాద్, జనవరి 13(మనం ప్రతినిధి): వివిధ అంశాలపై అసెంబ్లీలో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చెప్పినవన్నీ అబద్ధాలేనని కాంగ్రెస్ మండలి నేత, ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ ఆరోపించారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఉద్యోగాల కల్పన, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాలు, దళితులకు మూడెకరాల భూపంపిణీ అంశాలపై ప్రభుత్వం చెప్తున్న మాటలు నీటి మూటలుగా మారాయని విమర్శించారు. విద్యుత్ ఒప్పందాలు, కొనుగోళ్ల విషయంలో సీఎం కేసీఆర్‌తో చర్చకు సిద్దమేనన్నారు. పంచాయతీరాజ్‌చట్టాన్ని ప్రభుత్వం ఏకపక్షంగా మార్చేసిందన్నారు. పరిపాలనపై టీఆర్ఎస్ ప్రభుత్వానికి సరైన అవగాహన లేదనిన్నారు. రాజకీయాలకతీతంగా పల్లెలను బాగు చేయటంపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఇంతకు ముందుకంటే 10శాతం స్కూల్ ఫీజులను పెంచుకోవచ్చని ప్రైవేటు పాఠశాలలకు ఆదేశాలివ్వటం విచారకరమన్నారు. సోనియా దయతోనే తెలంగాణ వచ్చిన విషయాన్ని టీఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టులు ఏమయ్యాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

నకిలీ ఏజెంట్లపై ప్రభుత్వ నజర్

ఈ-మైగ్రేట్‌లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- అతిక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు
- మోసాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్
- విదేశాల్లో ఉపాధికి టాంకాం సహకారం
- మహిళల అక్రమ రవాణపై కఠిన చర్యలు
- అధికారులతో సమీక్షలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జనవరి 13(మనం ప్రతినిధి): కన్నోళ్లను.. కడుపున పుట్టినోళ్లను వదిలి బతుకుదెరువు కోసం విదేశాలకు వెళ్లే వారు మోసగాళ్ల బారిన పడకుండా ప్రభుత్వం తరపున పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. వలసజీవులను మోసం చేసే నకిలీ ఏజెంట్లను కట్టడి చేసే విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈమేరకు శనివారం సచివాలయంలో ఎన్నారై శాఖపైన జరిగిన సమీక్ష సమావేశంలో హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గత వారం ఢిల్లీలో విదేశాంగ వ్యవహారాల మంత్రితో చర్చించిన అంశాలను, రాష్ట్ర స్థాయిలో అమలు చేసేందుకు ఈ భేటీ నిర్వహించామన్నారు. నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. నెలరోజుల్లో గల్ఫ్ ఏజెంట్లందరూ ఈ-మైగ్రేట్‌లో రిజిస్టర్ చేయించుకోవాలని మంత్రులు స్పష్టంచేశారు. ఈ నిబంధనను అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ మైగ్రేట్‌లో రిజిస్టర్‌కాని వారందరినీ అక్రమ ఏజెంట్లుగా గుర్తించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ హెచ్చరికలు ఖాతరు చేయకుండా పదేపదే వీసాల మోసాలకు పాల్పడే నకిలీ ఏజెంట్లపైన పీడీ యాక్ట్ నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీచేశారు. ఈ నకిలీ ఏజెంట్లపైన చర్యలకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలను జారీ చేస్తామని డీజీపీ తెలిపారు. ఈ విషయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు. 'సురక్షితంగా వెళ్లండి - సుశిక్షితులై వెళ్లండి' అనే కేంద్ర ప్రభుత్వ విదేశాంగశాఖ నినాదానికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వ టామ్ కాం కంపెనీ ద్వారా చట్టపరంగా విదేశాలకు వెళ్లాలని సూచించారు. దీంతోపాటు రాష్ట్రంలో ఉన్న రిజిస్టర్డ్ ఏజెంట్ల ద్వారానే వెళ్లాలని మంత్రులు కోరారు. హైదరాబాద్‌లో విదేశీ భవన్‌కు ఫిబ్రవరి రెండోవారంలో శంకుస్థాపన చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నారైలకు, వలస కార్మికులకోసం చేపడుతున్న చర్యలను, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని కేటీఆర్ సూచించారు. గల్ఫ్ దేశాలకు మహిళల అక్రమరవాణా, మోసపూరిత వివాహాలపైన మరింత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ విషయంలో రాష్ట్ర పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలను మంత్రి అభినందించారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో మైనారిటీ సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, ఎన్నారై శాఖ, పోలీస్ శాఖలు సంయుక్త సమన్వయ బృందాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇక్కడ పోలీసుల చర్యలతో ముంబాయి, కలకత్తా ప్రాంతాల నుంచి ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాల అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ మానవ అక్రమ రవాణకు పాల్పడుతున్న ఏజెంట్లపై ప్రత్యేకంగా దష్టి సారించాలని, ఈ మేరకు పాస్‌పోర్టు



కార్యాలయ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీజీపీ మహేందర్ రెడ్డి, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది, ఎన్నారై, పోలీసు శాఖాధికారులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అడ్డుకోండి..

ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ మంత్రి కేటీఆర్ అధికారులను ఆదేశించారు. ఇసుక తవ్వకాలు, రవాణాపై మంత్రి కలెక్టర్లు, ఎస్పీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులకు ఇసుకను అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మీసేవ ద్వారా బుకింగ్ చేసుకునే వారికి నిర్ణీత వ్యవధిలో ఇసుక రవాణాకు అనుమతిస్తామన్నారు. ఉపగ్రహ ఆధారిత పరిజ్ఞానంతో రీచ్‌ల పర్యవేక్షణ జరగాలని అధికారులకు సూచించారు.

టీఆర్ఎస్ నేతలకు జ్ఞానోదయం అవుతోంది

- రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నాశనం
- మజ్లిస్ చేతిలో కీలుబొమ్మలా ప్రభుత్వం
- ఉద్యమకారులు పునరాలోచించాలి: కిషన్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 13 (మనం న్యూస్) : తెలంగాణను వ్యతిరేకించిన నేతలను పార్టీ నెత్తిన పెట్టుకుని ఊరేగుతుండడంతో టీఆర్ఎస్ నేతలకు ఇప్పుడిప్పుడే జ్ఞానోదయం అవుతోందని బీజేపీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాడు మజ్లిస్ పార్టీ తెలంగాణ ఏర్పాటుకు అడ్డుపడిందని, నేడు టీఆర్ఎస్ అదే పార్టీ చేతిలో కీలుబొమ్మలా మారిందన్నారు. తెలంగాణ సాధనకు పోరాడిన ఉద్యమకారులంతా కేసీఆర్ తీరుపై పునరాలోచన చేయాలిని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమకారులను తిట్టినోళ్లు, కొట్టినోళ్లు అధికారంలో కొనసాగుతున్నారంటూ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

నాగంపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం

నాగం జనార్ధన్‌రెడ్డి పార్టీ మారుతున్నారన్న వార్తలపై కిషన్‌రెడ్డి స్పందించారు. నాగం జనార్ధన్‌రెడ్డికి అపార రాజకీయ అనుభవం ఉందని, ఆయన ఇప్పటి వరకు పార్టీకి రాజీనామా చేయలేదన్నారు. ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కామారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ నాశనం

టీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని కిషన్ రెడ్డి విమర్శించారు. పంచాయతీలకు నిధులు కేటాయించక పోగా కేంద్రం నుంచి వచ్చిన నిధులను కూడా దారి మళ్లించారన్నారు. కొత్త పంచాయతీ రాజ్ చట్టం ఉద్దేశం ఏమిటో ప్రజలకు వివరించాలన్నారు. ఇతర పార్టీల సర్పంచ్‌లను బెదిరించి టీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. కొత్త చట్టాన్ని తెచ్చే ముందు గ్రామపంచాయతీలకు, జిల్లా, మండల ప్రజాపరిషత్‌లకు ప్రతిపాదనలు పంపాలని, అయితే టీఆర్ఎస్ అలా వ్యవహరించడం లేదన్నారు.పంచాయతీలు పటిష్టం కావాల్సి ఉందన్నారు. టీఆర్ఎస్ నేతల పదవుల కోసం సృష్టించిన రైతు సమన్వయ సమితులను కొత్త చట్టంలో కొనసాగిస్తారా అని ఆయన ప్రశ్నించారు.



ధిక్కారం.. దేనికి సంకేతం?



సి.ఎస్.ఎస్.

మననం

> న్యాయవ్యవస్థలో ఏదైనా ఇబ్బంది వస్తే ఏం చేయాలన్నది రాజ్యాంగంలో కూడా ఎక్కడా చెప్పలేదు. రోగికి చికిత్స చేసే వైద్యుడికే వ్యాధి వస్తే ఏం చేయాలి? తప్పనిసరిగా మరో వైద్యుడి వద్దకు వెళ్లాల్సిందే. ఇప్పుడు ఈ సమస్యకు పరి ష్కారం కూడా సుప్రీంకోర్టు పరిధిలోనే జరగాలి తప్ప ఇందులో రాజకీయ నాయకులు గానీ, మరేదైనా మూడోపక్షం గానీ జోక్యం చేసుకోవడం కూడా సరికాదు. ఇప్పుడు ఈ సమస్యకు పరిష్కారం కూడా సుప్రీంకోర్టు పరిధిలోనే జరగాలి తప్ప ఇందులో రాజకీయ నాయకులు గానీ, మరేదైనా మూడోపక్షం గానీ జోక్యం చేసుకోవడం కూడా సరికాదు. ముళ్లకంచె మీద చీర పడినప్పుడు అడ్డదిడ్డంగా లాగితే చీర మొత్తం చినిగిపోతుంది. అదే న్యాయాన్ని ఇక్కడ కూడా పాటించి, మన దేశం.. మన న్యాయ వ్యవస్థ పదిమందిలో నవ్వులపాలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత యావత్ సుప్రీంకోర్టుపైనే ఉంది.

భారత ప్రజాస్వామ్యం ప్రధానంగా నాలుగు స్తంభాల మీద నిలబడింది. అవి శాసన, కార్యనిర్వాహక, న్యాయ, పత్రికా రంగాలు. ఈ నాలుగు స్తంభాలలో ఏ ఒక్కటి కాస్త కదిలినా ప్రజాస్వామ్య సౌధం పునాదులే కదిలిపోతాయి. అందుకే నాలుగింటి సమన్వయంతో ఇన్నేళ్లుగా స్వతంత్ర భారతదేశంలోని ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది. కానీ ఒక్క భారతదేశమే కాదు...మరే దేశచరిత్రలోనూ ఇంతవరకు ఎన్నడూ లేనట్లుగా ఒక్కసారి మన దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థలోనే కలకలం రేగింది. ప్రధాన న్యాయమూర్తి తర్వాత అత్యంత సీనియర్ న్యాయ మూర్తులుగా ఉన్న నలుగురు కలిసి దేశ అత్యున్నత న్యాయ మూర్తిపైనే తిరుగుబాటు ప్రకటించారు. సహజంగా ఏ వ్యవస్థలోనైనా వ్యక్తుల మధ్య చిన్న చిన్న అభిప్రాయభేదాలు రావడం సర్వసాధారణం. చేతికున్న ఐదు వేళ్లే ఒక్కలా ఉండవు కాబట్టి ఒక్కొక్కరూ ఒక్కోలా ఉంటారు. కానీ గుప్పెట మూసి ఉన్నంతవరకే దానికి బలం ఉంటుంది.

సుప్రీంకోర్టులో రేగిన కలకలం మామూలుది కాదు. సాధారణంగా న్యాయవ్యవస్థ అంటే దేశంలో ప్రతి ఒక్కరికీ ఒక గౌరవం ఉంటుంది. కోర్టును న్యాయాలయాలు అంటా రు. అక్కడ న్యాయదేవత ఉంటుందని, న్యాయమూర్తులని... ఇలా అన్నిరకాలుగా న్యాయవ్యవస్థలోని ప్రతి ఒక్క అంశాన్నీ ఎంతగానో గౌరవిస్తారు. కుటుంబంలో అన్నదమ్ముల మధ్య, దాయాదుల మధ్య గొడవలు వచ్చినా, భార్యాభర్తలు గొడవ పడినా, అన్నదమ్ములు ఆస్తికోసం కొట్టుకున్నా, ఒక నేరస్తుడు నేరం చేశాడన్న విషయాన్ని నిరూపించి అతడికి శిక్ష పడేలా చూడాలన్నా, ఒక నాయకుడి అవినీతిని నిరూపించాలన్నా... ఇలా మనదేశంలో ప్రతి చిన్న, పెద్ద విషయాలన్నింటికీ మన కోసం ఒక న్యాయస్థానం ఉందన్న భరోసా అందరికీ ఉం టుంది. మనకు న్యాయం జరగాలంటే ఎవరి తలుపు తట్టాలి అంటే, ప్రతి ఒక్కరికీ ముందుగా గుర్తుకొచ్చేది కోర్టులే. కోర్టు గుమ్మం ఎక్కితే చాలు- ఎన్నేళ్లయినా సరే తమకు న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉండబట్టే అక్కడకు వెళ్తాం. అంతెందుకు, ఎవరైనా ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి వాదులాట వరకు వెళ్తే, 'నిన్ను కోర్టుకీడుస్తా... నీ సంగతి తేలుస్తా' అంటారు. అంటే, అన్యాయం చేసినవాడికి కోర్టు తగిన విధంగా శిక్ష వేస్తుందన్న నమ్మకం సగటు భారతీ యులలో బలంగా ఉంది. అందుకే ఈ వ్యవస్థను ఇన్నాళ్లూ చాలా గౌరవంగా చూసుకుంటూ వచ్చారు.

చీఫ్ జస్టిస్‌పై నలుగురు జడ్జీల తిరుగుబాటు

కానీ శుక్రవారం నాడు భారతీయ న్యాయవ్యవస్థలోనే అత్యంత అసాధారణమైన ఘటన చోటుచేసుకుంది. దేశ అత్యున్నత న్యాయస్థానంలో కొలువుదీరిన నలుగురు సీని యర్ జడ్జీలు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ రంజన్ గొగో య్, జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ మదన్ బి లోకూర్ కలిసి ఉమ్మడిగా విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. సుప్రీంకోర్టు అనే వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తిచూపారు. అసలు సుప్రీంకోర్టులో పరిపాలనా విధానాలే సక్రమంగా లేవని వాళ్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడంతో దేశమంతా అవాక్కయింది. ఈ విషయాన్ని వివరించి, వాటిని సరిచేయా లని తాము ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాకు చెప్పాలని ప్రయత్నించినా ఆయన వినిపించుకోలేదని, ఆయ నకు నచ్చజెప్పడంలో తాము విఫలమయ్యామని న్యాయ మూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో కొంతకాలంగా చోటుచేసుకుంటున్న అవాంఛనీయ పరిణామాలను నివారిం చేందుకు, పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు తామెంత ప్రయత్నం చేసినా ప్రధాన న్యాయమూర్తి వినిపించుకోక పోవడంతో ఇప్పుడు న్యాయవ్యవస్థే ప్రమాదంలో పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని సర్వనాశనం చేస్తుందని అన్నారు.

సర్వసాధారణంగా ఇప్పటివరకు మన దేశచరిత్రలోనే కాక ప్రపంచ చరిత్రలోనే ఎక్కడా ఇలా సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు ప్రధాన న్యాయమూర్తి మీద తిరగబడిన దాఖ లాల్లేవు. ప్రధాన న్యాయమూర్తి అనేవారు సమానులలో ప్రథ ముడు మాత్రమే తప్ప అంతకంటే ఎక్కువా కాదు, తక్కువా కాదని న్యాయమూర్తులు అన్నారు. అయితే, సాధారణంగా క్రీడలలో కూడా ఇదే నియమాన్ని చెబుతారు. ఉదాహరణకు ఒక క్రికెట్ జట్టునే తీసుకుంటే కెప్టెన్ అనేవాడు కూడా ఆటగాళ్లందరిలో ఒకడే. వాళ్లలో సమానుల్లో ప్రథముడే. కానీ, ఏ ఫీల్డర్‌ను ఎక్కడ మోహరించాలో, బౌలింగ్‌కు ఎవ రిని పంపాలో, ఏ బ్యాట్స్‌మన్‌ను ఏ స్థానంలో పంపాలో కెప్టె నే నిర్ణయిస్తాడు. కెప్టెన్ నిర్ణయాలు ఒకోసారి బాగుండవచ్చు, ఒకోసారి బాగోకపోవడం వల్ల మ్యాచ్ ఓడిపోవచ్చు. అవసర మనుకుంటే- మరీ వ్యతిరేకత ఎక్కువైతే కెప్టెన్లను మారు స్తుంటారు. అది క్రీడల వరకు పర్వాలేదు. కానీ సామాన్యుల నుంచి అత్యంత పెద్దమనుషుల వరకు ప్రతి ఒక్కరూ న్యాయం కోసం తలుపుతట్టే.. దేశ అత్యున్నత న్యాయవ్యవస్థ లోనే ఇలా జరిగితే!! అసలు ఇలా జరిగేందుకు వీలుందని కూడా ఎవరూ ఇంతవరకు ఊహించలేదు. సాధారణంగా ఏకసభ్య ధర్మాసనం, త్రిసభ్య ధర్మాసనం, రాజ్యాంగ ధర్మా సనం ఇలా.. రకరకాలుగా బెంచీలు ఉంటాయి. వీటిలో



ఎంత తీవ్రత ఉన్న కేసును ఏ బెంచికి కేటాయించాలన్న విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి నిర్ణయిస్తారు. ఏదైనా బెంచిలో ప్రధాన న్యాయమూర్తి కూడా ఒక సభ్యుడైతే దాన్ని రాజ్యాంగ ధర్మాసనం అంటారు. ఒకోసారి అత్యంత అసా ధారణ కేసులకైతే ఫుల్‌కోర్టు.. అంటే మొత్తం న్యాయమూర్తు లందరూ కూడా ఒకే ధర్మాసనంలో ఉండే అవకాశం ఉంది. ఇలా బహుళ సభ్యులన్న ధర్మాసనాలలో కొంతమంది ఒక వైపు, మరికొంతమంది మరోవైపు తీర్పులు ఇచ్చిన సంద ర్భాలు భారతీయ న్యాయవ్యవస్థలో ఉన్నాయి. అంతమాత్రా న కొంతమంది న్యాయమూర్తులు ఒకవైపు పక్షపాతం చూపించారనుకోడానికి వీల్లేదు. న్యాయమూర్తుల అభిప్రా భిప్రాయాలు, భేదాభిప్రాయాలు ఉండటం సర్వసాధారణం. అన్ని వ్యవస్థలలో ఉన్నట్లే న్యాయవ్యవస్థలో కూడా ఇలా ఉంటుంది.

కానీ ఇవేవీ కాకుండా పూర్తిగా వ్యవస్థ మొత్తం భ్రష్టు పడుతోందని, పరిపాలనే సరిగా లేదని, బెంచీల కేటాయింపు లో వివక్ష కనపడుతోందని విమర్శలు వచ్చాయంటే మాత్రం కాస్త జాగ్రత్తపడాల్సిందే. ఆత్మవిమర్శ చేసుకోవాల్సిందే. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం వల్ల ప్రయోజనం ఉండబోదని భావించారో ఏమో.. న్యాయమూర్తులు తమ ఆవేదనను ఇలా మీడియా ముందుకొచ్చి దేశం మొత్తం వినేలా చెప్పారు. వారిలో సుప్రీంకోర్టుకు కాబోయే ప్రధాన పున వాదనలు వినిపించే అవకాశం ఇస్తారు. కానీ ఇక్కడ మాత్రం అంతా ఒకవైపు మాత్రమే వినిపిస్తోంది. రెండోవైపు ఏమీ తెలియడం లేదు. అందువల్ల ఏకపక్షంగా తీర్పులు ఇవ్వడం కూడా సమంజసం కాదు. జస్టిస్ దీపక్ మిశ్రా కూడా సామాన్యుడు ఏమీ కాదు. పలు సంచలన కేసులను విచారించి, జాతి యావత్తు గర్వించే తీర్పులు ఇచ్చినవారే. కానీ గడిచిన కొంతకాలంగా సుప్రీంకోర్టులో న్యాయమూర్తు ల మధ్య విభేదాలు వచ్చాయన్న విషయం ఆనోటా ఈనోటా వినిపిస్తూనే ఉంది. అది అలా ఉంటుండగానే ఒక్కసారిగా బుడగ పేలి.. విషయం మొత్తం దానంతట అదే బహిర్గతమైంది.

ఆందోళనలో పౌరసమాజం

ఒకప్పుడు పూర్వకాలంలో మర్యాదరామన్న ఉండేవారు. అప్పట్లో ఆయనే న్యాయమూర్తి. ఇరువైపులా వాదనలు విని తనకు తోచిన తీర్పు చెప్పేవారు. అది చాలావరకు న్యాయబద్ధంగా ఉందని చెప్పుకొనేవారు. ఆ తర్వాత క్రమంగా ప్రజాస్వామ్యం వచ్చింది. క్రమబద్ధమైన న్యాయవ్యవస్థ ఏర్పడింది. బ్రిటిష్ వలసదేశాలు ఎక్కువగా ఉండటంతో ఆ తరహా న్యాయవ్యవస్థనే అన్నిచోట్లా అమలులోకి తెచ్చారు. అదే ఇన్నాళ్లుగా అమలులో ఉంది. ఎక్కడైనా ఏదైనా వివాదం వస్తే దాన్ని తీర్చడానికి ప్రతి ఒక్కరూ కోర్టు మెట్లే ఎక్కేవారు. ఇప్పుడా కోర్టుకే సమస్య వస్తే.. ఏ మెట్టు ఎక్కాలి? ఎక్కడికి వెళ్లాలి? శాసన వ్యవస్థలోను, కార్యనిర్వాహక వ్యవస్థలోను ఉన్న లోపాలను సైతం సరిదిద్దడానికి న్యాయవ్యవస్థకు సర్వంసహాధికారాలు ఉన్నాయి. కానీ న్యాయవ్యవస్థలో ఏదైనా ఇబ్బంది వస్తే ఏం చేయాలన్నది రాజ్యాంగంలో కూడా ఎక్కడా చెప్పలేదు. రోగికి చికిత్స చేసే వైద్యుడికే వ్యాధి వస్తే ఏంచేయాలి? తప్పనిసరిగా మరో వైద్యుడి వద్దకు వెళ్లాల్సిందే. ఇప్పుడు

> శుక్రవారం నాడు భారతీయ న్యాయవ్యవస్థలోనే అత్యంత అసాధారణమైన ఘటన చోటుచేసుకుంది. దేశ అత్యున్నత న్యాయస్థానంలో కొలువుదీరిన నలుగురు సీని యర్ జడ్జీలు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ రంజన్ గొగో య్, జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ మదన్ బి లోకూర్ కలిసి ఉమ్మడిగా విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. సుప్రీంకోర్టు అనే వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తిచూపారు. అసలు సుప్రీంకోర్టులో పరిపాలనా విధానాలే సక్రమంగా లేవని వాళ్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడంతో దేశమంతా అవాక్కయింది. ఈ విషయాన్ని వివరించి, వాటిని సరిచేయా లని తాము ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాకు చెప్పాలని ప్రయత్నించినా ఆయన వినిపించుకోలేదని, ఆయనకు నచ్చజెప్పడంలో తాము విఫలమయ్యామని న్యాయ మూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో కొంతకాలంగా చోటుచేసుకుంటున్న అవాంఛనీయ పరిణామాలను నివారించేందుకు, పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు తామెంత ప్రయత్నం చేసినా ప్రధాన న్యాయమూర్తి వినిపించుకోక పోవడంతో ఇప్పుడు న్యాయవ్యవస్థే ప్రమాదంలో పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని సర్వనాశనం చేస్తుందని అన్నారు.

యాలు కూడా వేర్వేరుగా ఉండొచ్చు. ఒక విషయాన్ని ఎవరు ఏ కోణంలో చూశారన్నదాన్ని బట్టి వారి నిర్ణయం ఉంటుం ది. ఉదాహరణకు ఒక హత్య జరిగినప్పుడు అది ఆవేశంలో చేశారా, ఆలోచించి ప్లాన్‌చేసి మరీ కోల్డ్ బ్లడెడ్ మర్డర్ చేశా రా, లేదా ఇవేవీ కాకుండా.. తనమీద వేరేవారు దాడి చేసి నపుడు ఆత్మరక్షణ చేసుకునే ప్రయత్నంలో అనుకోకుండా అవతలివాళ్ల ప్రాణాలు తీశారా.. ఇలా ఇన్ని రకాలుగా చూడాల్సి ఉంటుంది. అది ఎలా జరిగిందని న్యాయమూర్తి విశ్వసించారో.. దాన్నిబట్టి నిందితులను దోషులుగా తేలు స్తారా.. లేదా అన్నది ఆధారపడుతుంది. త్రిసభ్య ధర్మాసనా లలో ఇద్దరు ఒకవైపు, మరొకరు మరోవైపు తీర్పుచెప్పిన సందర్భాలు కూడా మనంచూశాం. ఉదాహరణకు జయల లిత ఆస్తుల కేసు తీర్పు విషయానికే వస్తే న్యాయమూర్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఇలా వృత్తిపరంగా భిన్నా

న్యాయమూర్తి అయిన జస్టిస్ రంజన్ గొగోయ్ కూడా ఉండటం గమనార్హం. రేపు తాను ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో అన్న విషయాన్ని కూడా స్వయంగా ఆయనే చెప్పినట్లయింది. ఈ ధిక్కారం దేనికి సంకేతంగా నిలుస్తుంది?

బహిర్గతమైన విభేదాలు

అయితే, ఇవన్నీ నాణేనికి ఒకవైపు మాత్రమే. ఇప్పటివరకు దేశం యావత్తు నలుగురు న్యాయమూర్తుల మాటలు మాత్రమే వింది. ఈ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా ఏమంటున్నారన్నది ఎవరికీ తెలియదు. సాధారణంగా కోర్టు లో ఏదైనా వ్యాజ్యం వచ్చినపుడు ఆరోపణలు చేసినవారితో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికి కూడా తమ తర

ఈ సమస్యకు పరిష్కారం కూడా సుప్రీంకోర్టు పరిధిలోనే జరగాలి తప్ప ఇందులో రాజకీయ నాయకులు గానీ, మరేదైనా మూడోపక్షం గానీ జోక్యం చేసుకోవడం కూడా సరికాదు. ముళ్లకంచె మీద చీర పడినప్పుడు అడ్డదిడ్డంగా లాగితే చీర మొత్తం చినిగిపోతుంది. అందుకే అత్యంత జాగ్రత్తగా తీసుకుని దాన్ని భద్రంగా చూసుకోవాలి. అదే న్యాయాన్ని ఇక్కడ కూడా పాటించి, మన దేశం.. మన న్యాయ వ్యవస్థ పదిమందిలో నవ్వులపాలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత యావత్ సుప్రీంకోర్టుపైనే ఉంది. ఈ వివాదం సజావుగా సమసిపోని పక్షంలో, నలుగురు న్యాయమూర్తుల ధిక్కార వైఖరే స్ఫూర్తిగా మారి ఈ ధోరణి హైకోర్టులకు కూడా వ్యాపించి, న్యాయవ్యవస్థపై విశ్వాసం సడలే ప్రమాదం ఉందని పౌర సమాజం ఆందోళన చెందు తోంది.

ముచ్చటైన మూడు రోజుల పండుగ

అబాల గోపాలం ఆనందోత్సవాలతో జరుపుకొనే పండగలలో ప్రధానమైనది. మకర సంక్రాంతి పర్వదినం. సంక్రాంతి అనగా సంక్రమించడం అని అర్థం. అంటే ఒక దానిలోనికి పూర్తిగా ప్రవే శించడం. సూర్యుడు ఒక రాశి నుంచి మరొక రాశిలోకి ప్రతినెలా చేరుతుంటుంది. సంవత్సరంలో ద్వాదశ సంక్రాంతులు వచ్చినా మకర సంక్రాంతికే ప్రత్యేకత ఉంది. సూర్యుడు ధనస్సు రాశిని వదలి మకరరాశి లోకి ప్రవేశించడం వల్ల పుష్యమాసంలో వచ్చే సంక్రాంతిని 'మకర సంక్రాంతి'గా పిలుస్తారు. మార్గశిర మాసం వరకు దక్షిణాయనం. ఆ తర్వాత మకర సంక్రాంతి నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఉత్తరాయణంలో మరణిస్తే ఉత్తమ లోకాలు ప్రాప్తిస్థాయని పెద్దల విశ్వాసం. భీష్ముడు యుద్ధరంగంలో అంపశయ్యపై దక్షిణాయణంలో పడిన ఉత్తరా యణం వచ్చే వరకు వేచి ఉన్నాడని, అప్పటివరకు ప్రాణాన్ని నిలుపుకున్నాడని మహాభారతం తెలియజేస్తుంది. ఉత్తరాయణ కాలాన్ని పుణ్యగతి కలిగించే కాలంగా పురాణ ధర్మశాస్త్ర గ్రంథాలు పేర్కొన్నాయి. 'ఉత్తర' శబ్దానికి మోక్షమని అర్థం. అందుకే ఈ కాలాన్ని దేవతలకు పగలుగా పరిగణిస్తారు.

సంక్రాంతి పండగ ముందు మార్గశిర మాసాన్ని పుష్య మాసంలో కొంతభాగాన్ని ధనుర్మాసం అని అంటారు. ధనుర్మాసం మొదలైనప్పటి నుంచి స్త్రీలు సూర్యోదయానికే ముందే లేచి స్నానం చేసి ఇంటివాకిట కళ్లాపు జల్లి రకరకాలుగా రంగులతో రంగవల్లులు పెడతారు. స్త్రీలకు ప్రియమైన పండుగగా- ముగ్గుల పండుగగా సంక్రాంతినే చెప్పాలి. స్త్రీల కళాదృష్టికి సృజనాత్మకతకు దర్పణంగా ముగ్గులు నిలుస్తాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని స్త్రీలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. ముగ్గులపై గొబ్బెమ్మలు పెట్టి వాటిపై బంతిపూలు లేదా గుమ్మడి పూలు పెడతారు. గొబ్బె మ్మలను పసుపు కుంకుమలతో పలురకాల పూలతో అలంక రిస్తారు. రమణీయ రంగవల్లులతో ఇంటిముంగిళ్లు శోభయాన మానంగా ఉంటాయి. నెలరోజులు అందాల ముగ్గులతో వాకిళ్లు నయనానందకారంగా కనిపిస్తాయి. ధనధాన్యాలతో రైతన్నలు ఆనందంగా ఉంటారు. హేమంత రుతువులోని ధనుర్మాస ప్రభావ సమయం ఆధ్యాత్మిక వాతావరణంతో సుందరంగా ఉంటుంది. సంక్రాంతి నెలరోజులూ వైష్ణవ మందిరాలలో అండాల్ తిరుప్పావై ఉత్సవాలు జరుపుతారు. అయ్యప్పస్వామి దీక్షలతో ఎల్లవేళలా ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది.

తెలుగు నాట సంక్రాంతి పండగని గ్రామీణ ప్రాంతాలలో పెద్ద పండగగా భావిస్తారు. ఘనంగా జరుపుకుంటారు. తమిళ నాడులో 'పొంగల్'గా, బెంగాల్, గుజరాత్ వంటి రాష్ట్రాలలో 'అల సంక్రాంతి'గా పిలుస్తారు. పాడిపంటలకు నిలయమైన పల్లె సీమ లలో సంక్రాంతి శోభ వర్ణించ వీలుకానిది. సంక్రాంతి మిగతా పండుగల వలె ఒక్కరోజుకో రెండురోజులకో పరిమితం కాదు. ముచ్చటైన మూడురోజుల పండుగ. మొదటిరోజు 'భోగి'గా, రెండవరోజు 'సంక్రాంతి'గా, మూడవరోజు 'కనుమ'గా పిలు స్తారు. పట్నాలు, నగరాలలో కన్నా పల్లెసీమలలోనే సంక్రాంతి సందడి బాగా కనిపిస్తుంది. సంక్రాంతి పర్వదినాలలో మొదటి రోజును 'పిల్లాల పండుగ'గా, రెండవరోజు 'పెద్దల పండుగ'గా చివరిరోజు 'పశువుల పండగ'గా జరుపుకుంటారు. కొన్ని ప్రాంతా లలో నాలుగు రోజులు మరికొని ప్రదేశాలలో ఐదు రోజులు కూడా జరుపుకుంటారు.

భోగి పండగనాడు వేకువజామున ప్రతి యింటిముందు భోగి మంటల పేరుతో ఇంటిలో పనికిరాని వ్యర్థ వస్తువులను ఆవు పేడతో చిన్న చిన్న పిడకలుగా చేసి వాటిని దండలుగా తయారు చేసి కట్టెలతో కలిపి కాలుస్తారు. చలికాలంలో పల్లెప్రాంతాలలో మంటలు వేయటం సహజమైన భోగిమంటకి ఓ ప్రత్యేకత ఉంది. భోగిమంటలో నువ్వులు, జీలకర్ర వేసి ఆ తర్వాత బూడిద తీసుకొని బొట్టుపెట్టుకుంటారు. ఆ తరువాత ఆభ్యంగనస్నానం చేస్తారు. భోగినాడు పెసరపప్పు, అలసందలు వంటి పప్పు ధాన్యా లు బియ్యంతో కలిపి ఖిచడి లేదా పులగం వండుతారు. ఇలా ముచ్చటగా మూడు రోజులు సంక్రాంతిని ఆనందోత్స వాలతో, భక్తిశ్రద్ధలతో జరుపు కోవటం కనిపిస్తుంది. నేటి టీవీ, సినిమాల పుణ్యమా అని ఎన్నో సమాచారాలు, సంస్కృతీ సంప్రదా యాలు అదృశ్యమవుతున్నాయి. పల్లెసీమల్లో రేఖామాత్రంగానైనా సంక్రాంతి వేడుకలు సంబరాలు సంక్రాంతిని బతికిస్తున్నాయి. సంతోషాన్ని కలిగిస్తున్నాయి.


◆ డాక్టర్ గిడ్డి వెంకటరమణ
సోషియాలజీ ప్రొఫెసర్,
ఎస్కె యూనివర్సిటీ

'పందెం కోళ్ల' ఆట కట్టేనా!

ఉనికి కోల్పోతున్న తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాల్లో కోడిపందాలు ఒకటని ఇప్పుడు రాష్ట్రంలో మార్మోగిపోతున్న నినాదం. ప్రధానంగా గోదావరి జిల్లా ప్రజలకు సంక్రాంతి వేళ ఓ ఆట విడుపు సంప్రదాయమిది. కాదనలేం. కానీ పాలకపార్టీ నేతలే ఈ పందాల కోసం ప్రధానంగా వెంప ర్లాడటమే చెప్పుకోదగ్గ విషయం. ఇదో సంప్రదాయంలా కాక జూదంగా పరిగణించడంతో ఇప్పుడు హైకోర్టు ధర్మాసనం కూడా కోడిపందాల ఆట కట్టించాలనుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పందెం కోళ్ల' పండుగకు అనుమతులిచ్చేసినట్లే వెనక్కి తగ్గింది. సంప్రదాయ పరిరక్షణకు ఊ అన్నా, ఎవరైనా జూదాలకు తెగబడ్డారో ఊరుకునేది లేదని ప్రభుత్వ పెద్దలు హుంకరిస్తున్నారు. ఇలా ఏటా షరా మామూలే. పండుగనాడు ఎవరి పని వారిదే. సంక్రాంతి తిరునాళ్లంతా ఇదే ముచ్చట. ఇక కోట్లాది రూపాయల బెట్టింగ్ పందాల్లో గెలిచి బట్ట కట్టేదెవరో? నెత్తిన చెంగు వేసుకునేదెవరో? తేలేది సంక్రాంతి తెరమీదే.

పోలీసులు కోడి పందాలను ఆపాలని చూసినా వాళ్ల వల్ల కావడం లేదు. ఒకవేళ ఆపాలని చూస్తే రాజకీయ పెత్తందార్లు ఆగమేఘాల మీద రంగంలోకి దిగి వారినడ్డుకుంటున్నారు. కోళ్ల కాళ్లకు కత్తులు కట్టి వాటిని హింసించే క్రీడను నిషేధించమని గతేడాదే జంతు ప్రేమికులు కోర్టుకెక్కగా అత్యు న్నత న్యాయస్థానం వాటిని నిషేధించింది. అయినా రాజకీయ పెద్దల ప్రాపకంలో పందాలు జోరుజోరుగా సాగిపోయాయి. ఎన్నో శతాబ్దాలుగా ఇలా 'పందెం కోళ్లు' కూత పెడ్తూనే ఉన్నాయి. బడా రాజకీయ నేతలు సైతం 'కోడి పందా ల'ను ఆపేదిలేదని కరాఖండిగా చెప్తున్నారు. అవసరమైతే హైకోర్టు ఆదే శాలు తోసిరాజని ఆర్డినెన్స్ కోసం పట్టుబట్టినా పట్టగలరు. అనాది ఆచారం అనాగరికం కాకుంటే ఎవరూ చెప్పబోరు. కానీ పక్షి జీవాలు హింసకు గురవుతుంటే చూస్తూ పందాలు కాసుకోవడమంటే ఇదేం వినోదమని ముక్కున వేలేసుకోవడం తప్పదు కదా!

◆ వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు
సీనియర్ జర్నలిస్టు



సంబరాల్లో సంస్కారం ఉండాలి

ప్రజాప్రతినిధులకు, న్యాయస్థానాలకు మధ్య పరోక్ష సమరం తారాస్థాయికి చేరింది. నాయకులకు, అధికారులకు మధ్య వాదోపవాదాలు ఊపందుకొన్నాయి. కొందరు అధికారులు కక్కలేక - మింగలేక దిక్కులు చూస్తున్నారు. సంక్రాంతి కోడి పందాల వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారింది. జనవరి 4న ఉమ్మడి హైకోర్టు వెలుబుచ్చిన అభిప్రాయాలకు ఉన్నతస్థాయి అధికారులు సతమతమౌతున్నారు. కోడిపందాలు నిర్వహించ టానికి వీల్లేదని, వాటిని పూర్తిగా ఆపుచే యాల్సిందేనని ఉమ్మడి హైకోర్టు మరోమారు స్పష్టంచేసింది. తమ ఆదేశాలను ధిక్కరించి, కోడి పందాలు నిర్వహిం చినట్లయితే ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని కూడా సూచించింది. 49 తహసీల్దార్లను, 49 మంది ఎస్‌హెచ్‌ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసరు)లను కోర్టుధిక్కార ప్రతివా దులుగా చేర్చి, నివారణ కోరతామని కూడా హెచ్చరించింది.

ఉమ్మడి హైకోర్టు ఈ విధమైన హెచ్చరికలు జారీచేయటం వెనుక పెద్ద చరిత్రే వుంది. 2016 డిసెంబరు 26న కూడా ఇదే అభిప్రాయాన్ని ఉమ్మడి హైకోర్టు వ్యక్తంచేసింది. 2018 జనవరి 4న మళ్లీ ఉమ్మడి హైకోర్టు డివిజన్ బెంచ్ అదే విధ మైన అభిప్రాయం వ్యక్తం చేయటం గమనార్హం. 2016 నాటి ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగిన జస్టిస్ రమేష్ రంగనాథన్ 2018లో కూడా కోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతుండటం విశే షం. 2016లో జస్టిస్ రమేష్ రంగనాథన్‌తో పాటు, జస్టిస్ శంకర నారాయణ వుండేవారు. 2018 నాటికి శంకర నారాయణకు బదులు జస్టిస్ జె.శ్యాంప్రసాద్ కొనసాగుతున్నారు. 2016లో అప్పటి న్యాయమూర్తులు జిల్లా కలెక్టర్లకు, జిల్లా ఎస్పీలకు కోడిపందాలు ఆపుచేయాల్సిన బాధ్యతను అప్పగించితే, అదిపూర్తిస్థాయిలో నిర్వహించరాదని 2018లో ధర్మా సనం ఇంకొంచెం పైకి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపిలకు ఆ బాధ్యతను అప్పగించింది. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు కోడి పందాలను అదుపుచేయటంలో విఫలమయ్యారని ధర్మాసనం అభిప్రాయ పడిందనటానికి కూడా అవకాశాలున్నాయి. జిల్లా కలెక్టరు అజమాయిషీ తన తహసీల్దార్లను, ఎస్పీ అజమాయిషీ తన ఎస్‌హెచ్‌ఓలను బాధ్యులను చేసి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 2016 డి సెంబరు 26 కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేని జిల్లా అధికారులకు మళ్ళీ అదే బాధ్యతలు అప్పగించటం వల్ల ఫలితం వుండదని అభిప్రాయపడిన ధర్మాసనం ఈసారి ఉన్నత అధికారులకు ఈ విషయం అప్పగించినట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కోడి పందాల వ్యవహారం కోర్టు గుమ్మం తొక్కటం ఈనాడు కొత్తగా జరిగింది కాదు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నరహరి జగదీష్ కుమార్ 2014లోనే హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. అటు తర్వాత తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 'యానిమల్ రెస్క్యూ ఆర్గనైజేషన్' మరో వ్యాఖ్యం దాఖలుచేసి, కోడిపందాలను పూర్తిగా నిషే ధించాలని కోరింది. 2016 డిసెంబర్ 26 నాటి కోర్టుతీర్పులో చేసిన సూచన ఆధారంగా ప్రతి మండలంలోను సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేసింది కూడా. మండలంలోని గ్రామాల్లో ఈ బృందం కోడిపందాలు జరగకుండా చూడాలి. ఒక మండలంలో 10 నుంచి 25 గ్రామాలుంటాయి. ఈ సారి రాష్ట్ర ఉన్నత అధికారులకు కోడి పందాలను కట్టడి చేసే బాధ్యత అప్పగించి, అతిక్ర మించితే ప్రభుత్వానిదే బాధ్యత అని ధర్మాసనం హెచ్చరిం చింది. ఇది ఉన్నతాధికారులను ఇరుకున పెట్టింది. 'వందల కోట్లతో పందాలు జరుగుతుంటే పోలీసులు స్వాధీనం చేసుకొంది కేవలం రూ.9.72 లక్షలు మాత్రమే' అని కోర్టు ఎత్తి చూపింది నిజమే! సంక్రాంతి కోడిపందాల్లో కోట్లు చేతులు మారతాయని అంగీకరించి తీరాలి. ఇంట్లో కూర్చునే అక్కడి తీరుతెన్నులను తెలుసుకోగలిగే మీడియా ఇవాళ మనకు అందుబాటులో వుంది. కోట్ల రూపాయలు చేతులు మారడాన్ని మీడియా కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. అలాంటప్పుడు గతేడాది స్వాధీనం చేసుకొన్న సొమ్ము రూ.9.72లక్షలు అని నివేదిక సమర్పించితే ఎవరుమాత్రం నమ్ముతారు? ఇది సరికాదని ప్రతి ఒక్కరూ అభిప్రాయపడతారు.

'సంక్రాంతి సంబురాలు' అనే నినాదం ఈనాటిది కాదు. తరతరాలుగా ఆ సంబరాలు జనజీవనంలో ఒకభాగం. ఆ సంబరాలలో అనేకం వుంటాయి. అలాంటి వాటిలో కోడి పందెం ఒకటి. అనాదిగా వస్తున్న ఆచారం, సంప్రదాయం ఈనాడు ఎలా అపచారమైంది? కోడి పందాలు కూడా ప్రజల కోరికేననే వాదన బలంగా వుంది. 'మా గ్రామంలో కోడి పందాలు కావా'లని ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ అధికారి నైనా అడిగారా? ఆవిధంగా వినతిపత్రాలు సమర్పించారా? అలాంటి సంఘటనలు పుంజుకుంటే నిజంగా కోడి పందాల కోసం ప్రజలు ఆరాటపడుతున్నారనుకోవాలి. అలాంటిదేమీ కనిపించదు. కేవలం సంక్రాంతి సంబురాలు అన్న అంశాన్ని ముందుకునెట్టి, జూదాన్ని ప్రోత్సహించటం ఎంతవరకు సమంజసం? 'సంబరం' పేరుతో కొందరు సంపాదనాపరులు ఈ కోడి పం లను ప్రోత్సహిస్తున్నారనే ప్రచారం వుంది. కొందరు నాయకుల ప్రకటనలు, ప్రగల్భాలు కోర్టులకు తలనొప్పి తెప్పిస్తున్నాయనే వాదనలు వున్నాయి. కొందరు నాయకుల చేస్తున్న ప్రకటనలు కోర్టులకు కోపం తెప్పిస్తున్నాయన్నది నిజం. సంబరం అన్నప్పుడు సంబరం వరకే పరిమితంగా వుండాలి. అశ్లీలాలు, అరాచకాలను నిషేధించ గలిగినప్పుడే అది సంబరమౌతుంది.

◆ దాసరి ఆళ్వారస్వామి.

మనం
కుటుంబం
ఆదివారం, 14 జనవరి 2018
www.manamnews.com



నేనే రాజు.. నేనే మంత్రి

సంక్రాంతి అనగానే తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముందుగా గుర్తుకొచ్చేవి కోడిపందేలు. పందేల్లో పాల్గొనే కోళ్లను ముందునుంచి జీడిపప్పులు, బాదం పప్పులు, ఇతర పోషకాహారాలతో పెంచి.. బాగా ఈతకొట్టించి, వ్యాయామాలు చేయించి బలంగా ఉండేలా చూసుకుంటారు. ఇంట్లో కన్న పిల్లల కంటే కూడా ఎక్కువగా పందెంకోళ్లను ఏడాదిపాటు మేపి పండగరోజు బరిలోకి గర్వంగా తీసుకెళ్తారు. అలాంటి రెండు పందెంకోళ్లు పండగ రోజున ఏం మాట్లాడుకుంటున్నాయో చూద్దామా...

అసలు పెద్ద పండగ అంటే ఏంటిరా.. మనం లేకుండా వీళ్లకి పండగ ఎక్కడినుంచి వస్తుందంటావు? సంక్రాంతి అంటేనే కోళ్ల పండగ అనాలి. ఏమంటావు?

ఇందులో అనడానికి ఏముందిరా.. పండగ సందడంతా మనదే. ఈ పండక్కి నేనే రాజు.. నేనే మంత్రి.

అదేంటిరోయ్.. కొత్త మాటలు మాట్లాడుతున్నావు, ఏం ఒళ్లు బలిసిందా?

బలవక ఏమవుతుంది బే.. ఏడాది నుంచి మా యజమాని నన్ను జీడిపప్పులు, బాదం, పిస్తా.. ఇవన్నీ పెట్టి తెగ మేపుతున్నాడు. మళ్లీ ఎక్కడ అజీర్తి చేస్తుందోనని ఒళ్లంతా హూనమయ్యేలా ఈత కొట్టిస్తున్నాడు. దానికితోడు రోజూ పరుగులు కూడా తీయాల్సిందే. ఇన్ని చేసిన తర్వాత నాకు ఒళ్లు బలుపు రాకుండా ఎలా ఉంటుంది?

ఏ.. నేను మాత్రం తక్కువ తిన్నాననుకుంటున్నావా? నా కాలి బలం చూడు.. ఒక్కసారి గాల్లోకి ఎగిరి లేచి నా కాలితో తన్నానంటే ఎగిరి అంతదూరం పడతావు. అందులోనూ మావాడు ఈసారి కత్తులు కూడా బాగా పదును పెడుతున్నాడు.

ఏంటిరా.. తొడకొడుతున్నావా? అసలు కొట్టడానికి నీకు తొడలెక్కడ ఉన్నాయిలే.. ఏదో నల్లగా, ఎర్రగా ఉన్నానని నీకు పొగరెక్కినట్లుంది.. నన్ను చూడు ఎంత తెల్లగా ఉన్నానో..





నువ్వేమైనా మనిషిననుకుంటున్నావా?

వాళ్లయితే తెల్లగా ఉన్నామని తెగ మురిసిపోతారు. అదే మనమైతే ఎంత ఎర్రగా, నల్లగా ఉంటే అంత గ్రేట్. అయినా ఎలా ఉన్నా చివరకు కోత పడాల్సిందే, మనం వాళ్ల ప్లేటులో పకోడీ కావాల్సిందే కదా.

అవునులే.. నువ్వు నల్లగా ఉన్నావు కాబట్టే నీకు కాకి అని పేరు పెట్టారు, నేను తెల్లగా ఉన్నాను కాబట్టి హంస అంటారు తెలుసా.

పేరు పెట్టుకున్నంత మాత్రాన నువ్వేమైనా హంస అయిపోతావా.. పాలు, నీళ్ల వేరు చేసేస్తావా? పక్కింట్లో చూడు.. అక్కడ డేగ ఉంది. అదేమైనా ఆకాశంలో ఎగిరి వేట పట్టగలదా? మహా అయితే ఇంటి చూరు వరకే దాని ఎగురుడు.

ఏంటిరా.. అంతలా గాలి తీసేస్తావు? అవును, ఈసారి నువ్వు ఏ బరిలోకి దూకుతున్నావు? అవతలి వాడు ఎవడో ఏమైనా తెలుసుకున్నావా? వాడి బలాబలాలు అంచనా వేసే దూకుతున్నావా?

అవన్నీ మనకేం తెలుసు.. యజమానికి, అవతలి వాడికి ఉన్న గొడవలను బట్టి మనల్ని కొట్టుకు చచ్చేలా బరిలోకి తోసేస్తారు. అవతలివాడిని చూసి మనం గంగవెర్రులెత్తిపోతాం. రక్తాలు కారేలా కొట్టుకుని చస్తాం.

అవునురా.. మా అన్నయ్య కూడా గత సంవత్సరం పండగప్పుడు ఐదు బరుల్లో గెలిచాడు.. ఆరో బరిలో అవతలి పుంజు బాగా బలంగా ఉంది, ఒక్కసారి గాల్లోకి ఎగిరి కాలి కత్తితో పీక మీద వేటు వేసింది.. అంతే, మావాడు మటాష్.

అయ్యో.. చిన్న వయసులోనే అలా అయిపోయాడా పాపం.. ఇంకా రెండు మూడు పండగలు చూస్తాడనుకున్నానే? చూడ్డానికి బాగానే ఉండేవాడు కదా.. అంతలా మొదటి పండగలోనే పైకెళ్లిపోయాడా?

అంతేరా.. మనం ఏమీ చెప్పలేం. ప్రతి కుక్కకీ ఒక రోజు ఉంటుందని సామెత ఉంది. కానీ ప్రతి కోడిపుంజుకీ ఓ పండగరోజు ఉంటుందన్నది మన కుక్కుటాల సామెత. ఎందుకంటే, ఏ పండగరోజు ఎవడి పీక తెగుతుందో చెప్పలేం కదా.. చివరివరకు గెలిచి నిలిస్తే మళ్లీ ఏడాది పండగ చూస్తాం. లేదంటే ఆ రోజే అయిపోతాం.

అవునురా.. మనుషులు మెట్ట వేదాంతం మాట్లాడితే మనం పందెం బరి వేదాంతం మాట్లాడాలి. బరులు చూసేటపుడు ఒకసారి భలే పోట్లాడుతున్నాం అనిపిస్తుంది గానీ ఒకోసారి మాత్రం ఎప్పుడు పోతామో అని భయం వేస్తుందిరా.

అన్నట్లు.. మనుషులు ఈ మధ్య అన్నింటికీ ఇన్సూరెన్సు చేస్తున్నారు కదా.. మన కోళ్లకి కూడా ఎందుకు ఇన్సూరెన్సు చేయించరురా? మనం పోయామనుకో.. మన తర్వాత వారసులని పెంచడానికి ఆ డబ్బులు ఉపయోగపడతాయి కదా? ఈ ఆలోచన ఎవరికీ ఎందుకు రాలేదంటావు?

వీళ్లకి వచ్చి లాభం లేదురా.. ఇన్సూరెన్సు కంపెనీల వాళ్లకి రావాలి. కానీ, పండగరోజు టపాటపా మన పీకలు తెగి పడిపోతాయి కాబట్టి క్లెయిములు ఎక్కువ అవుతాయని వీళ్ల మనకి ఇన్సూరెన్సు ఇవ్వరు. గ్యారంటీగా చివరివరకు బతుకుతామని తెలిస్తేనే ఇస్తారు.

మనుషులంటే అంతేరా.. నిండా స్వార్థమే వాళ్లకి. వాళ్ల జేబుల్లోకి డబ్బులు రావాలని మన ప్రాణాలతో చెలగాటం ఆడతారు. మనం మాత్రం మన ప్రాణాలకు తెగించి వాళ్లకి వినోదం పంచుతాం. ఇంత చేసినా మన పేరు మీద ఒక చిన్న అవార్డు కూడా ఏమీ పెట్టలేదు. ఏం, కుక్కుట వీర.. కుక్కుట పరమవీర, కుక్కుట మహావీర లాంటి అవార్డులు పెట్టి పండగ బరిలో గెలిచి, నిలిచిన కోడిపుంజులకు ఇవ్వచ్చు కదా?

మంచి మాట చెప్పావురా.. ఈ విషయాన్ని మన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకి, హోం మంత్రి చినరాజప్పకి చెబుతా ఉండు..

అంతపని చేసేవు.. ఆగరోయ్.. వాళ్లిద్దరూ కోడి పందేలు వేయనివ్వాలా.. వద్దా అని కొట్టుకుంటున్నారు. మధ్యలోకి నీలాంటివాడు వెళ్లాడంటే పట్టుకుని జైల్లో పెట్టేస్తారు జాగ్రత్త.

థాంక్స్‌రా.. మంచి మాట చెప్పావు. బతికి బాగుంటే ముక్కనుమ రోజున మళ్లీ పలకరిస్తా.. ఈ మూడు రోజుల్లో ఎవడి ప్రాణం ఎటు పోతుందో తెలియదు కదా, నువ్వు కూడా బతికుంటే నాకో 'కొక్కొరొకో..' మెసేజ్ పంపు.

-పువ్వాడ రఘురామ కామేశ్వరరావు
ఫొటోలు: ఎం.పవన్‌కుమార్, ఏలూరు



సంక్రాంతి సంబరాలు



తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. భోగి, సంక్రాంతి, కనుమను సకుటుంబ సపరివార సమేతంగా జరుపుకునేందుకు తెలంగాణ, రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లోని తెలుగులోగిళ్లు సరికొత్త క్రాంతిని సంతరించుకున్నాయి.





పొంగల్‌కు ఎన్నెన్ని పొంగళ్లో













గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇచ్చిన సర్టిఫికెట్

అతుకళ్ భగవతి, కేరళ రాజధాని తిరువనంతపురంలోని అనంత పద్మనాభస్వామి మందిరానికి అతి సమీపంలో ఉన్న ఈ గుడిలో సంక్రాంతిరోజు మహిళా భక్తులు పోటెత్తుతారు. సంక్రాంతి రోజుల్లో కొత్త ఇటుకలు, కొత్త గిన్నెలపై అరటి ఆకు పెట్టి వండే తీపి పొంగలిని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తే కోరికలు నెరవేరతాయన్నది భక్తుల విశ్వాసం. ఇక్కడ కొలువై ఉన్న భద్రకాళి, శివుడి మూడవ కన్ను నుంచి జన్మించినట్టు పురాణాలు చెబుతున్నాయి. 'అతుకళ్ పొంగల' పేరుతో ఏటా సంక్రాంతికి కనీసం 30 లక్షల మంది మహిళలు వచ్చి ఇక్కడ పొంగలి వండుతారు. ఇక్కడి భద్రకాళి అమ్మవారిని .. చదువుల తల్లి మహాసరస్వతి, సంపదనిచ్చే మహా లక్ష్మి, శక్తినిచ్చే మహంకాళి లేదా దుర్గ లేదా పార్వతి ఆకారాల్లో అమ్మవారిని మూడు రూపాల్లో కొలుస్తారు. పది రోజులపాటు ఇక్కడి దుర్గమ్మను ఆరాధించడం పరమపవిత్రమైనదిగా మళయాళీలు భావిస్తారు. కొత్త బియ్యం, కొత్త బెల్లం, నెయ్యి, కొబ్బెరను వేసి పొయ్యిమీద పొంగిస్తే మనసులోని కోరికలన్నీ నెరవేరతాయని భావించేవారి సంఖ్య ఏటా పెరుగుతోంది. దీంతో ఇప్పుడు ఇదో పెద్ద టూరిస్ట్ అట్రాక్షన్‌గా కూడా మారిపోయింది. 2009 మార్చి 10వ తేదీన 25 లక్షలమంది మహిళా భక్తులు వచ్చి, ఇక్కడ పొంగలి వండడంతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం సంపాదించింది.

ఉద్యమంలో చెన్నారెడ్డి కీలకం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని ఇందిరాగాంధీ హుటాహుటిని హైదరాబాద్‌కు తరలి వచ్చారని పేర్కొన్నారు. చెన్నారెడ్డి స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారని అన్నారు. అందరూ అనుకుంటున్నట్లు ఉద్యమాన్ని ఆయన నీరుగార్చలేదని పేర్కొన్నారు. పతాక స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన చెన్నారెడ్డి 99వ జయంతి వేడుకల్లో నాయిని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి సీఎం నారాయణస్వామి, మాజీ సీఎం రోశయ్య, మర్రి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ.. చెన్నారెడ్డి స్ఫూర్తితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణను ఇచ్చారని, తెలంగాణ రాష్ట్రాన్ని మేం తెస్తామని అనుకోలేదని అన్నారు. రాజకీయాలకతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది చెన్నారెడ్డేనని పుదుచ్చేరి సీఎం ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. తన రాజకీయ జీవితానికి చెన్నారెడ్డి ఎన్నో విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని చెప్పారు. రోశయ్య మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం చెన్నారెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు. కాంగ్రెస్ నేత వి. హనుమంతరావు మాట్లాడుతూ చెన్నారెడ్డి ఏనాడు రెడ్డి సామాజిక వర్గంగా వ్యవహరించలేదని పేర్కొన్నారు. బీసీలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేవారని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంతి బండారు దత్తాత్రేయ, నిరంజన్, పొన్నాల లక్ష్మయ్య, డి. శ్రీనివాస్, గీతారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, బి. కార్తీకరెడ్డి, కె. ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

వారిది అధికార కాంక్ష

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ విజయవంతమవడంతో కాంగ్రెస్ నేతల కడుపుమండుతోందన్నారు. ఈ క్రమంలోనే ఆ పార్టీ నేతలు ఇష్టారీతిలో ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కరెంట్ కొనుగోలు ఆరోపణలపై ఆధారలుంటే కోర్టుకు వెళ్లొచ్చని మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ నేతలకు సూచించారు. తెలంగాణ విద్యుత్ కష్టాల్లో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ కరెంట్ ఇవ్వకుండా ఇప్పుడు ఇస్తామనడంతో ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లేంత ధైర్యం కేంద్రానికి ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. తమది పనిచేసే ప్రభుత్వం అని ఎన్నికలెప్పుడు వచ్చినా తాము సిద్ధమని స్పష్టం చేశారు. విభజన చట్టం ప్రకారం నియోజకవర్గాల పుర్విభజన ఉంటుందని భావిస్తున్నట్టు తెలిపారు. కేంద్రంపై ప్రజల్లో అసంతృప్తి కనిపిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లకపోవచ్చునని అభిప్రాయపడ్డారు. పంచాయతీరాజ్ చట్టం సవరణ బిల్లుపై అఖిలపక్ష సమావేశం అవసరం లేదని కేటీఆర్ అన్నారు.సవరణ బిల్లుపై ఏ సమయంలోనైనా అసెంబ్లీని సమావేశపర్చే అవకాశం ఉందని తెలిపారు. ఇసుక తవ్వకాలపై ప్రభుత్వం ముందే గవర్నర్‌కు నివేందించిందన్నారు. కలెక్టర్, ఎస్పీలను సంప్రదించి గవర్నర్ సమాచారం తీసుకున్నారని తెలిపారు. మూడేండ్లలో ఇసుక మైనింగ్‌లో రూ.1300 కోట్లు ఆదాయం వచ్చిందని చెప్పారు.



పర్యావరణ రక్షణలో భారత్, చైనా భేష్


ఐక్యరాజ్యసమితి ప్రశంసలు

ఐరాస, జనవరి 13: పర్యావరణ పరిరక్షణలో భారత్, చైనాల నాయకత్వం తీసుకుంటున్న చర్యలు అద్భుతంగా ఉన్నాయని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రశంసించారు. వాతావరణ మార్పులపై పోరులో భారత్, చైనా విజయవంతంగా ముందుకు సాగుతుంటే.. ఇతర దేశాలు విఫలమవుతున్నాయని ఆయన చెప్పారు. జీ-77 దేశాల నాయకత్వ బాధ్యతలను ఈక్వెడార్ నుంచి ఈజిప్టుకు అందిస్తున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాతావరణ మార్పులపై పోరాటంలో ఐరాస చిత్తశుద్ధితో ఉందని, ఇందుకు అన్ని దేశాలు కలసి రావాలని పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులతో చేసే యుద్ధంలో మనం ఓడిపోకూడదన్నారు. కర్బన ఉద్గారాలతో సంభవిస్తున్న మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోతున్నది ఆఫ్రికా దేశాలేనని ఆయన అన్నారు. ఈ సమయంలో జీ-77లో భాగస్వామ్య దేశాలైన భారత్, చైనా దేశాల నాయకత్వాలు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.

భద్రతా మండలిలో సంస్కరణలు!

ఐక్య రాజ్య సమితిని మరింత ప్రజాస్వామ్యబద్ధంగా తీర్చిదిద్దడానికి భద్రతా మండలిలో అధికార సమతుల్యత రావాలని ఈ కార్యక్రమంలో ఆయన అన్నారు. అధికార వికేంద్రీకణ, సమతుల్యత ద్వారా ఐరాసలో అన్ని ప్రాంతీయ మండళ్లకు భాగస్వామ్యం కల్పించవచ్చన్నారు. ఇందుకు భద్రతా మండలి ప్రధాన కేంద్రంగా సంస్కరణలు రావాలని ఆంటోనియో గుటెరస్ అన్నారు. అలాగే జనరల్ అసెంబ్లీని మరింత శక్తిమంతంగా తయారు చేయాలని చెప్పారు. సచివాలయ స్థాయిలో మార్పుల కోసం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు గుటెరస్ తెలిపారు.

చుక్కలు చూపించిన పల్లె‘టూర్’



(మొదటి పేజీ తరువాయి)

కాస్తంత చూసి వద్దామని బయల్దేరారు. సరిగ్గా ఇదే హైదరాబాద్ ప్రజలకు చుక్కలు చూపించింది. ఎక్కడ చూసినా వాహనాలు బారులు తీరడంతో చీమ దూరేంత జాగా కూడా లేక నానా అవస్థలు పడ్డారు. మియాపూర్ నుంచి అమీర్‌పేట వరకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, వ్యక్తిగత వాహనాలు మొత్తం బారులు తీరాయి. ఒక్కోటీ నిమిషానికో అంగుళం చొప్పున కదులుతూ ఉండటంతో.. కనీసం రోడ్డు క్రాస్ చేయడానికి పాదచారులకు కూడా వల్ల కాలేదు. ఇక జంక్షన్ల దగ్గర రోడ్డు క్రాస్ చేసి లేదా యూ టర్న్ తీసుకుని తమ ఇళ్లకు వెళ్లాల్సిన ద్విచక్ర వాహనాలు, కార్ల వాళ్లయితే దాదాపు అరగంట నుంచి గంట వరకు వేచి చూడాల్సి వచ్చింది. సరిగ్గా రాత్రి 10 గంటల నుంచి మొదలుపెట్టి అర్ధరాత్రి 3-4 గంటల వరకు కూడా ఇదే తీరు. ఒకరకంగా చెప్పాలంటే మియాపూర్ నుంచి దాదాపు వనస్థలిపురం వరకు ముఖ్యమైన పాయింట్లు అన్నిచోట్లా వాహనాలు బారులు తీరి నిలిచిపోయాయి.

బస్సులన్నీ లేటుగానే...

హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయరహదారి మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులన్నీ చాలా ఆలస్యంగా బయల్దేరాయి. తాను హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి గరుడ బస్సు, అక్కడి నుంచి తన స్వస్థలమైన ఒడిశాలోని రాయగఢకు రైలు టికెట్ బుక్ చేసుకున్నానని హైదరాబాద్‌లోని ఒక మీడియా సంస్థలో ఈవెంట్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న నందిని తెలిపారు. కానీ రాత్రి 10 గంటలకు రావాల్సిన బస్సు.. అమీర్‌పేటకు 3.25 గంటలకు వచ్చిందని ఆమె చెప్పారు. రాత్రంతా తాను.. తనతోపాటు ఆ బస్సు ఎక్కాల్సిన ప్రయాణికులు చాలామంది అలాగే చలిలో నడిరోడ్డు మీదనే వేచి ఉండాల్సి వచ్చిందని, అంతే కాక.. ఇక్కడ ఐదు గంటలు ఆలస్యం కావడంతో అక్కడ కనెక్టింగ్ రైలు కూడా మిస్సయ్యానని వాపోయింది. ఇక హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్లాల్సిన సాయికుమార్‌దీ అదే పరిస్థితి. రాత్రి 11.30 గంటలకు వనస్థలిపురం నుంచి వెళ్లే ఆర్టీసీ బస్సులో టికెట్ బుక్ చేసుకుంటే, 12 గంటలకు ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి వద్ద ఉన్న బస్సు.. వనస్థలిపురం రావడానికి 1.30 అయ్యిందని చెప్పారు. ఎప్పుడో తెల్లవారుజామునే ఊరు వెళ్లాల్సిన తాను, అక్కడకు చేరుకునేసరికి 9 దాటిందని అన్నారు.

> **విజయవాడ రూటు మహా బిజీ...**
>
> హైదరాబాద్ నుంచి ఇటు ముంబై, అటు బెంగళూరు.. ఈరెండూ కాక విజయవాడ మార్గాలు ప్రధానమైన జాతీయ రహదారులు. వీటిలో మిగిలిన రెండింటి కంటే విజయవాడ జాతీయ రహదారి అత్యంత రద్దీగా ఉందని జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ అధికారులే చెబుతున్నారు. ఇక పంతంగి టోల్‌ప్లాజా దగ్గర అయితే వాహనాల రద్దీని తట్టుకోలేక ఒకానొక సమయంలో గేట్లు ఎత్తేద్దామా అన్న ప్రతిపాదనలు కూడా వచ్చాయి. వాహనాలు కదలడానికి దాదాపు రెండేసి గంటల సమయం టోల్‌ప్లాజా దగ్గర పట్టిందని చెబుతున్నారు.

దారులన్నీ కిటకిట..

మియాపూర్ నుంచి అమీర్‌పేట వరకు, అలాగే ఎల్బీనగర్ సర్కిల్ వద్ద మూడు వైపులా విపరీతంగా ట్రాఫిక్ జామ్ అయింది. దిల్‌సుఖ్‌నగర్ నుంచి ఎల్బీనగర్ వెళ్లేవైపు, అలాగే ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వెళ్లేవైపు, ఉప్పల్ నుంచి ఎల్బీనగర్ మీదుగా హయత్‌నగర్ వెళ్లే మార్గంలోను వాహనాలు దాదాపు మూడేసి కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. దాంతో కాస్త ఆలస్యంగా డ్యూటీ ముగించుకుని.. దిల్‌సుఖ్‌నగర్ నుంచి హయత్‌నగర్ వైపు వెళ్లాల్సిన వారు చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కొత్తపేట నుంచే వాహనాలు ఆగిపోవడంతో.. సిటీబస్సులు, ఇతర వాహనాలను కొంతవరకు ఉప్పల్, నాగోల్, బండ్లగూడ వైపు మళ్లించారు. అక్కడి నుంచి చుట్టుతిరిగి సహారా ఎస్టేట్స్ రోడ్డు మీదుగా వనస్థలిపురం సుష్మ సెంటర్ చేరుకునేసరికి అర్ధరాత్రి దాటిపోయింది.

క్యాబ్‌ల దోపిడీ

సందట్లో సడేమియా అన్నట్లుగా క్యాబ్ డ్రైవర్లు, ఎగ్రిగేటర్లు దోపిడీ పర్వానికి తెరదీశారు. కొద్దిపాటి దూరానికి కూడా క్యాబ్ రేట్లు చుక్కలనంటేలా కనిపించాయి. దాంతోపాటు రాత్రి 10 గంటల తర్వాత క్యాబ్ బుక్‌చేసినా, తక్కువ దూరం అయితే వెంటనే డ్రైవర్లు కేన్సిల్ చేయడం కనిపించింది. ఇక ఎయిర్‌పోర్టు నుంచి బయటకు రావడానికి అయితే క్యాబ్ బుక్ కావగడం చాలా కష్టమైందని ప్రయాణికులు వాపోయారు. ఇవన్నీ కలిపి నగరంలో ప్రజలకు ఎక్కడలేని కష్టాలు మిగిల్చాయి. సంక్రాంతి పండుగ సంబరాలు తెస్తుందనుకుంటే దానికి ముందు రెండు మూడు రోజులు మాత్రం.. చుక్కలు కనిపించాయని వాపోయారు.

నింగిలో పతంగుల హరివిల్లు!

హైదరాబాద్ సిటీ, జనవరి 13(మనం న్యూస్):

కైట్, స్వీట్ కల్చరల్ ఫెస్ట్ ప్రారంభం



చిలుకా పద..నెమలీ..పద పద.. గాలిపటమా.. పద పద పదా.. హంసలాగా పద పదా..అనే పాటతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. రంగులు పులుముకున్న చేపలు, నాగుపాములు, కప్పలు, తాబేళ్లు, చిన్న ఏనుగులు, గున్న ఏనుగులు, చిలుకలు, నెమలి, గద్దలు, వినీలా ఆకాశంలో విహరించాయి..! దేవతామూర్తుల ప్రతిమలు వాటిని అనుసరిస్తూ గగనతలంలో ప్రయాణించాయి. ఈ దృశ్యాలను చూస్తూ పెద్దలు సైతం చిన్నారులుగా మారి గెంతులేశారు. ఆనందంతో కేరింతలు కొట్టారు. 3వ తెలంగాణ అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ కల్చరల్ ఫెస్టివల్‌లో భాగంగా శనివారం సికింద్రాబాద్‌లోని పెరేడ్‌గ్రౌండ్‌లో ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. పర్యాటక శాఖ, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నఈ ఫెస్టివల్‌ను శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, రాష్ట్ర పర్యాటక మంత్రి అజ్మీరా చందూలాల్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పతంగులు ఎగరవేసి సందడి చేశారు. ఈ వేడుకల్లో 12 దేశాలకు సంబంధించిన 40మంది కైట్ ప్లేయర్స్ వచ్చారు. స్వీట్ ఫెస్టివల్, మరియు కల్చరల్ ఫెస్టివల్‌లో భాగంగా 200పైగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. తెలంగాణ అన్ని వంటకాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచి వెయ్యి రకాల స్వీట్ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కాకినాడ కాజా, బందరు లడ్డు, గుజరాతీ, బెంగాళీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు తదితర ప్రాంతాల స్వీట్లను సందర్శకులకు రుచి చూపించనున్నారు. ఇక అంకాపూర్ చికెన్ మొదలుకొని హైదరాబాద్ బిర్యానీ వరకు అన్ని రకాల తెలంగాణ వంటకాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లు పల్లె వాతావరణాన్ని తలపిస్తున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల ఏర్పాట్లకు తీసిపోకుండా బల్దియా ఏర్పాట్లు చేసింది. రంగురంగులు, రకరకాల ఆకారాలతో వందకు పైగా పతంగుల స్టాళ్లు కళ్లు ఆకట్టుకుంటున్నాయి.

అలరించిన ఎన్‌సీసీ విద్యార్థుల కల్చరల్ ఈవెంట్..

‘‘రంగులది రంగు కైటు పతంగు..కీంచుకట్ దీల్ మారో నా మాంజా స్ట్రాంగు..అన్నా..అన్నా ప్లీజ్ అన్నా..కన్నా జర కట్ అన్న..సనల్ నా ఫ్రెండ్ అన్న.. చిలకల్‌గూడ స్టార్ అన్న.. పాటలతో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో రాష్ట్రంలోని ఆయాక్యాంపుల ఎన్‌సీసీ విద్యార్థులు మార్చ్ పాస్ట్ చేశారు. అనంతరం ప్రారంభవేదికపై క్రమశిక్షణతో జాతీయ భావం పెంపొందించే పాటలు పాడుతూ చిందులేశారు.

రానీ.. బిర్యానీ!



డిష్ ఆఫ్ ద ఇయర్-2017

హైదరాబాద్, జనవరి 13:

గత ఏడాది మనవాళ్లు అత్యధికంగా ఆరగించిన ఆహారం.. చికెన్ బిర్యానీనే! ఒకే ఒక్క కస్టమరు 2017 సంవత్సరంలో ఏకంగా 1,415 సార్లు చికెన్ బిర్యానీ ఆర్డర్ చేశారన్న స్విగ్గీ రిపోర్ట్ అత్యంత ఆసక్తి గొలుపుతోంది. అంటే సగటున రోజుకు సుమారు నాలుగు చికెన్ బిర్యానీలు ఆయన ఆర్డర్‌చేశారన్న మాట. ఏదైనా భారీ పార్టీ పెట్టుకున్నాడో.. ఏమోగానీ ఏడాది మొత్తంలో అతగాడి మొబైల్ నంబరు నుంచి 1415 చికెన్ బిర్యానీలకు ఆర్డర్ వెళ్లింది. ఒకవైపు సంక్రాంతికి కోడి పందేల జోరు ఊపందుకుంటుంటే మరోవైపు కోడి పులుసు లాంటి ఎన్నో వంటలు నోరూరిస్తున్నాయి. ఇంటికి ఎవరైనా వచ్చారన్నా.. స్పెషల్‌గా ఏమైనా తినాలన్నా.. అన్నింటికీ నాన్ వెజిటేరియన్స్ పాడే పాట చికెన్ బిర్యానీ.

విదేశీ వంటకాలంటే ఇష్టమే అయినా..

ఇక్కడ మల్టీ క్వజిన్ రెస్టారెంట్లకు ఏమాత్రం కరువు లేదు. ఇక భారతీయులకు విదేశీ వంటకాలంటే మరింత ఇష్టం. దీంతో చిన్న పట్టణాల్లో కూడా చైనీస్ ఫుడ్‌తో పాటు ఇటాలియన్, అమెరికన్ ఇంకా బోలెడు అరేబియన్ వంటకాల లాంటి లెక్కలేనన్ని వెరైటీలు లభిస్తున్నాయి. దినదినాభివృద్ధి చెందుతున్న హోటల్ పరిశ్రమలో సంప్రదాయ వంటలతో పాటు విదేశీ వంటలకు కూడా ప్రాధాన్యం ఇస్తూ, ఎప్పటికప్పుడు మెనూ మార్చేస్తున్నారు. ఏం చేసినా మెనూలోంచి చికెన్ బిర్యానీని మాత్రం తీసెయ్యలేకపోతున్నారంటే మనవారికి దానిపై ఉన్న మమకారం ఏపాటిదో అర్థమవుతుంది. దీంతో దేశీ ఫ్లేవర్లలో రారాజుగా నిలిచిన చికెన్ బిర్యానీ స్థానం పదిలంగా ఉండిపోయింది.

స్విగ్గీ ఆర్డర్స్ అవే

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ చేసిన సర్వేలో అత్యధికులు అత్యంత ప్రియంగా ఆర్డర్ చేసిన నాన్ వెజ్ వంటకంగా చికెన్ బిర్యానీ నిలిచింది. ముంబై, పుణె, ఢిల్లీ-ఎన్‌సీఆర్, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కోల్‌క[illegible]ల్లో స్విగ్గీ చేసిన సర్వేల్లో అత్యధికులు చికెన్ బిర్యానీనే లొట్టలేసుకుని లాగించారని తేలింది. ప్రపంచంలో ఎక్కడా దొరకనన్ని రుచులు, వెరైటీలు మన దేశంలోనే లభిస్తాయన్నది నిర్వివాద అంశం. అయినా అత్యధికులకు చికెన్ బిర్యానీనే ఫేవరెట్ డిష్‌గా ఉంది. మొత్తానికి ‘డిష్ ఆఫ్ ద ఇయర్ 2017’గా ప్రజలంతా బిర్యానీకి పట్టం కట్టడంలో ఆంతర్యం ఏమిటని ఫుడీలు సైతం జుట్టుపీక్కుంటున్నారు.


వంటల్లో రారాజు ఇదే

16వ శతాబ్దంలో దీన్ని మొఘల్స్ మనదేశంలోకి తీసుకురాగా, నేటికీ ఘుమఘుమల్లో రారాజుగా ఇది వెలుగుతోంది. మనదేశానికి వస్తున్న విదేశీయులు సైతం హైదరాబాదీ బిర్యానీ, లఖ్నవీ బిర్యానీ, దక్కన్ బిర్యానీ ఇలా వివిధ వెరైటీల బిర్యానీలను ఏరికోరి ఆస్వాదిస్తున్నారు.

అంతా చికెనే!

చికెన్ కర్రీ, చికెన్ ఫ్రై, చికెన్ సమోసా, చికెన్ పకోడా, చికెన్ పులావు, చికెన్ నూడుల్స్, చికెన్ బర్గర్, చికెన్ పాస్టా, తందూరీ చికెన్, చికెన్ రోస్ట్, చికెన్ దోశ, చికెన్ 65, చికెన్ కబాబ్స్, బొంగులో చికెన్, రోస్టెడ్ చికెన్, చికెన్ టిక్కా ఇలా ఒక్కటేమిటి అన్నింటిలోనూ చికెన్ ఉండాల్సిందే అన్నట్టు తయారైంది మన భారతీయుల పరిస్థితి. అందుకే రోజూ లెక్కలేనన్ని కోళ్ల తలలు తెగుతూనే ఉన్నాయి. ఇక ఇప్పుడు సంక్రాంతి పండుగ మూడు రోజులపాటు దేశంలోని అన్ని పల్లెలు, పట్టణాలు, నగరాల్లోనూ టన్నులకొద్దీ చికెన్ బిర్యానీని వడ్డి వార్చుతారు.







కృష్ణా జిల్లా నాగాయలంక పుష్కర ఘాట్‌లో సంక్రాంతి సందర్భంగా దివిసీమ సంప్రదాయ పడవ పోటీలు, రంగవల్లుల దృశ్యాలు..

40 మంది పిల్లలతో..
సముద్రంలో పడవ మునక

- ఐదుగురు విద్యార్థులు గల్లంతు
- 35 మందిని రక్షించిన గస్తీ నౌక
- దహను తీరం సమీపంలో ఘటన



పాల్ఘడ్(మహారాష్ట్ర), న్యూఢిల్లీ, జనవరి 13: స్కూలు విద్యార్థులతో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న పడవ ప్రమాదవశాత్తూ నీట మునిగింది. శనివారం ఉదయం మహారాష్ట్రలోని దహను తీరానికి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నీటిలో గల్లంతైన విద్యార్థులలో 35 మందిని గస్తీ దళాలు, స్థానిక మత్స్యకారులు రక్షించారు. మరో ఐదుగురు విద్యార్థుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం విషయం తెలిసి తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో సముద్ర తీరానికి చేరుకున్నారు. ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న కథనం ప్రకారం.. పడవలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించినట్లు తెలుస్తోంది. ఇక విద్యార్థులకు సరిపడా లైఫ్ జాకెట్లు పడవలో లేవని, చాలా మంది విద్యార్థులు వీటిని ధరించలేదని పలువురు పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన పడవలో సుమారు 40 మంది విద్యార్థులు ఉన్నారని సమాచారం. దహను తీరానికి సుమారు రెండు నాటికల్ మైళ్ల దూరంలో పడవ నీట మునిగింది. సమాచారం అందుకున్న తీర గస్తీ దళం వెంటనే స్పందించి, స్థానిక మత్స్యకారులతో కలిసి 35 మంది విద్యార్థులను క్షేమంగా ఒడ్డుకు చేర్చింది. మరో ఐదుగురు విద్యార్థుల జాడ తెలియడంలేదని, వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. డోర్నియర్ విమానం, డామన్ నుంచి వచ్చిన హెలికాప్టర్లు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.

ఓఎన్‌జీసీ హెలికాప్టర్ గల్లంతు

- ఏడుగురు సిబ్బందితో పయనం
- టేకాఫ్ తర్వాత పావుగంటకే..
- సముద్రంలో 5 మృతదేహాల గుర్తింపు
- మిగతా ఇద్దరి కోసం గాలింపు



ముంబై, జనవరి 13: ముంబై తీరంలో శనివారం ఉదయం ఓ హెలికాప్టర్ గల్లంతైంది. జుహూ నుంచి టేకాఫ్ తీసుకున్న పావుగంటకే హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయని అధికారులు తెలిపారు. ముంబై తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరంలో ఏటీసీతో హెలికాప్టర్ సంబంధాలు తెగిపోయాయి. చాపర్ కోసం అధికారులు చేపట్టిన గాలింపు చర్యలలో.. ఇందులో ప్రయాణించిన ఏడుగురిలో ఐదుగురి మృతదేహాలను కోస్ట్‌గార్డ్ సిబ్బంది గుర్తించారు. హెలికాప్టర్ ఏమైందనే విషయంలో అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అయితే, మృతదేహాలను గుర్తించడంతో హెలికాప్టర్ సముద్రంలో కూలిపోయిందని సందేహిస్తున్నారు. సముద్రంలో శకలాలను గుర్తించామని కోస్ట్‌గార్డ్ సిబ్బంది వెల్లడించినా.. అవి హెలికాప్టర్ శకలాలేనా అనే విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఈ క్రమంలో ప్రయాణికుల్లోని మిగతా వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు కోస్ట్‌గార్డ్ సిబ్బంది పేర్కొన్నారు. కాగా, ఓఎన్‌జీసీకి చెందిన పవన్ హన్స్ హెలికాప్టర్‌లో సంస్థకు చెందిన అయిదుగురు సిబ్బందితో పాటు ఇద్దరు పైలట్లు ఉన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన మృతదేహాలలో ఓఎన్‌జీసీకి చెందిన సీనియర్ అధికారి మృతదేహం ఉందని సమాచారం.



నలభై నిమిషాల ప్రయాణం..

ముంబైలోని జుహూ ప్రాంతం నుంచి శనివారం ఉదయం 10.20 గంటలకు హెలికాప్టర్ టేకాఫ్ తీసుకున్నది. ఓఎన్‌జీసీకి చెందిన ఉన్నతాధికారులను సంస్థకు చెందిన నార్త్ ఫీల్డ్‌కు బయలుదేరిం ది. సుమారు నలభై నిమిషాలలో ఈ హెలికాప్టర్ గమ్యం చేరుకోవాల్సింది. అయితే, టేకాఫ్ తీసుకున్న పది నిమిషాల తర్వాత ఈ హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయని ఏటీసీ అధికారులు వెల్లడించారు. చాపర్ ఆచూకీ లేకుండా పోవడంతో నౌకాదళానికి చెందిన ఫ్రిగేట్ ఐఎన్ఎస్ టెగ్‌ను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. నిఘా విమానం పీ8ఐ కూడా ఈ చర్యల్లో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. హెలికాప్టర్ ప్రమాదం విషయం తెలిసి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హుటాహుటిన ముంబై చేరుకున్నారు. రక్షణ మంత్రితో ఈ అంశాన్ని చర్చిస్తామని, నేవీ-కోస్టు గార్డులతో సహాయక, గాలింపు చర్యలను తీవ్రం చేయాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

ఐదుగురు రెజ్లర్ల మృతి

- ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన కారు..
- మహారాష్ట్రలోని సాంగ్లీలో దారుణం



ముంబై, జనవరి 13: మహారాష్ట్రలోని సాంగ్లి జిల్లాలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఐదుగురు రెజ్లర్లు సహా మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లాలోని ఆంధ్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెజ్లింగ్ పోటీకి వీరు హాజరయ్యారు. పోటీల అనంతరం జిల్లాలోని కుందల్‌కు తమ కారులో పయనమయ్యారు. కాడెగాం-సాంగ్లి రోడ్‌లో వీరు ప్రయాణిస్తున్న కారును రాంగ్‌రూట్‌లో వేగంగా వచ్చిన ఓ ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు రెజ్లర్లు, మరో వ్యక్తి అక్కడికక్కడే మరణించగా.. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కాగా, కారును ఢీ కొట్టిన ట్రాక్టర్ డ్రైవర్ స్వల్పగాయాలతో తప్పించుకుని, అక్కడి నుంచి పరారయ్యాడని పోలీసులు వెల్లడించారు. రాంగ్ రూట్‌లో వచ్చి ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌పై మోటార్ వెహికల్ యాక్ట్‌లోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని వివరించారు. పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.


ప్రయాణికులకు భోగి 'పొగ'

- చెన్నైలో విమానాలు, రైళ్లకు అంతరాయం
- పొగ, వెలుతురులేమి ప్రభావంతో ఆలస్యం



చెన్నై, జనవరి 13: తమిళులు పొంగల్ ముందు రోజు వచ్చే భోగిని ఘనంగా చేసుకుంటారు. తెల్లవారుజామునే లేచి ఇంట్లోని పాత వస్తువులతో ఆరుబయట చలిమంటలు వేసుకుని.. కొత్తదనానికి స్వాగత సూచికగా సంబరాలు చేసుకుంటారు. శనివారం తమిళనాట ఇదే తరహాలో భోగి జరుపుకొన్నారు. కాగా, ఈ సంబరాలు ప్రయాణికులకు కష్టాలు తెచ్చిపెట్టాయి. చెన్నైలో భోగి మంటల వల్ల దట్టమైన పొగ వ్యాపించడం, వెలుతురులేమి కారణంగా విమాన, రైళ్ల సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఇంటర్ సిటీ, అంతర్రాష్ట్ర రైళ్లు 30-40 నిమిషాలు ఆలస్యమైనట్లు రైల్వే అధికారులు తెలిపారు. తెల్లవారుజామున రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, 9 గంటల తర్వాత పరిస్థితి చక్కబడిందని ఇక తెల్లవారుజాము 4 గంటల ప్రాంతంలో 40 దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులలో కొన్నింటిని రద్దు చేయగా, మరికొన్ని 3-4 గంటలు ఆలస్యమైనట్టు అధికారులు చెప్పారు. కొన్ని విమానాలను ఇతర ప్రాంతాలకు మళ్లించారని, ఉదయం 9:30 గంటలకు సర్వీసులను పునరుద్ధరించామని తెలిపారు.

ఇకపై రెండు రంగుల్లో పాస్‌పోర్ట్



న్యూఢిల్లీ, జనవరి 13: విదేశాంగ శాఖ, స్త్రీ, శిశు సంక్షేమాభివృద్ధి శాఖకు చెందిన త్రిసభ్య కమిటీ సూచనల మేరకు ఇకపై పాస్‌పోర్టులోని ఆఖరు పేజీ ఖాళీగా ఉంటుంది. తమ పిల్లల పాస్‌పోర్టులో తండ్రి పేరు వద్దంటూ భర్తకు దూరంగా ఉంటున్న తల్లులు, పిల్లలను దత్తత చేసుకున్న వారి వినతుల మేరకు కమిటీ తీసుకున్న ఈ నిర్ణయానికి విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం పాస్‌పోర్టు వెనుకపేజీలో తల్లి, తండ్రి, భార్య, సంరక్షకుడు, చిరునామా, పాస్‌పోర్టు దారుడు ఇమిగ్రేషన్ చెక్ క్యాటగిరిలో ఉన్నాడా, లేదా వంటి వివరాలు ఉండేవి. దీంతో పాస్‌పోర్టును అడ్రస్ ప్రూఫ్‌గా కూడా ప్రజలు వినియోగించేవారు. కొత్తగా తీసుకున్న నిర్ణయం వల్ల పాస్‌పోర్టు వెనుక పేజీ ఖాళీగా ఉంటుంది. ఇమిగ్రెషన్ చెకింగ్ అవసరం ఉన్న వారికి ఆరెంజ్(నారింజ) రంగు అట్టతో కూడిన పాస్‌పోర్ట్ ఇస్తారు. ఇమిగ్రేషన్ చెక్ అవసరం లేని వారికి ఎప్పటి లాగే నీలం రంగు అట్టతో ఉన్న పాస్‌పోర్ట్‌లు ఇస్తారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న పాస్‌పోర్ట్‌లు ఎక్స్‌పైరీ తేదీ వరకు పని చేస్తాయి.

తల పగలకొట్టి, కట్టిపడేశారు..
ఐదు రోజుల తర్వాత బతికొచ్చిన యువకుడు

ఇండోర్, జనవరి 13: తను ప్రేమించిన అమ్మాయితో వేరే అబ్బాయి చనువుగా ఉండడాన్ని భరించలేకపోయాడు ఓ యువకుడు. స్నేహితులతో కలిసి తనకు అడ్డంగా ఉన్న వాడిని చంపేద్దామని అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా ఆ అబ్బాయిని కిడ్నాప్ చేసి తల పగలగొట్టి, కాళ్లు చేతులు కట్టేసి అడవిలో పడేశాడు. కిడ్నాప్ గురైన యువకుడు ఐదు రోజుల తర్వాత కొన ఊపిరితో పోలీసులకు దొరికాడు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ ఘటన జరిగింది. స్థానిక ఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆకాశ్ రత్నాకర్(24), వినయ్‌కుమార్(20), రోహిత్ పరేటా (23) అనే ముగ్గురు యువకులు కలిసి మృదుల్‌బల్లా అనే డిగ్రీ విద్యార్థిని ఈ నెల 7వ తేదీన పరదేశీపుర ప్రాంతంలో కిడ్నాప్ చేసి, పెద్మి గ్రామానికి సమీపంలో ఉన్న ఓ అడవిలోకి తీసుకెళ్లారు. ఓ రాయితో అతని తలపై కొట్టి, కాళ్లుచేతులు కట్టేసి అడవిలో వదిలేసి తిరిగి వచ్చారు. తమ కుమారుడు కనిపించడం లేదంటూ మృదుల్ బల్లా తండ్రి జనవరి 9వ తేదీన పోలీసులను ఆశ్రయించాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంభించి యువకుడి ఆచూకీ కనుగొన్నారు.

ఏకమవుతారు!

మొదటి పేజీ తరువాయి

వ్యతిరేకంగా శుక్రవారం నలుగురు సీనియర్ న్యాయమూర్తులు బహిరంగంగా ఆరోపణలు చేయడం తెలిసిందే. దీనిపై చీఫ్ జస్టిస్ ఆదివారం వారితో సమావేశం కానున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో శనివారం ఏజీ వేణుగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ- వారి మధ్య ఐక్యత తిరిగి నెలకొంటుందని ధీమాగా చెప్పారు. అసలు గురువారం నలుగురు జడ్జిలు విలేకరుల సమావేశం నిర్వహించే పరిస్థితిని నివారించే అవకాశం ఉన్నా ఆ ప్రయత్నం జరగలేదని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు జడ్జిల మధ్య సయోధ్యకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) ప్రయత్నిస్తున్నదని వార్తలు వచ్చాయి. పీఎంవో ముఖ్య కార్యదర్శి నృపేంద్ర మిశ్రా శనివారం సీజే నివాసానికి వెళ్లి రావడం గమనించిన మీదట విలేకరులు ఈ మేరకు భావించారు. అయితే, తాను వ్యక్తిగత పనిమీద సీజే నివాసానికి వెళ్లానని, ఆయనను కలుసుకోవడం వీలుపడలేదని నృపేంద్ర చెప్పడం గమనార్హం. కాగా, దీనిపై ప్రధాని మోదీ నోరు విప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. చీఫ్ జస్టిస్ వద్దకు ప్రత్యేక సందేశంతో దూతను పంపడంపై ప్రధాని వివరణ ఇవ్వాలని పార్టీ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా ట్విట్టర్‌లో మోదీని కోరారు.

సుప్రీం కోర్టులో పాలన వ్యవహారాలు సజావుగా సాగడం లేదని నలుగురు సీనియర్ జడ్జిలు జాస్తి చలమేశ్వర్, రంజన్ గొగోయ్, ఎం.బి.లోకూర్, కురియన్ జోసెఫ్ శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై తమ ఆందోళనను సీజేకి వివరించేందుకు తాము వెళ్లామని, అందుకు అవకాశం లభించని కారణంగానే బహిరంగ ప్రకటన చేస్తున్నామని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ జడ్జిల తిరుగుబాటుపై సీజే ఇంకా స్పందించలేదు. మరోవైపు ప్రభుత్వం కూడా ఇది న్యాయవ్యవస్థలో ఒక కుదుపు మాత్రమేనని, తన అంతర్గత సమస్యను ఆ వ్యవస్థే పరిష్కరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసింది. కేసుల కేటాయింపు ప్రక్రియలో పారదర్శకత లేదని, దీన్ని నిర్దేశించేది ప్రధాన న్యాయమూర్తే అయినా, జడ్జిలందరూ సమానమేగనుక వారిలో సీజే అగ్రగణ్యుడు మాత్రమేనని ఆ నలుగురూ స్పష్టం చేశారు. ఈ పరిణామంపై సుప్రీం కోర్టు బార్ కౌన్సిల్ ఆందోళన వ్యక్తం చేసింది. న్యాయమూర్తులందరూ పూర్తిస్థాయి కోర్టు సమావేశాన్ని నిర్వహించాల్సిందని, అటుపైన ప్రధాన న్యాయమూర్తి తమ ఆందోళనను పట్టించుకోని పక్షంలో రాష్ట్రపతి వద్దకు వెళ్తే బాగుండేదని పేర్కొంది.

వివాదానికి ఆజ్యం పోయొద్దు

సుప్రీం కోర్టు న్యాయమూర్తుల మధ్య వివాదానికి ఆజ్యం పోయొద్దని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి బీజేపీ సూచించింది. ఇది అత్యంత ప్రాధాన్యంగల అంశమని, దీనిపై సముచిత విచారణ... అవసరమైతే సుప్రీం కోర్టు సర్వోన్నత స్థాయిలో దర్యాప్తు చేయించాలని రాహుల్ వ్యాఖ్యానించారు. దీంతో న్యాయవ్యవస్థలో అంతర్గత అంశాన్ని రాజకీయం చేయొద్దని ఆయనకు బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా హితవు పలికారు. కాగా, కేంద్ర మంత్రులు కూడా సుప్రీం కోర్టు జడ్జిల తరహాలో తమ భయాలన్నీ వదిలిపెట్టి నిర్మొహమాటంగా మాట్లాడాలని బీజేపీ అసంతృప్త నేత యశ్వంత్ సిన్హా అన్నారు. ఇకనైనా ప్రజాస్వామ్యం మనుగడ కోసం వారు బహిరంగంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని సాక్షాత్తూ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు నలుగురు ఆరోపించడాన్ని తీవ్రంగా పరిగణించాలని ఆయన సూచించారు. ఎన్నడూ లేనివిధంగా పార్లమెంటు శీతాకాల సమావేశాలను కుదించడం కూడా ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందనడానికి సంకేతమేనని చెప్పారు.

న్యాయవ్యవస్థ బాగుకోసమే: జస్టిస్ కురియన్

సుప్రీంకోర్టు వ్యవహారాలకు సంబంధించి తాము లేవనెత్తిన అంశాలన్నీ పరిష్కారం కాగలవని విలేకరుల సమావేశంలో పాల్గొన్న జడ్జి చతుష్టయంలో ఒకరైన జస్టిస్ కురియన్ జోసెఫ్ చెప్పారు. శనివారం తన సొంత రాష్ట్రం కేరళలోని కొచ్చిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాము క్రమశిక్షణను ఉల్లంఘించలేదని, తమ బహిరంగ ప్రకటనవల్ల న్యాయవ్యవస్థలో ముంచుకొచ్చిన సంక్షోభం ఏమీ లేదని జస్టిస్ రంజన్ గొగోయ్ కూడా కోల్‌కతాలో విలేకరులతో అన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత ప్రోదిచేసేందుకే తాము అలా చేయాల్సి వచ్చిందని ఇద్దరు జడ్జిలూ వివరించారు.

సప్తసభ్య మధ్యవర్తిత్వ బృందం: బీసీఐ

సర్వోన్నత న్యాయస్థానం జడ్జిల మధ్య వివాద పరిష్కారం కోసం సప్తసభ్య (ఏడుగురితో) మధ్యవర్తిత్వ బృందం ఏర్పాటుకు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తెలిపింది. ఈ మేరకు శనివారం నిర్వహించిన సమావేశం అనంతరం బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా విలేకరులతో మాట్లాడారు. వీలైనంత త్వరగా ఈ వివాదం చల్లారాలన్నదే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని కొన్ని పార్టీలు రాజకీయం చేసేందుకు యత్నిస్తున్నాయని, ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని అన్ని పార్టీలకూ ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీఐ ఏర్పాటు చేసే సప్తసభ్య బృందం త్వరలో గౌరవనీయ న్యాయమూర్తులందర్నీ కలిసి మాట్లాడుతుందని ఆయన వెల్లడించారు. ఈ దిశగా సుమారు సగం మంది జడ్జిలు చర్చకు అంగీకరించారని వెల్లడించారు. అనంతరం నలుగురు అసంతృప్త జడ్జిలతో సప్తసభ్య బృందం మాట్లాడుతుందని తెలిపారు. చివరగా సీజేతో భేటీ అవుతుందని, ఆదివారం నుంచే ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని ప్రకటించారు.మరోవైపు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ (ఎస్సీబీఏ) కూడా శనివారం అత్యవసర సమావేశం నిర్వహించి రెండు ఏకగ్రీవ తీర్మానాలు చేసింది. ఈ మేరకు సుప్రీం కోర్టు తమ విశ్వసనీయతను పునరుద్ధరించాలని సూచించింది. చర్యవల్ల సుప్రీంకోర్టు పాలన వ్యవహారాల్లో మరింత పారదర్శకత వస్తుందని విశ్వాసం వెలి బుచ్చారు. ''న్యాయం కోసం గొంతెత్తామంతే! న్యూ ఢిల్లీలో నిన్నటి సంఘటనలో ఇంతకన్నా గొప్ప విష యం ఏమీ లేదు'' అని కుండబద్దలు కొట్టారు.

మనీలాండరింగ్ కేసు..
ఆంధ్రాబ్యాంక్ మాజీ డైరెక్టర్ అరెస్టు


- 5 వేల కోట్ల రుణ కుంభకోణంలో చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 13: మనీ లాండరింగ్ కేసులో ఆంధ్రాబ్యాంకు మాజీ డైరెక్టర్ అనూప్ ప్రకాశ్ గార్గ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసింది. గుజరాత్‌కు చెందిన సందేశరా ఫార్మా కంపెనీ రూ.5 వేల కోట్ల రూపాయల మేరకు బ్యాంక్ రుణం కోసం మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. శుక్రవారం రాత్రే గార్గ్‌ను అరెస్టు చేశారు. ఈ మనీల్యాండరింగ్ కేసులో ఇది రెండవ అరెస్టు. గత ఏడాది నవంబర్‌లో ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త గగన్ ధావన్‌ను కూడా అరెస్టు చేశారు. పీఎంఎల్ఏ యాక్టు కింద గార్గ్‌ను అరెస్టు చేశారు. ప్రత్యేక కోర్టు ముందు ఆయన్ను ప్రవేశపెట్టనున్నారు. సందేశరా గ్రూపు స్కామ్‌లో.. ఈడీ, సీబీఐలు గార్గ్‌ను నిందితునిగా చేర్చాయి. సీబీఐ ఎఫ్ఐఆర్‌ను పరిశీలించిన తర్వాత ఈ కేసులో ఈడీ చర్యకు పూనుకున్నది. సందేశరా గ్రూపు కేసులో 2011లో ఐటీశాఖ నిర్వహించిన దాడుల్లో కొన్ని డైరీలు దొరికాయి. అయితే ఆంధ్రా బ్యాంక్ డైరక్టర్ గార్గ్‌కు కూడా సుమారు రెండు కోట్ల ముడుపులు ముట్టినట్లు ఆ డైరీలో ఉన్నది. 2008 నుంచి 2009 మధ్య సందేశరా బ్రదర్స్ ఆ మొత్తాన్ని గార్గ్‌కు ఇచ్చినట్లు ఆ డైరీల్లో రాశారు. సందేశరా బ్రదర్స్‌కు చెందిన బినామీ కంపెనీల నుంచి డబ్బును డ్రా చేసి.. ఆంధ్రా బ్యాంక్ డైరక్టర్ గార్గ్‌కు ఇచ్చినట్లు ఆ విచారణలో తేలింది. అయితే సందేశరా సోదరుల నుంచి వచ్చిన కోట్లాది రూపాయలను వేర్వేరు కంపెనీల్లో గార్గ్ పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.

కార్తీ ఇల్లు, కార్యాలయాలపై
ఈడీ దాడులు

- చిదంబరం నివాసంలోనూ సోదా
- 16న విచారణకు రావాలని కార్తీకి పిలుపు
- ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో దర్యాప్తు

న్యూఢిల్లీ, జనవరి 13: కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం నివాసం, కార్యాలయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు దాడులు చేశారు. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో మనీలాండరింగ్ విచారణలో భాగంగా శనివారం ఢిల్లీలోని చిదంబరం నివాసం, చెన్నైలోని మరో 9 చోట్ల తనిఖీలు చేపట్టారు. చెన్నైలో కార్తీ నివాసం, ఆయన వ్యక్తిగత సహాయకుడు, చార్టర్డ్ ఎకౌంటెంట్ నివాసాలపై దాడులు చేశారు. కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ అధికారులు వెల్లడించారు. ఈ నెల 16న విచారణకు హాజరు కావాలని కార్తీకి సూచించారు. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ ఎఫ్‌డీఐ అనుమతి వ్యవహారంలో కార్తీపై ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. గత డిసెంబరు 1న కూడా ఇదే కేసులో ఈడీ అధికారులు కార్తీ బంధువు, ఇతరుల కార్యాలయాల్లో దాడులు చేశారు. 2006లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చిదంబరం హయాంలో ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ ఎఫ్‌డీఐ కేసుకు విదేశీ పెట్టుబడుల ప్రమోషన్ బోర్డు (ఎఫ్ఐపీబీ) ఆమోదం లభించింది. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగినట్టు ఈడీ అభియోగాలు నమోదు చేసింది. చిదంబరం కుమారుడు కార్తీ పాత్రపై విచారణ చేస్తోంది. 2013లో ఎఫ్‌డీఐ అనుమతి పొందిన ఓ బహుళజాతి కంపెనీకి అద్దెకు ఇచ్చిన గుర్గావ్‌లోని ఆస్తిని కార్తీ విక్రయించినట్టు ఈడీ అధికారులు వెల్లడించారు.



అంతా తమాషా వ్యవహారం: చిదంబరం

ఈడీ అధికారులు దాడులు చేయడంపై చిదంబరం స్పందిస్తూ.. అంతా తమాషా వ్యవహారంలా ఉందని పేర్కొన్నారు. తన ఇంట్లో అధికారులు సోదాలు చేసి ఏ ఆధారాలూ గుర్తించలేదని.. చికాగు, అపరాధభావంతో వెనుదిరిగారని చెప్పారు. సోదాలు అనంతరం చిదంబరం మీడియాతో మాట్లాడుతూ.. కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉందని పేర్కొన్నారు. ''చెన్నైలో అధికారులు మరోసారి తనిఖీలు చేశారు. తమాషా ఏంటంటే జోర్‌బాగ్‌లోని నా నివాసానికి కూడా వచ్చారు. నా ఇంట్లో కార్తీ కాపురం ఉంటున్నాడని అధికారులు చెప్పారు. ఈ ఇంట్లో నేను ఉంటున్నానని, కార్తీ చెన్నైలో ఉంటున్నాడని అధికారులకు చెప్పాను'' అని అన్నారు.

ట్రంప్ రాసలీలలు

- కప్పిపెట్టేందుకు 82.7లక్షలు!
- ఓ అడల్ట్ స్టార్‌కు నెలవారీ జీతం
- అమెరికాలో ప్రముఖ పత్రిక కథనం ఖండించిన నటి.. వైట్‌హౌస్

వాషింగ్టన్, జనవరి 13: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివాహేతర సంబంధాలపై మరోసారి ఆరోపణల కలకలం రేగింది. ట్రంప్ తనతో నడిపిన రాసలీలల విషయం బయట పెట్టకుండా ఉండేందుకు ఓ అడల్ట్ సినిమాల నటికి నెలకు రూ.82.7 లక్షలు జీతంగా ఇచ్చినట్లు ప్రముఖ పత్రిక ది వాల్ స్ట్రీట్ జనరల్ ప్రచురించింది. 2006 జూలైలో సెలబ్రిటీ గోల్ఫ్ టోర్నమెంట్ జరిగినప్పుడు ట్రంప్ నటి క్లిఫోర్ట్‌ను కలిశారని అందులో పేర్కొంది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు 2016లో ఆమెతో ట్రంప్ తరపున ఆయన లాయర్ మైకెల్ కొహెన్ ఒప్పందం కుదిర్చినట్లు వాల్ స్ట్రీట్ తెలిపింది. అయితే దీనిపై స్పందించిన లాయర్ మైకెల్... అవి అర్థంలేని ఆరోపణలని కొట్టిపారేశారు. పత్రికలు ఈ రకమైన అవాస్తవ కథనాలను ప్రచురించడం ఇదేమీ మొదటిసారి కాదన్నారు. కాగా, వైట్‌హౌస్ వర్గాలు ఈ కథనంపై స్పందించేందుకు తిరస్కరించాయి. గతంలోనే ఈ తరహా ఆరోపణలను ఖండించామని తెలిపాయి. అలాగే నటి క్లిఫోర్డ్ కూడా అధ్యక్షుడితో తనకు ఎటువంటి శారీరక సంబంధాలు లేవని వెల్లడించింది.


క్షమాపణ చెప్పాల్సిందే

- జాతి వ్యతిరేక వ్యాఖ్యలను సహించం
- మా ఖండాన్ని అగౌరవపరిస్తే ఊరుకోం
- ఐరాసలో ఆఫ్రికా రాయబారుల తీర్మానం



ఐక్యరాజ్యసమితి, జనవరి 13: హైతీ, ఇతర ఆఫ్రికన్ దేశాలు చెత్త దేశాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఆయా దేశాలు భగ్గుమన్నాయి. ట్రంప్ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశాయి. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలో ఆఫ్రికా దేశాల గ్రూప్ రాయబారులు శనివారం అత్యవ సరంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు అమెరికా తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ''కొద్ది రోజులుగా ఆఫ్రికా దేశాలు, అక్కడి ప్రజలపై అమెరికా యంత్రాంగం తీరు దారుణంగా ఉంటోంది. ఆఫ్రికా ఖండ గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తోంది. అక్కడి ప్రజల రంగు ఆధారంగా కించపరుస్తోంది. ఇది సహించరానిది'' అని ఆఫ్రికా దేశాల రాయబారులు పేర్కొన్నారు. హైతీతోపాటు ఆఫ్రికా దేశాల పట్ల ట్రంప్ చేసిన విద్వేషపూరిత, జాతి వ్యతిరేక, విదేశీ వ్యతిరేక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ట్రంప్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి నల్లజాతివారికి అండగా నిలిచిన అమెరికన్లకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

అధ్యక్షుడు ఫిట్!



ట్రంప్‌కు వైద్య పరీక్షలు..
ఆరోగ్యంగా ఉన్నారు: డాక్టర్ రోనీ

వాషింగ్టన్, జనవరి 13: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు నచ్చక ఆయన ఆరోగ్యంపై విమర్శలు చేస్తున్నవారికి సమాధానం లభించింది. ఆయన ఆరోగ్యం బేషుగ్గా ఉందని వైద్యులు తెలిపారు. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ మెడికల్ సెంటర్‌లో డాక్టర్ రోనీ జాక్సన్ నేతృత్వంలో కొన్ని గంటల పాటు ఈ పరీక్షలు జరిగాయి. బీపీ, కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్, గుండె స్పందన తదితర అన్ని రకాల పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం డాక్టర్ రోనీ జాక్సన్ మీడియాతో మాట్లాడారు. ట్రంప్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని చెప్పారు. ట్రంప్ ఆరోగ్య స్థితిపై పూర్తి నివేదికను జనవరి 16న మీడియాకు వెల్లడించనున్నట్లు తెలిపారు. జార్జి బుష్ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి డాక్టర్ జాక్సన్ అధ్యక్ష వైద్యపరీక్షల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సాధారణంగా ప్రతి అధ్యక్షుడికి ఏడాదికోసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తుంటారు.



చిరంజీవి విడుదల చేసిన 'జువ్వ' ఫస్ట్ లుక్

రంజిత్, పాలక్ లల్వానీ జంటగా 'దిక్కులు చూడకు రామయ్య' ఫేమ్ త్రికోటి పేట దర్శకత్వంలో రూపొంతోన్న చిత్రం 'జువ్వ'. ఎస్.వి.రమణ సమర్పణలో సొమ్మి ఫిలింస్ పై డా.భరత్ సోమి నిర్మిస్తోన్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు టీజర్‌ను చిరంజీవి శనివారం విడుదల చేశారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ ''జువ్వ' ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ విడుదల చేయడం హ్యాపీగా ఉంది. హీరో రంజిత్, ప్రొడ్యూసర్ భరత్ అన్నదమ్ములు. వీళ్ల నాన్నగారితో నాకు మంచి పరిచయం ఉంది. స్వతహాగా భరత్ డాక్టర్. సాధారణంగా యాక్టర్ కాబోయి డాక్టర్ అయ్యామనే మాటలు వింటుంటాం. కానీ, తమ్ముడి కోసం డాక్టర్ భరత్ ప్రొడ్యూసర్ అయ్యాడు. ఆ విధంగా అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా ఈ సినిమా నిలబడింది. టీజర్‌లో రంజిత్ డైనమిక్ గా, హుషారుగా కనిపించాడు. రాజమౌళి శిష్యుడు త్రికోటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను వీళ్లిద్దరి కోసం తప్పకుండా చూస్తాను'' అన్నారు. హీరో రంజిత్ మాట్లాడుతూ ''చిరంజీవిగారి నటన అంటే నాకెంతో ఇష్టం. హి ఈజ్ మై రోల్ మోడల్ అండ్ ఇన్‌స్పిరేషన్. ఆయనతో ఒక్క ఫోటో దిగితే చాలు అనుకునేవాడిని. ఈరోజు నేను హీరోగా పరిచయం అవుతున్న సినిమా టీజర్‌ను సార్ విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉంది'' అన్నారు. దర్శకుడు త్రికోటి మాట్లాడుతూ ''చిరంజీవిగారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉంది. ప్రేమకథతో రూపొందిన సినిమా ఇది. చిన్న చిన్న థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి'' అన్నారు. నిర్మాత భరత్ మాట్లాడుతూ ''ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ విడుదల చేసిన చిరంజీవిగారికి థాంక్స్. ఈ నెలాఖరున ఆడియో, ఫిబ్రవరిలో సినిమాని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం'' అన్నారు.

నేనూ దేవుడినే..

''రామాయణంలో రాముడికి, రావణాసురుడికి గొడవ. మహాభారతంలో పాండవులకు, కౌరవులకు మాత్రమే గొడవ. వాళ్ళు వాళ్ళు కొట్టుకుని ఎవరో ఒకరు చనిపోయుంటే బాగుండేది. కానీ వాళ్ళ మూలంగా జరిగిన యుద్ధంలో అటు ఇటు కొన్ని లక్షల మంది సైనికులు చనిపోయారు. పురాణాల్లో వాళ్ళు చేసింది తప్పయితే, ఇక్కడ నేను చేసింది కూడా తప్పే.. అక్కడ వాళ్ళు దేవుళ్లయితే ఇక్కడ నేను దేవుడినే. అర్థం చేసుకుంటారో అపార్థం చేసుకుంటారో.. ఛాయస్ ఇస్ యువర్స్' అని అంటున్నారు మోహన్ బాబు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తూ నిర్మించిన 'గాయత్రి'. మదన్ రామిగాని దర్శకుడు. ఫిబ్రవరి 9న సినిమా విడుదలవుతుంది. ఈ చిత్రంలో మంచు విష్ణు, శ్రియ కూడా నటిస్తున్నారు.



• మోహన్ బాబు

'రంగుల రాట్నం' చిత్రాన్ని అందరూ ఎంజాయ్ చేస్తారు

– అక్కినేని నాగార్జున

రాజ్‌తరుణ్, చిత్ర శుక్లా శ్రీరంజని దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న చిత్రం 'రంగులరాట్నం'. ఈ చిత్రం జనవరి 14న విడుదలెంది. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ''నేను సినిమా చూశాను. చాలా బావుంటుంది. యదార్థ ఘటనల ఆధారంగా రూపొందించిన సినిమా ఇది. తల్లీకొడుకుల మధ్య ఎమోషన్స్, ఒక కుర్రాడికి, అతనికి కాబోయే భార్యకు మధ్య వచ్చే సన్నివేశాలను చూస్తుంటే నా కళ్ల ముందే పాత్రలన్నీ కదులుతున్నట్టు అనిపించింది. కుటుంబ సమేతంగా చూసి ఎంజాయ్ చెయ్యదగ్గ సినిమా ఇది. శ్రీరంజనికి ఇది మొదటి సినిమా అయినా అనుభవం ఉన్న డైరక్టర్‌లా డీల్ చేసింది'' అన్నారు.

దర్శకురాలు శ్రీరంజని మాట్లాడుతూ ''నన్ను, నా కథని నమ్మి ఈ చిత్రం చేసే అవకాశం ఇచ్చిన నాగార్జునగారికి కృతజ్ఞతలు. అన్నపూర్ణ స్టూడియోస్ వంటి పెద్ద బేనర్ ద్వారా డైరెక్టర్‌గా పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది'' అన్నారు. హీరో రాజ్‌తరుణ్ మాట్లాడుతూ ''అన్నపూర్ణ స్టూడియోస్‌లో 'ఉయ్యాలా జంపాలా' తర్వాత మళ్లీ ఈ సినిమా చేయడం చాలా సంతోషంగా వుంది. ఈ సినిమా షూటింగ్ చేసేటప్పుడే చాలా ఎంజాయ్ చేశాను. ఇప్పుడు సినిమా చూశాక చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను'' అన్నారు. హీరోయిన్ చిత్ర శుక్లా మాట్లాడుతూ ''మా ఫ్యామిలీ మెంబర్స్, నా ఫ్రెండ్స్ చాలామంది నాగార్జునగారికి అభిమానులం. అలాంటి ఆయన నిర్మించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించే ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ అవకాశాన్ని ఇచ్చిన నాగార్జునగారికి, సుప్రియగారికి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ప్రసాద్‌కి నా థాంక్స్'' అన్నారు.





మహేశ్ ఫస్ట్ లుక్ సంక్రాంతికి?

మహేశ్, కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన 'శ్రీమంతుడు' ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే. మళ్ళీ వీరిద్దరూ కలిసి చేస్తున్న సినిమాకి 'భరత్ అనే నేను' టైటిల్ అనుకుంటున్నట్లు తెలిసింది. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 'శ్రీమంతుడు' తర్వాత మహేశ్, కొరటాల కాంబినేషన్‌లో వస్తోన్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాకి సంబంధించిన విశేషాలు తెలుసుకోవాలని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను సంక్రాంతి సందర్భంగా జనవరి 15న విడుదల చేయాలన్న ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డి.వి.వి.దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కైరా అద్వాని హీరోయిన్‌గా నటిస్తుండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



• కాజల్ అగర్వాల్

జోరుగా హుషారుగా..

తెలుగులో అందరు టాప్ హీరోలతో కలిసి నటించిన కాజల్ అగర్వాల్ ఆమధ్య ఒక్కసారిగా ఖాళీ అయిపోయింది. దీంతో కాజల్ కెరీర్ ముగిసిందని అందరూ భావించారు. ఇప్పుడు ఆమె కెరీర్ గ్రాఫ్ మెల్లగా పుంజుకుంటోంది. సీనియర్ హీరోల సరసనే కాదు యంగ్ హీరోలతో కూడా జత కడుతోంది. ప్రస్తుతం నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న ఎం.ఎల్.ఎ.(మంచి లక్షణాలున్న అబ్బాయి) చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. సుధీర్‌వర్మ దర్శకత్వంలో శర్వానంద్ హీరోగా నటిస్తున్న చిత్రంలో కూడా కాజల్‌ను హీరోయిన్‌గా ఓకే చేయబోతున్నారని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఈ సినిమాతోపాటు వెంకటేష్ హీరోగా తేజ దర్శకత్వంలో రూపొందే చిత్రంలోనూ కాజల్ హీరోయిన్‌గా ఓకే అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానా హీరోగా తేజ దర్శకత్వంలో రూపొందిన 'నేనే రాజు నేనే మంత్రి' చిత్రంలో కాజల్ నటించిన విషయం తెలిసిందే. వీటితోపాటు కొన్ని తమిళ సినిమాల్లో కూడా హీరోయిన్‌గా ఎంపికైందీ భామ. దీన్నిబట్టి కాజల్ కెరీర్ జోరుగా హుషారుగా ముందుకెళ్తోందని అర్థమవుతోంది.

బాలకృష్ణ.. రజనీకాంత్‌లా మాస్ హీరో

- కె.ఎస్.రవికుమార్



'నేను చెప్పే కథ ఆడియెన్స్‌కు నచ్చాలంటే ముందు నేను ఆడియెన్‌లా ఫీలై..అది నాకు నచ్చిందా లేదా? అని ఆలోచిస్తాను. ముందు ఆడియెన్‌గా నాకు నచ్చితేనే.. సన్నివేశాలను డెవలప్ చేసుకుంటూ ముందుకెళతాను. లేకుంటే లేద'ని అన్నారు డైరెక్టర్ కె.ఎస్.రవికుమార్. ఈయన దర్శకత్వంలో జనవరి 12న విడుదలైన చిత్రం 'జై సింహ'. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించారు. సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని సి.కల్యాణ్ నిర్మించారు. నయనతార, నటాషా దోషి, హరిప్రియ హీరోయిన్స్. సినిమా గురించి కె.ఎస్.రవికుమార్ మాట్లాడుతూ ''నేను తెలుగులో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, డా.రాజశేఖర్ వంటి హీరోలతో సినిమాలు చేశాను. అయితే తెలుగులో వరుస సినిమాలు చేయడానికి నాకు సమయం దొరకడం లేదు. తమిళంలోనే దర్శకుడిగా నేను బిజీగా ఉన్నాను. వీలున్నప్పుడల్లా తెలుగులో సినిమాలు చేస్తున్నాను. బాలకృష్ణగారితో సినిమా చేయాలని 8 ఏళ్ల క్రితం అనుకున్నాను. అయితే అప్పుడు కథ సరిగా కుదరకపోవడంతో సినిమా చేయడానికి వీలుకాలేదు. ఇప్పుడు మంచి కథ కుదరడంతో 'జై సింహ' సినిమా చేశాం. బాలకృష్ణగారి కోసం ఐదారు కథలు తయారు చేశాను. రత్నంగారు నా కథలు వినడానికి చెన్నై వచ్చారు. అదే సమయంలో నిర్మాత కళ్యాణ్‌గారు నాకు ఫోన్ చేసి 'రత్నంగారి దగ్గర ఓ లైన్ ఉంది విని మీ అభిప్రాయం చెప్పండి' అన్నారు. రత్నంగారు పది నిమిషాలు మాత్రమే కథ చెప్పారు. అందులో బాలకృష్ణ క్యారెక్టర్, ఎమోషన్స్‌ను, సెకండాఫ్ ఎలా ఉండబోతుంది. ఇలా విషయాలను చెప్పడంతో సినిమా కథ నచ్చింది. తర్వాత నేను, రత్నంగారు, టీమ్ అంతా కలిసి ఆ స్టోరీని డెవలప్ చేశాం. బాలయ్య రజనీ కాంత్‌లా మాస్ హీరో. కమల్‌హాసన్‌లా క్లాస్ కాదు. అందుకనే ఆయన బాడీ లాంగ్వేజ్‌కి తగినట్లుగా సీన్స్‌ను డెవలప్ చేశాను. సినిమాలో ఎమోషన్స్ ఆడియెన్‌కు బాగా కనెక్ట్ అవుతున్నాయి'' అన్నారు.



క్రైమ్ నేపథ్యంలో..


గతేడాది విడుదలైన 'మళ్ళీ రావా'తో సక్సెస్ అందుకున్నారు హీరో సుమంత్. ఈ సినిమా విజయం ఇచ్చిన ఉత్సాహంతో తన తదుపరి చిత్రం షూటింగ్‌తో ఫుల్ బిజీగా మారిపోయారు. క్రైవమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సినిమా రూపొందుతుంది. ఇప్పటికే సగం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. వైజాగ్ షెడ్యూల్‌తో ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుందని చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సినిమాలో నైట్ షిఫ్ట్ ఉద్యోగం చేసే ఫొటో జర్నలిస్ట్‌గా ఓ డిఫరెంట్ పాత్రను పోషిస్తున్నారు సుమంత్. కాగా, ఈ సినిమాని వేసవి కానుకగా ఏప్రిల్ నెలలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు నిర్మాతలు. అనిల్ కుమార్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు.



• సుమంత్

విభిన్న పాత్రలో శ్రియ

17 ఏళ్ళుగా టాలీవుడ్‌లో దాదాపు అందరు హీరోల సరసన హీరోయిన్‌గా నటించి మంచి పేరు తెచ్చుకున్న శ్రియాశరన్ సినిమాల విషయంలో సెలెక్టివ్‌గా ఉంటున్నారు. హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. అలాగే విభిటన్నంగా ఉండే పాత్రలు చేయడానికి ఇష్టపడుతున్నారు. తాజాగా ఓ సినిమా చేయడానికి ఓకే చెప్పారు. ఇందులో శ్రియ క్యారెక్టర్ కీలకంగా ఉంటుందని తెలిసింది. మహిళా దర్శకురాలు సుజన దర్శకత్వంలో రూపొందే సినిమాలో శ్రీయా ఓ కొత్త తరహా పాత్ర పోషించనుంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జ్ఞానశేఖర్ ఈ సినిమాతో నిర్మాతగా మారుతున్నారు. ఈ చిత్రానికి మేస్ట్రో ఇళయరాజా సంగీతం అందిస్తారు. సాయిమాధవ్ బుర్రా మాటలు రాస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చిలో ఈ సినిమా ప్రారంభమవుతుందని తెలుస్తోంది.



సూర్యకాంతంగా నిహారిక



మెగా కుటుంబం నుండి ఇప్పటి వరకు హీరోలే ఎక్కువ మంది ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. అయితే 'ఒక మనసు' సినిమాతో తెరంగేట్రం చేసింది నిహారిక. ఈమె తన తదుపరి చిత్రం కోసం కొంత గ్యాప్ తీసుకున్నారు. ప్రస్తుతం తెలుగు, తమిళ సినిమాలతో బిజీగా ఉన్నారు. తెలుగులో సుమంత్ అశ్విన్‌కి జోడీగా 'హ్యాపీ వెడ్డింగ్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన డబ్బింగ్ పనులు జరుగుతున్నాయని సమాచారమ్. అలాగే నిహారిక. తమిళంలో 'ఒరు నాల్ల నాల్ పాతు సొల్రెన్' అనే సినిమాలో నటిస్తున్నారు. ఇదిలా ఉంటే...తాజాగా ఈమె 'సూర్యకాంతం' అనే మరో సినిమాలో నటించేందుకు అంగీకరించారని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రణీత్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారని సమాచారం. గతంలో వీరి కాంబినేషన్‌లో 'ముద్దపప్పు ఆవకాయ్' అనే వెబ్ సిరీస్ వచ్చింది. అదిత్ అరుణ్, కాళిదాస్ ఈ సినిమాలో కథానాయకులుగా నటించనున్నారని టాక్.

చనిపోయినా జనం మదిలో ఉండాలి

- ప్రతి ఒక్కరూ పది మందికి సాయపడాలి
- ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



నెల్లూరు (కార్పొరేషన్), జనవరి 13 (మనం న్యూస్ బ్యూరో): కులం కంటే గుణం గొప్పదని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో కులం, మతానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమన్నారు. మంచి చేస్తే కుల మతాలతో సంబంధం లేకుండా గుర్తు పెట్టుకుండారని, చనిపోయినా జనం మదిలో పదిలంగా ఉంచుకుంటారని చెప్పారు. శనివారం ఉదయం నెల్లూరు జిల్లా వెంకటాలచంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పుట్టిన ఊరు.. చదువుకొన్న బడి, తల్లిదండ్రులను మరిచిపోకూడదన్నారు. దేశభక్తిని పెంచుకోవాలని చెప్పారు. ప్రకృతిని మనం రక్షిస్తే.. అది మనల్ని కాపాడుతుందని, ఈ సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కష్టపడి ఉన్నతస్థానానికి చేరుకోవాలని, తోటి వారికి సాయపడాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ పదిమందికి సాయపడాలని, మంచి పనులు చేయడం ద్వారా జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని చెప్పారు.

అలీబాబాతో త్వరలో ఒప్పందం!

- ఈ-కామర్స్‌లో వేల మందికి ఉపాధి
- కంపెనీ ప్రతినిధులతో మంత్రులు లోకేశ్, అఖిలప్రియ భేటీ



హైదరాబాద్, జనవరి 13: ఈ-కామర్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో వేలాది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అలీబాబా డాట్ కామ్ కంపెనీ సహకారంతో ఏపీలో నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి కల్పించేందుకు త్వరలో ఒక ఒప్పందం చేసుకోబోతోంది. ఈ మేరకు అలీబాబా కంపెనీ ప్రతినిధులతో ఐటీ మంత్రి నారా లోకేశ్, పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ శనివారం ఉదయం హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. అలీబాబా కంపెనీ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ వండర్ ఛాన్, టీడీఐ గ్లోబల్ హెడ్ సంజయ్ శర్మలతో వారు చర్చించారు. అనంతరం మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ.. పది రోజుల్లో విజయవాడలో అలీబాబా కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. ఏపీలో నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు ఇది సదవకాశమని లోకేశ్ పేర్కొన్నారు. ఈ కంపెనీ ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు టెక్నికల్, ఈ-కామర్స్, మార్కెటింగ్‌లో శిక్షణ అందించి, ఉపాధి కల్పిస్తామని చెప్పారు.

సముద్రం చూసినంత సంతోషం

కృష్ణా జలాలతో సీమ చెరువులు నింపాం

- ప్రజలకు సస్యశ్యామల రాష్ట్రం అందిస్తాను
- తెలుగువారు సుఖసంతోషాలతో ఉండాలి
- చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు



అమరావతి, జనవరి 13 (మనం ప్రతినిధి): రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా చేస్తామని మూడేళ్ల క్రితం చెప్పిన మాటల్ని నిజం చేస్తున్నామని, కృష్ణా జలాలతో రాయలసీమలో చెరువులను నింపామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అనంతపురం జిల్లాలో నిండిన చెరువులను చూస్తే సముద్రాన్ని చూసినంత సంతోషంగా ఉందని అభివర్ణించారు. పట్టిసీమ పథకం విజయస్ఫూర్తితో కృష్ణా-గోదావరి-పెన్నా నదుల అనుసంధానం చేస్తామని, మహాసంగమాన్ని సృష్టించి ప్రజలకు సస్యశ్యామల రాష్ట్రాన్ని అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెలుగు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, తెలుగు లోగిళ్లలో ఏడాదంతా ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలతో పాటు దేశ విదేశాలలోని తెలుగువారికి ఆయన భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పేదవాళ్లు కూడా సంతోషంగా పెద్దపండుగ చేసుకోవాలన్న ఉద్దేశంతో 'చంద్రన్న సంక్రాంతి కానుక'ను పంపిణీ చేశామన్నారు. సంక్రాంతి ప్రధానంగా రైతుల పండుగ అని, పంట ఇంటికి చేరిన సందర్భంలో ప్రకృతికి కర్షకులు నివేదించే కృతజ్ఞత పండుగ అని చంద్రబాబు అభివర్ణించారు. జీవన సమరంలో ఎక్కడో దూరాన ఉంటూ పెద్ద పండుగ సందర్భంలో జన్మభూమికి తరలివస్తారని, మన కుటుంబ వ్యవస్థ గొప్పదని చంద్రబాబు పేర్కొన్నారు. సూర్యుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయణంలోకి ప్రవేశించే పుణ్యకాలమని వెల్లడించారు. సాగు వ్యయాన్ని తగ్గించడం, ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహించడం, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ కోటి ఎకరాలలో ఉద్యాన పంటలు పండించడం తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇంటికి చేరిన ధాన్యరాసులతో తెలుగు లోగిళ్లు కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా 3 ఏళ్లలో కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాలలో రూ.18 వేల కోట్ల విలువైన పంటి ఇంటికి చేరిందని తెలిపారు. ఇటీవల ముగిసిన ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసిన ప్రజానీకానికి, అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయంలో వృద్ధిరేటు జాతీయస్థాయిలో 2.5% ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 20.6% నమోదు కావడం విశేషమని అన్నారు. అది రాష్ట్రంలో నిరుడు 30% కాగా, ఈ ఏడాది 12.5% వర్షపాతం తక్కువగా ఉన్నా ఇలాంటి ఫలితాలు సాధించడం మరింత ఉత్తేజాన్ని అందిస్తోందని తెలిపారు. వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 45% వృద్ధిరేటుతో ఆంధ్రప్రదేశ్ ఆక్వాహబ్‌గా నిలవడం రాష్ట్రానికి గర్వకారణమని చంద్రబాబు అన్నారు. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వనన్ని అరకోటి సామాజిక భద్రత పెన్షన్లు ఇస్తున్నామని, రైతు సంక్షేమానికి నిబద్ధతతో పని చేస్తూ దశలవారీగా రూ.24 వేల కోట్ల రుణమాఫీ చేశామని వివరించారు.

సంకాంత్రికి చంద్రగిరిలో బాబు, జగన్

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాకా చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో ఈసారి సంక్రాంతి పండుగకు ఆయనతో పాటు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉండటం విశేషం. భోగి రోజు జగన్ పాదయాత్ర చంద్రగిరి ప్రాంతంలో చంద్రబాబు సొంతూరు నారావారి పల్లెకు కాస్త దూరంలో సాగనుంది. రాత్రికి జగన్ అక్కడే బస చేస్తారు. ఇక చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలసి సొంతూరులో సంక్రాంతి పండుగ చేసుకోనున్నారు.



చంద్రగిరికి బాబు శఠగోపం

- సొంతగడ్డను విస్మరించిన సీఎం
- 70 శాతం గ్రామాలకు తాగునీటి సమస్య
- అధ్వాన స్థితిలో ఆయన చదివిన బడి
- వందపడకల ఆస్పత్రి హామీ సంగతేంటి?
- ప్రజాసంకల్పయాత్రలో వైఎస్ జగన్ ధ్వజం

చిత్తూరు, జనవరి 13: సీఎం చంద్రబాబు తన సొంత గడ్డను విస్మరించారని, ఆయన పుట్టి పెరిగిన చంద్రగిరి నియోజకవర్గానికి శఠగోపం పెట్టారని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని రామచంద్రాపురంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబు సొంత ఊరు నారావారిపల్లె చంద్రగిరి నియోజకవర్గంలోనే ఉందని, ఆ గ్రామానికి ఆయన చేసిందేమీ లేదని అన్నారు. ఆయన పుట్టిన ఊరిని పట్టించుకోలేదని, చిన్నప్పుడు చదువుకున్న బడి పరిస్థితి అధ్వానంగా ఉందని, దానిని ఆయన గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో 70 శాతం గ్రామాల్లో తాగునీరు లేదని అన్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏంచేశారని ప్రశ్నించారు. దాదాపుగా నాలుగేళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మరో ఏడాదిలో ఎన్నికలు జరుగబోతున్నాయని చంద్రబాబు ఊదరగొడుతున్నారని, ఈ పాలన చూసిన ప్రజలంతా ఓట్లు వేసేముందు గుండెల మీద చేతులు వేసుకుని ఆలోచించాలని చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఏటా ఏనుగులు వచ్చి పంటలను ధ్వంసం చేస్తున్నాయని, దీనిని నిరోధించే ప్రయత్నం చేయకపోగా.. రైతులకు నష్టపరిహారం కూడా ఇవ్వని ప్రభుత్వమిదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాలో మామిడి పంటకు ప్రైవేట్ వ్యాపారులు ఒక్కటై రేటు తగ్గిస్తున్నారని, రైతుల నుంచి తక్కువ రేటుకు కొని, వాళ్లు మాత్రం రేట్లు ఆకాశానికి చేరుస్తున్నారని అన్నారు.



ఎంపీటీసీ ఎన్నికల్లో 'కారు' కేక!

- 16 స్థానాలకు ఎన్నికలు..
- టీఆర్ఎస్ ఖాతాలో 11 స్థానాలు
- కాంగ్రెస్, బీజేపీకి చెరి రెండు

హైదరాబాద్, జనవరి 13 (మనం ప్రతినిధి): రాష్ట్రంలో పలు జిల్లాల్లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ 11 స్థానాలు గెలుచుకుంది. మొత్తం 16 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్, బీజేపీ చెరో రెండు స్థానాల్లో విజయం సాధించాయి. మహబూబ్ నగర్ జిలా మక్తల్ మండలం లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి లింగమ్మ 451 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలని జన్వాడ ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి మల్లేశ్ గౌడ్ 561 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి నాగేందర్‌పై గెలిచారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కిష్టాపురం, నిడమనూరు మండలం ఎర్రబెల్లి ఎంపీటీసీ స్థానాల్లో అధికార టీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. కిష్టాపురంలో టీఆర్ఎస్ అభ్యర్థి కదెరె లింగయ్య 508 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు. ఎర్రబెల్లి స్థఙూనంలో టీఆర్ఎస్ అభ్యర్థి మన్నెం వెంకన్న యాదవ్ 563 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మండలంలని కమ్మనూర్ ఎంపీటీసీ స్థానంలో టీఆర్ఎస్ అభ్యర్థి గోవిందమ్మ 382 ఓట్లతో విజయం సాధించారు.కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా కౌటల మండలం ఎంపీటీసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పసునూరి స్వప్న 450 ఓట్లతో గెలిచారు. మనపర్తి జిల్లా గపాల్ దిన్నె ఎంపీటీసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. భద్రాచలంలో ఏడవ ఎంపీటీసీకి న్నికల్లో సీపీఎం అభ్యర్థిపై టీఆర్ఎస్ అభ్యర్థి 74 ఓట్ల తేడాతో విజయం సాధించించారు. ఖమ్మం జిల్లా జక్కేపల్లి ఎంపీటీసీ స్థానంలోనూ టీఆర్ఎస్ అభ్యర్థి సీపీఎం అభ్యర్థి స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్ రెండు స్థానాల్లో విజయం సాధించింది. కామారెడ్డి జిల్లా మదునూరులో, కరీంనగర్ జిల్లా గంగాధరలో బీజేపీ విజయం సాధించింది.

జూబ్లీహిల్స్‌లో రోడ్డు ప్రమాదం

- అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న కారు
- ఒకరి మృతి.. నలుగురికి గాయాలు

హైదరాబాద్, జనవరి 13: హైదరాబాద్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్ సమీపంలో శుక్రవారం ఓ కారు అత్యంత వేగంగా డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అతి వేగంగా నడపటంతోనే ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నారు. మణికొండలో జరిగిన ఓ పార్టీలో పాల్గొని తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నారు.

భారీగా సీఐల బదిలీ..

హైదరాబాద్ సిటీ, జనవరి 13(మనం న్యూస్): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల (సీఐ)ల బదిలీ జరిగింది. శనివారం హైదరాబాద్ నగర కొత్వాల్ వి.శ్రీనివాసరావు 55సీఐలను నగరంలో వివిధ సర్కిళ్లకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని సీపీ తెలిపారు.

గడువులోగా రహదారులు పూర్తి

- రాజధానిలో లక్ష్మీపార్థసారథి పరిశీలన



గుంటూరు, జనవరి 13 (మనం న్యూస్ బ్యూరో): రాజధాని అమరావతిలో రహదారుల నిర్మాణాలను గడువులోగా పూర్తిచేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సీఎండీ లక్ష్మీ పార్థసారథి ఆదేశించారు. కాంట్రాక్టు సంస్థలు పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు. ప్యాకేజీ 13లో జరుగుతున్న పనులను శనివారం ఆమె పరిశీలించారు. కృష్ణాయపాలెం నుంచి నెక్కల్లు వరకు 14 కి.మీల మేర జరుగుతున్న ఈ-8 రహదారి నిర్మాణం పనులు మందకొడిగా సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. జు కృష్ణా కరకట్ట నుంచి నిడమర్రు వరకు ఎన్-10, తాళ్లాయపాలెం నుంచి నిడమర్రు వరకు ఎన్-8 రహదారి, వాటి మధ్యలో ప్రధాన వంతెనల నిర్మాణాలకు కలుగుతున్న అంతరాయాన్ని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరిలోగా రహదారుల నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్మీ పార్థసారథి ఆదేశించారు.

సంక్రాంతి ప్రధాన పండుగ

సొంతూరు వేడుకల్లో ఎన్నికల అధికారి రమేశ్




గుంటూరు, జనవరి 13 (మనం న్యూస్ బ్యూరో): తెలుగు వారి పండుగల్లో సంక్రాంతి ప్రధానమైనదని రాష్ట్ర ఎన్నికల అధికారి రమేశ్ కుమార్ అన్నారు. శనివారం గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలోని కొత్త రఘురామయ్య స్మారక డిగ్రీ కళాశాల ఆవరణలో దోస్త్ సంస్థ ఏర్పాటు చేసిన సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేశ్ కుమార్ మాట్లాడుతూ.. స్వగ్రామమైన దుగ్గిరాలలో స్థానికులు, చిన్ననాటి స్నేహితులతో సంక్రాంతి వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంక్రాంతి వేడుకలు గ్రామీణ వాతావరణంతో పాటు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. మహిళలు వేసిన ముగ్గులను, చిన్నారుల కరాటే పోటీలను, కోలాట ప్రదర్శనను తిలకించారు.

దివ్యాంగులను రైలు ఎక్కించే ర్యాంపు!

- దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక సదుపాయం

విజయవాడ, జనవరి 13 (మనం న్యూస్ బ్యూరో): దివ్యాంగుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తోంది. వీల్‌చైర్‌తో స్టేషన్ ప్లాట్‌ఫాం వరకు వచ్చిన వారు సులభంగా రైలులోకి ఎక్కేందుకు వీలుగా 'పోర్టబుల్ ర్యాంపు'ను ఏర్పాటు చేయబోతోంది. దీనిని ప్రయోగాత్మకంగా గుంటూరు డివిజన్‌లో అందుబాటులోకి తీసుకువస్తోంది. సుమారు 250 కిలోల బరువును తట్టుకునేలా దీన్ని రూపొందించారు. బోగీకి అప్పటికప్పుడు అమర్చి రిజర్వేషన్ ఉన్న దివ్యాంగులను రైల్వే సిబ్బంది వీల్‌చైర్‌లో నేరుగా వారి బెర్తు వరకు తీసుకుని వెళ్తారని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఉమాశంకర్ కుమార్ తెలిపారు. జనవరి 18 నుంచి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తున్నామని, మొదటగా గుంటూరు నుంచి వికారాబాద్ వెళ్లే పల్నాడు ఎక్స్‌ప్రెస్‌తో దీన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు.





వలవల... విలవిల

- వంశధార కోసం బతుకు ధారబోశారు
- సొంతూరు మాయం.. అందని సాయం
- వలసెల్లి పోయారు... కన్నీరై కరిగారు
- సంక్రాంతి పండుగకు సంకటాల పీడ
- నిలువ నీడాలేదు... కట్టుబట్టలూ లేవు

(శ్రీకాకుళం, మనం న్యూస్‌బ్యూరో): వంశధార ప్రాజెక్టు... శ్రీకాకుళం వరదాయని... ఇది పూర్తయితే ఏటా రెండు పంటలు పండుతూ జిల్లా సస్యశ్యామలం అవుతుంది. శివారుకూ నీరందుతుంది. దీనివెనుక నిర్వాసితుల త్యాగం మరువలేనిది. ఇల్లూవాకిళ్లు వదిలి పిల్లాపాపలతో కట్టుబట్టలతో వారు సొంతూళ్లను ఖాళీ చేయాల్సి వచ్చింది. కనీసం సంక్రాంతి వరకూ ఉండనివ్వాలన్న వారి వేడుకోలు బుట్టదాఖలైంది. ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో ఏడాదైనా పడుతుంది... కానీ, అధికారగణం ఎందుకు అత్యుత్సాహంతో అందర్నీ బలవంతంగా వెళ్లగొట్టింది. ఫలితంగా సుదూర ప్రాంతాల్లో వలస బతుకీడుస్తున్నామని, సంక్రాంతి పండుగకు స్వగ్రామం వద్దామంటే ఊరేలేని తాము ఎక్కడికి వెళ్లాలో అర్థం కావడం లేదని 'మనం' ప్రతినిధితో ఫోన్లో మాట్లాడుతూ కన్నీరై కరిగారు.



నీడ కోల్పోయిన 5,500 కుటుంబాలు

పుష్కర కాలం కిందట 2005లోనే వంశధార ప్రాజెక్టుకు బీజం పడగా ఎన్నో అవాంతరాలను అధిగమిస్తూ నేడు చివరి దశకు చేరింది. దీనివెనుక 23 గ్రామాలకు చెందిన 5,500 కుటుంబాల త్యాగం ఉంది. వంశధార ప్రాజెక్టు కోసం వీరు తమ జీవితాలను ధారబోశారంటే అతిశయోక్తి కాబోదు. భూసేకరణ నుంచి చెల్లింపులు, పునరావాస-పునస్థాపన ప్యాకేజీ వర్తింపు, యూత్ ప్యాకేజీ, దళారుల దందా, అధికారుల అరాచకత్వం అన్నీ ముగిసిపోయి నిర్వాసితులు దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. అధికారులు మాత్రం హడావుడిగా జనవరి 5లోగా గడువంటూ యంత్రభూతాలతో వచ్చి భయోత్పాతం సృష్టించారు. ఒకవైపు ఎస్పీ, మరోవైపు జేసీ అక్కడే తిష్టవేసి మరీ అందరినీ పంపేశారు. ఫలితంగా పిల్లాపాపలతో చెట్టుకొకరు.. పుట్టకొకరుగా అభాగ్యులంతా చెల్లాచెదరయ్యారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లో దుర్భర స్థితిలో జీవిస్తున్న వీరంతా ఏటా సంక్రాంతినాడు ఊళ్లలో సంబరాలు తలచుకుని కుంగిపోతున్నారు. ఒకప్పుడు ఉన్నంతలో ఉన్నతంగా బతికిన తామంతా అనాథల్లా మిగిలామని రోదిస్తున్నారు.

మౌలిక వసతులు కరువు

నిర్వాసితులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలు కేటాయించలేదు. పక్కా ఇళ్లు లేవు. ప్రభుత్వం కేటాయించిన ప్రాంతాల్లో కనీస సదుపాయాలైనా లేవు. అక్కడక్కడా రేకుల షెడ్లలోనే వారంతా బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. మరోవైపు దిక్కులేనివారికిచ్చే తరహాలో తమకూ దుప్పట్లు ఇచ్చి అధికారులు తమ జీవితాలను మరింత పరిహాసం చేశారని హిరమండలం పాడలి గ్రామ వృద్ధుడొకరు వాపోయారు. ప్రతి సంక్రాంతికి వందలమందికి వస్త్రదానం చేసే తమకు ఎవరినుంచో దుప్పట్లు దేబిరించే దురవస్థ దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పరిహారం గాలిలోనే..

ప్రభుత్వం ఎకరాకు రూ.1.27లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేసింది. అలాగే ఇళ్లు, పశువుల శాలలు, చెట్లు... లెక్కగట్టి ఇచ్చి చేతులు దులిపేసుకుంది. అన్నీ కోల్పోయి పునరావాసం కోసం ఎదురుచూపుల్లోనే ఇచ్చిందంతా ఖర్చయిపోయింది. దీంతో నిర్వాసితులలో అధికశాతం దూర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఎక్కడున్నారో... ఎలా జీవిస్తున్నారో తెలియడం లేదని ఇతర గ్రామాల్లోని వారి బంధువులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కనీసం సంక్రాంతి వరకైనా ఆగి, ఖాళీ చేయించి ఉంటే బాగుండేదని నిట్టూరుస్తున్నారు. మరోవైపు ఆయా గ్రామాల్లోని విద్యార్థులను సమీప గ్రామాల్లోగల స్కూళ్లలో చేర్చారు. వారి రికార్డులను బదలాయించామని అధికారులు చెబుతున్నారు. కానీ, పూర్వ విద్యార్థులకు ఏదైనా సర్టిఫికెట్ అవసరమైతే ఎక్కడికి వెళ్లాలో వారెవరూ చెప్పడంలేదు.

60 ఏళ్ల సంతోషాన్ని దూరం చేశారు

మేమంతా ఎక్కడెక్కడో బతుకుతున్నాం... అయినా ప్రతి సంక్రాంతికి గ్రామానికి చేరేవాళ్లం. ఈసారి ఊరేలేని మేం ఎక్కడికి వెళ్లాలో అర్థం కావడం లేదు. ఆడపడుచులను ఎక్కడికి పిలవాలో అయోమయంగా ఉంది. పెద్దలకు ఇంట్లో ఏటా నాలుగాకులు వేసుకునేవాళ్లం. ఈ ఏడాది చాలా ఇబ్బంది ఏర్పడింది. కనీసం సంక్రాంతిదాకానైనా మా గ్రామాలను ఉంచాలన్న వేడుకోలు ప్రభుత్వం చెవినపడలేదు.


– గవర గోవిందరావు, పాడలి గ్రామం


ప్రభుత్వానిది అనాలోచిత చర్య

నేను పుట్టాక సంక్రాంతి పండుగకు మా ఊళ్లో లేకపోవడం ఇదే మొదటిసారి. అసలు ఊరే లేకుండాపోతే ఇక చేసేదేముంటుంది? నిర్వాసితులను ప్రభుత్వం బిచ్చగాళ్లలా చేసేసింది. పాడలి, దుగ్గపురం, తులగాం, కొల్లివలస, గార్లపాడు... మా 'పంచరత్నాలు'. జిల్లాలో ఎక్కడా పంటలు పండకపోయినా మాకు కొదవ ఉండేది కాదు. చుట్టూ చెరువులు, కాలువలున్న పచ్చని ఊరు వదులుకుని పరాయి పంచన బతకాల్సిన దుస్థితి దాపురించడం తలచుకుంటే కంటనీరు ఉబుకుతోంది.

– వడ్డి నారాయణరావు, పాడలి గ్రామం









నిధుల సేకరణలో హెచ్.డి.ఎఫ్.సి

రూ. 13,000 కోట్లు సేకరించనున్న సంస్థ

న్యూఢిల్లీ: ప్రధానంగా బ్యాంకింగ్ శాఖలో హోల్డింగ్‌ను నిర్వహించేందుకు, 'స్ట్రెస్సడ్ ఎసెట్స్', ఆరోగ్య బీమా వంటి విభాగాలలో ప్రవేశించేందుకు రూ. 13,000 కోట్లు సేకరించేందుకు డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపిందని హెచ్.డి.ఎఫ్.సి. లిమిటెడ్ శనివారం వెల్లడించింది. దేశంలో ఆస్తుల తనఖాపై అప్పులిచ్చే ఈ పెద్ద సంస్థ ఒక దశాబ్ద పైగా కాలంలో ఈక్విటీ సేకరణకు రావడం ఇదే మొదటిసారి అవుతుంది. కార్పొరేషన్ డైరెక్టర్ల కమిటీ సమావేశం శనివారం జరిగింది. రూ. 13,000 కోట్లకు మించకుండా ఈక్విటీ షేర్లు జారీ చేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది. దీనికి ప్రిఫరెన్షియల్ కేటాయింపు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లేస్‌మెంట్ (క్యూ.ఐ.పి) రెండింటి మిశ్రమాన్ని అనుసరించవచ్చని చెప్పింది. దీనికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా వాటాదార్ల ఆమోదం లభించవలసి ఉందని హెచ్.డి.ఎఫ్.సి. ఒక ప్రకటనలో తెలిపింది. రూ. 2 ముఖ విలువ కలిగిన 6.43 కోట్ల షేర్లను షేర్‌కు రూ. 1726.05 చొప్పున ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికపై రూ. 11,103,66 కోట్లు వచ్చే విధంగా అజీమ్ ప్రేమ్‌జీ ట్రస్టుతో సహా వివిధ ఇన్వెస్టర్లకు జారీ చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. జి.ఐ.సి. వావర్లీ ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఒకదానికి మొత్తం 3.01 కోట్ల షేర్లను జారీ చేయనున్నారు. కెనడాకు చెందిన అంటారియో మునిసిపల్ ఉద్యోగుల పింఛను పథకం ఎడ్మినిస్ట్రేటర్‌కు కోటి షేర్లు కె.కె.ఆర్. సంస్థ సిల్వర్‌వ్యూ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 92 లక్షల షేర్లు జారీ చేయనున్నారు. రూ. 2 ముఖ విలువ కలిగిన షేర్లను అదే సంఖ్యలో క్యూ.ఐ.పి. ద్వారా జారే చేసేందుకు కూడా బోర్డు ఆమోదం తెలిపింది. కాకపోతే, అలా సేకరించే మొత్తం రూ. 1896 కోట్లకు మించి ఉండకూడదు. ''ఇలా మూలధనాన్ని సమీకరించడంలోని ముఖ్య ఉద్దేశం హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ ప్రిఫరెన్షియల్ ఇష్యూలో రూ. 8,500 కోట్లకు మించకుండా పాల్గొనడమే. దీనివల్ల హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్‌లో ఇప్పుడున్న



షేర్‌హోల్డింగ్‌ని కార్పొరేషన్ కాపాడుకోగలుగుఉతంది'' అని ఆ ప్రకటన తెలిపింది. ఆరోగ్య బీమా రంగంలో అవకాశాలను కూడా హెచ్.డి.ఎఫ్.సి. అన్వేషిస్తోంది. అనుబంధ సంస్థ హెచ్.డి.ఎఫ్.సి. ఎర్గోతో కలసి విలీనాలు, స్వాధీనాల ద్వారా ఆ రంగంలో వృద్ధి చెందే అవకాశాన్ని అది పరిశీలిస్తోంది. స్థిరాస్తుల రంగంలో 'స్ట్రెస్సడ్ ఎసెట్స్' పరిష్కారంలో పాల్గొని వాటిని చేజిక్కించుకునే ప్రతిపాదనను కూడా పరిగణిస్తోంది.''ఈక్విటీలో ఇన్వెస్ట్ చేసేందుకు నెలకొల్పిన ఫండ్లకు స్పాన్సర్ చేయడానికి, ఓ మోస్తరు ధర కలిగిన గృహ నిర్మాణ ప్రాజెక్టులకు రుణ, ఈక్విటీ మిశ్రమాన్ని సమకూర్చేందుకు, అనుబంధ కంపెనీల మూలధన అవసరాలు తీర్చేందుకు కూడా కార్పొరేషన్‌కు ఈ మూలధనం అవసరమవుతోంది. ఈ రకం గృహ నిర్మాణ రంగంలో పెట్టుబడులు పెట్టి, విస్తరించడానికి, ఇతర సంస్థలను స్వాధీనం చేసుకోవడానికి కూడా మూలధనం అవసరమైనప్పుడు ఉపయోగించుకోవడానికి నిధులు అవసరమవుతున్నాయి'' అని ఆ ప్రకటన వెల్లడించింది.

ఐ.డి.ఎఫ్.సి. బ్యాంక్-క్యాపిటల్ ఫస్ట్ విలీనం




ముంబయి: ఐ.డి.ఎఫ్.సి. బ్యాంక్, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ క్యాపిటల్ ఫస్ట్ విలీనానికి ఆ రెండింటి డైరెక్టర్ల బోర్డులు ఆమోదం తెలిపాయి. ఈ ఒప్పందం కింద క్యాపిటల్ ఫస్ట్ లోని ప్రతి 10 షేర్లకు ఐ.డి.ఎఫ్.సి. బ్యాంక్ 139 షేర్ల చొప్పున జారీ చేస్తుంది. ''ఈ విలీనం ఐ.డి.ఎఫ్.సి. బ్యాంక్‌ను రూపాంతరం చెందిస్తుందని మేం భావిస్తు న్నాం. టెక్నాలజీ పట్ల మక్కువ కలిగిన, సాంస్కృతిక పరంగా సారూప్యత కలిగిన రెండు వేదికలను ఇది దగ్గర జేరుస్తోంది. ఫలితంగా, ఇది విభిన్నమైన సంస్థగా అతవరిస్తుంది. జాతీయ అడుగుజాడ ఉండి, వేగంగా వృద్ధి చెందుతున్న యూనివర్శల్ బ్యాంక్ అవుతుంది. ఒక రకంగా వాటాదరులందరి విలువ పెరుగుతుంది'' అని ఐ.డి.ఎఫ్.సి. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సి.ఇ.ఓ. రాజీవ్ లాల్ ఒక ప్రకటనలో చెప్పారు. క్యాపిటల్ ఫస్ట్ దానితోపాటు చిల్లర రుణాల ఫ్రాంచైజీని తెస్తోంది. అది 2017 సెప్టెంబరు నాటికి రూ. 22,974 కోట్ల మేర రుణాలిచ్చింది. దానికి 30 లక్షల మంది కస్టమర్లు ఉన్నారు. దేశవ్యాప్తంగా 228 చోట్ల పంపిణీ వ్యవస్థ ఉంది. దాని నిర్వహణలో ఉన్న ఆస్తులు ఐదేళ్ళుగా 27 శాతం సి.ఏ.జి.ఆర్. చొప్పున వృద్ధి చెందుతోంది. లాభాలు 40 శాతం వృద్ధి చెందాయి. స్థూల ఎన్.పి.ఏ. 1.63 శాతంగా, నికర ఎన్.పి.ఏ. 1 శాతంగా ఉంది.

విలీన అనంతరం, ఈ సమష్టి సంస్థ నిర్వహణ కింద రూ. 88,000 కోట్ల విలువైన ఆస్తులుంటాయి. ఐ.డి.ఎఫ్.సి. బ్యాంక్ 2017 ఆర్థిక సంవత్సరంలో పన్నుల అనంతరం రూ. 1268 కోట్ల లాభాన్ని గడించింది. ఈ రెండు సంస్థలకు 2017 డిసెంబరు నాటికి ఉన్న శాఖలను కలిపితే మొత్తం 194 శాఖలవుతాయి. బ్యాంకింగ్ కరస్పాండెంట్ ఔట్‌లెట్లు 353, మైక్రో ఎ.టి.ఎం. పాయింట్లు 9,100కు పైగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా యాభై లక్షల మంది ఖాతాదార్లకు సేవలందిస్తోంది. ప్రస్తుతం క్యాపిటల్ ఫస్ట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న వి. వైద్యనాథన్, ఉమ్మడి సంస్థకు లాల్ స్థానంలో సి.ఇ.ఓ., మేనేజింగ్ డైరెక్టర్ అవుతారు. విలీనం అనంతరం, ఐ.డి.ఎఫ్.సి. బ్యాంక్‌కి వీణా మన్కర్ స్థానంలో లాల్ నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అవుతారు. వీణా మన్కర్ బోర్డులో కొనసాగుతారు.

నాణేల ముద్రణ కొనసాగింపు

కోల్‌కతా: నాణాల ముద్రణను పూర్తిగా నిలిపివేయాలన్న నిర్ణయం విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. మందగతిలోనే అయినప్పటికీ, వాటి ఉత్పత్తిని తిరిగి ప్రారంభించింది. ప్రభుత్వ యాజమాన్యంలోని సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్.పి.ఎం.సి.ఐ.ఎల్) కోల్‌కతా, ముంబయి, నోయెడ, హైదరాబాద్‌లలో నాలుగు టంకశాలలను నిర్వహిస్తోంది. రెండు షిఫ్టులకు బదులుగా ఒక షిఫ్టులో పనిచేయవలసిందని, వివిధ డినామినేషన్లలో నాణాలు ముద్రించడాన్ని కొనసాగించవలసిందని ప్రభుత్వం ఆ కార్పొరేషన్‌ను ఆదేశించింది. ''మేం నిన్నటి నుంచి నాణాల ముద్రణను ప్రారంభించాం. అన్ని డినామినేషన్లలోను నాణాలు ఉత్పత్తి చేయవలసిందిగా మమ్మల్ని కోరారు'' అని కలకత్తా మింట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బిజన్ దే చెప్పారు. 2017-18 సంవత్సరంలో 7,712 మిలియన్ నాణాల తయారీకి ప్రభుత్వ టంకశాలలకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్.బి.ఐ) ఇండెంట్ పెట్టింది. వాటిలో 5,900 మిలియన్ యూనిట్లను టంకశాలలు ఇప్పటికే ఉత్పత్తి చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మిగిలిన రెండున్నర నెలల కాలంలో మిగిలిన నాణాలను కూడా టంకశాలలు ముద్రించగలవని భావిస్తున్నారు. మింట్‌ల నుంచి నాణాలను, బ్యాంక్‌నోట్లను ఆర్.బి.ఐ. తీసుకుని మార్కెట్‌లో పంపిణీ చేస్తుంది. మార్కెట్‌లో నాణాలు అవసరానికి



మించి ఉండడం, వాటిని నిల్వ చేసే స్థలం కొరవడడంతో ప్రభుత్వం నాణాల ముద్రణను జనవరి 9న నిలిపివేసింది. నాణాల ఉత్పత్తిని వెంటనే నిలిపివేయవలసిందిగా ప్రభుత్వం జనవరి 9న ఎస్.పి.ఎం.సి.ఐ.ఎల్‌ను ఆదేశించింది. ''స్టాఫ్‌కు ఏ విధమైన ఓవర్‌టైమ్ లేకుండా'' బ్యాంక్‌నోట్ల ముద్రణకు మాత్రం సాధారణ పనివేళలు అనుసరించవలసిందిగా అది మింట్‌లను అర్థించింది. టంకశాలల్లో పనిచేస్తున్నవారికి ప్రభుత్వ ఆదేశం మింగుడుపడలేదు. అది తమ వేతనాలపై ప్రభావం చూపుతుందని వారు ఆందోళన మొదలుపెట్టారు. కేంద్రానికి వినతులు పంపారు. దానితో నాణాల ఉత్పత్తిని పునః ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది జనవరి 8 నాటికి ప్రభుత్వ టంకశాలల్లో 2,528 మిలియన్ నాణాలు పడి ఉన్నాయి. వాటిని ఆర్.బి.ఐ. ఇంకా తీసుకోలేదు.

పూల బాటలో టైర్ల పరిశ్రమ

చెన్నై: సమీప భవిష్యత్తులో ఉన్న అవకాశాల విషయంలో టైర్ల తయారీ సంస్థలు సంతోషంతో ఉన్నాయి. ఒరిజనల్ ఎక్విప్‌మెంట్ మేకర్ల (ఓ.ఇ.ఎం) నుంచి ఆర్డర్లు పుంజుకున్నాయి. పాత టైర్లను మార్చి కొత్త టైర్లను బిగించుకోవడానికి సంబంధించిన డిమాండ్ స్థిరంగా ఉంది. టైర్ల దిగుమతులు గణనీయంగా తగ్గాయి. ఈ మూడు అంశాలతో టైర్ల తయారీ సంస్థలు ఆనందంగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పరిశ్రమ 8 నుంచి 10 శాతం వృద్ధిని నమోదు చేయగలదని భావిస్తున్నారు. పాసింజర్ వాహనాల టైర్ల విభాగం, ద్విచక్ర వాహనాల టైర్ల విభాగం ఓ.ఇ.ఎం.ల వృద్ధిపై ఎక్కువగా ఆధారపడి ఉంటాయి. వాహనాల అమ్మకాలు బాగానే ఉండడంతో ఈ టైర్ల విభాగాలు కూడా ఆశాభావంతో ఉన్నాయని ఆటోమోటివ్ టైర్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఎ.టి.ఎం.ఎ) చైర్మన్ సతీశ్ శర్మ చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి త్రైమాసికంలో టైర్ల పరిశ్రమ డిమాండ్ కొద్దిగా తగ్గడాన్ని చూసింది. తర్వాత కాలంలో పరిస్థితులు చాలా వరకు అనుకూలంగానే ఉన్నాయి. వివిధ విభాగాలలో వాహనాల ఉత్పత్తి ఈ ఆర్థిక సంవత్సరంలో తిరిగి పుంజుకోవడంతో ఓ.ఇ.ఎం.ల నుంచి ఆర్డర్లు ఒక్కసారిగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం




మొదటి త్రైమాసికంలో అమ్మకాలు బలహీనంగా ఉన్నాయి. జి.ఎస్.టి. అమలుతో రెండవ త్రైమాసికంలోను అమ్మకాలు సడలాయి. అయినా, 2017-18 ఆర్థిక సంవత్సరంలో మొత్తంమీద టైర్ల పరిశ్రమ అమ్మకాలు 7 నుంచి 8 శాతం వృద్ధిని నమోదు చేయగలవని భావిస్తున్నారు. దిగుమతి చేసుకున్న టైర్ల వినియోగం ఎక్కువగా అనియత రంగంలో ఉంది. అరిగిపోయిన పాత టైర్లను తొలగించి కొత్త టైర్లను బిగించేటప్పుడు వాటి కొనుగోలు ఎక్కువగా సాగుతోంది. బ్యాంకింగ్ వ్యవస్థ సౌలభ్యం తక్కువగా ఉన్న విభాగమది. పెద్ద నోట్ల రద్దు, జి.ఎస్.టి. అమలు తర్వాత విచక్షణా రహితంగా ట్రక్కు, బస్సుల రేడియల్ టైర్లను దిగుమతి చేసుకోవడం, దేశీయ మార్కెట్లోకి వాటిని కుమ్మరించడం బాగా తగ్గింది. గత ఏడాది సగటున నెలకు 1.5 లక్షల టైర్లను దిగుమతి చేసుకుంటే, ఇప్పుడు దిగుమతులు 75,000కు తగ్గాయి. చైనా టైర్ల దిగుమతిపై ప్రభుత్వం 2017 సెప్టెంబరులో యాంటి-డంపింగ్ సుంకాన్ని తిరిగి విధించింది. అది ఐదేళ్ళపాటు అమలులో ఉంటుంది. చైనా టైర్ల దిగుమతులు 2013 ఆర్థిక సంవత్సరంలో రూ. 710 కోట్ల మేరకు ఉంటే, అవి 2017 ఆర్థిక సంవత్సరంలో రూ. 1420 కోట్లకు పెరిగాయి.

టెర్మినేషన్ చార్జీల తగ్గింపు

న్యూఢిల్లీ: టెలీకమ్యూనికేషన్ల రంగ నియంత్రణ సంస్థ 'ట్రాయ్' వైర్‌లైన్, వైర్‌లెస్ కనెక్షన్లకు వచ్చే అంతర్జాతీయ ఇన్‌కమింగ్ కాల్స్ టెర్మినేషన్ చార్జీలను నిమిషానికి రూ. 53 పైసల నుంచి 30 పైసలకి తగ్గించింది. ఇది టెలికాం ఆపరేటర్లపై ప్రభావం చూపడమేకాక, దేశం హెచ్చు మొత్తంలో విదేశీ మారక ద్రవ్యాన్ని గడించే అవకాశాన్ని నష్టపోయేట్లు చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇంటర్నేషనల్ లాంగ్ డిస్టెన్స్ ఆపరేటర్ (ఐ.ఎల్.డి.ఓ) ఇంటర్నేషనల్ టెర్మినేషన్ చార్జీలను చెల్లించవలసి ఉంటుంది. దేశం వెలుపల నుంచి కాల్స్‌ను ఐ.ఎల్.డి.ఓ. మోసుకొచ్చి దేశంలోని యాక్సెస్ ప్రొవైడర్‌కు ఇస్తాడు. ప్రొవైడర్ నెట్‌వర్క్‌లో కాల్ టెర్మినేట్ అవుతుంది. ప్రపంచంలో ఇంటర్నేషనల్ సెటిల్మెంట్ చార్జీ (ఐ.ఎస్.సి) సగటున 3 రూపాయల నుంచి రూ. 3.50 వరకు ఉంది. ఆ లెక్కన ఇంతకు ముందున్న ఐ.టి.సి. 53 పైసలు కూడా తక్కువగానే ఉన్నట్లు భావించవలసి ఉంటుంది. భారత్‌లో ఐ.టి.సి. తక్కువగా ఉండడం వల్ల ఇంటర్నేషనల్ లాంగ్ డిస్టెన్స్ ట్రాఫిక్ తీరు వక్రంగా ఉందని కొందరి భావన. వచ్చే అంతర్జాతీయ కాల్స్, వెళ్ళే అంతర్జాతీయ కాల్స్ మధ్య నిష్పత్తి సుమారు 20:1గా ఉందని ఈ రంగంలో ఉన్న కొందరు వాదిస్తున్నారు. ఫలితంగా, ప్రపంచ మార్కెట్లలో ఐ.ఎస్.సి.పై భారతీయ ఆపరేటర్లు ఎక్కువ బేరసారాలు జరుపలేకపోతున్నారు. అంతర్జాతీయ టెర్మినేషన్ చార్జీలు పెంచితే దేశానికి విదేశీ మారక ద్రవ్యం ఎక్కువగా లభిస్తుందని, ప్రభుత్వానికి లభించే లైసెన్సు ఫీజు కూడా పెరుగుతుందని వారు చెబుతున్నారు. ఐ.టి.సి. పెంచితే భారతీయ ఆపరేటర్లకు అదనపు నిధులు లభిస్తాయని, గ్రామీణ ప్రాంతాలలో టెలికాం మౌలిక వసతులఉ ఏర్పాటు చేయడంలో ఆపరేటర్లకు అవి సహాయపడతాయని వారి వాదన. వినియోగదార్లకూ అవి టారిఫ్‌లు తగ్గించవచ్చని చెబుతున్నారు. టెర్మినేటింగ్ ఇంటర్నేషనల్ కాల్స్‌కుగాను భారతీయ టెలికాం పరిశ్రమ ఏడాదికి సుమారు రూ. 4,500 కోట్ల విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తోంది. లెసెన్సు ఫీజు కింద రూ. 450 కోట్లు చెల్లిస్తోంది. అంతర్జాతీయ వాయిస్ కాల్స్‌కు 'గ్రే రూట్ల' వినియోగాన్ని అరికట్టడానికి, ఓవర్-ద-టాప్ (ఓ.టి.టి) రూట్ల వ్యాప్తిని నిరోధించడానికి ఐ.టి.సి. చార్జీ తగ్గింపు చర్య సహాయపడుతుందని 'ట్రాయ్' భావిస్తోంది.




ఇంటర్నేషనల్ ఇన్‌కమింగ్ ట్రాఫిక్‌ను ఓ.టి.టి. నుంచి కారియర్ రూటుకు మార్చడానికే తాము ప్రాధాన్యం ఇస్తున్నట్లు అది చెబుతోంది. అంతర్జాతీయ కాల్స్ విషయంలో ఒకవైపు చట్టబద్ధత ఉండి మరోవైపు లేకపోవడాన్ని గ్రే రూట్లు అంటారు. ఐ.టి.సి.ని తగ్గించడం వల్ల భారతీయ టెలికాం సర్వీసు ప్రొవైడర్లు ఏడాదికి రూ. 2,000 కోట్లు కోల్పోవచ్చని అంచనా. లైసెన్సు ఫీజు, జి.ఎస్.టి. ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడి కూడా తగ్గుతుందని ఆపరేటర్లు చెబుతున్నారు.




అమెజాన్‌కు షాపర్స్ స్టాప్ షేర్లు

న్యూఢిల్లీ: అమెజాన్ డాట్‌కామ్‌కు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ అమెజాన్ డాట్‌కామ్ ఎన్.వి. ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ ఎల్.ఎల్.సి.కి రూ. 5 ముఖ విలువ కలిగి రూ. 179.26 కోట్లు విలువ చేసే షేర్లను కేటాయించినట్లు గొలుసుకట్టు దుకాణాల సంస్థ షాపర్స్ స్టాప్ శనివారం వెల్లడించింది. రూ. 5 ముఖ విలువ కలిగిన 43,95,925 ఈక్విటీ షేర్లను షేర్‌కు రూ. 407.78 ధర చొప్పున అమెజాన్ డాట్‌కామ్ ఎన్.వి. ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ ఎల్.ఎల్.సి.కి జారీ చేసినట్లు బి.ఎస్.ఇ.కి షాపర్స్ స్టాప్ తెలిపింది. ఫలితంగా, షాపర్స్ స్టాప్‌కి రూ. 179.26 కోట్లు లభించాయి. ఈ ఈక్విటీ షేర్ల కేటాయింపును షాపర్స్ స్టాప్‌కు చెందిన ప్రైవేట్ ప్లేస్‌మెంట్ కమిటీ జనవరి 12న నిర్వహించిన సమావేశంలో ఆమోదించింది. ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికపై ఈక్విటీ షేర్లు జారీ చేయడానికి సంబంధించి అమెజాన్ డాట్‌కామ్ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ ఎల్.ఎల్.సి.తో కంపెనీ సెప్టెంబరులో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా, అమెజాన్ మార్కెట్ ప్లేస్‌లో షాపర్స్ స్టాప్‌కి ప్రత్యేకించి ఒక ఫ్లాగ్‌షిప్ స్టోరు లభిస్తుంది. ఈ రెండు కంపెనీల మధ్య 2016 నుంచే భాగస్వామ్యం ఉంది. దాని ప్రకారం షాపర్స్ స్టాప్‌కు చెందిన ప్రైవేటు, ప్రత్యేక బ్రాండ్లు (స్టాప్, కాషిష్, హౌతీ కరీ, ఆర్.ఎస్. బై రాక్ స్టార్) అమెజాన్ మార్కెట్‌ప్లేస్‌లో లిస్ట్ అయ్యాయి. షాపర్స్ స్టాప్‌కు చెందిన దుస్తులు, పాదరక్షలు, సౌందర్య సాధనాలు, యాక్సెసరీలు వంటి 400లకు పైగా రకాల వస్తువులను అమెజాన్ డాట్‌ఇన్‌లో కొనుగోలు చేసుకోవచ్చు.



హెచ్.సి.సి.ఐ. స్వాధీనం పూర్తి

న్యూఢిల్లీ: హెల్త్ సిటీ కేమ్యాన్ ఐలాండ్స్‌లో ఉన్న 71.4 శాతం షేర్‌హోల్డింగ్‌ను ఎసెన్షన్ హెల్త్ వెంచర్స్ నుంచి 32.26 మిలియన్ అమెరికన్ డాలర్లకు తిరిగి కొనుగోలు చేసే పనిని పూర్తి చేసినట్లు నారాయణ హృదయాలయ శనివారం వెల్లడించింది. కంపెనీ తన అనుబంధ సంస్థ నారాయణ కేమ్యాన్ హోల్డింగ్స్ లిమిటెడ్ ద్వారా ఇంతకుముందు హెల్త్ సిటీ కేమ్యాన్ ఐలాండ్స్‌లో 28.6 శాతం వాటా కలిగి ఉంది. 'బైబ్యాక్'కు సంబంధించిన నిధులను 2018 జనవరి 3న బదలీ చేశామని, 'బైబ్యాక్' జనవరి 12న పూర్తయిందని బి.ఎస్.ఇ.కి నారాయణ హృదయాలయ తెలియజేసింది.



వ్యాపార సంస్కరణల్లో బెంగాల్ నంబర్ వన్

కోల్‌కతా: పారిశ్రామిక విధాన, ప్రోత్సాహక శాఖ (డి.ఐ.పి.పి)కి చెందిన వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బ్రాప్) 2017 సంవత్సరపు జాబితాలో ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో ఉంది. ఈ జాబితాలో 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. ఈ తూర్పు ప్రాంత రాష్ట్ర 'అమలు స్కోరుకార్డు' 86.18 శాతంగా ఉంది. పొరుగునున్న జార్ఖండ్ కూడా అదే స్కోరుతో ఉంది. గుజరాత్ 82.38 శాతంతో ఆ తర్వాత స్థానంలో ఉందని డి.ఐ.పి.పి. డాటా వెల్లడించింది. ఈ వార్త పశ్చిమ బెంగాల్‌కు సమయానుకూలంగా కలసి వచ్చింది. అది త్వరలో గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌కు ఆతిథ్యం వహించబోతోంది. రాష్ట్రంలోకి పెట్టుబడులు ఆహ్వానించడానికి ఉద్దేశించిన ఆ శిఖరాగ్ర సమావేశం ముందు ఈ ప్రోగ్రస్ రిపోర్ట్ రావడం దానికి ఎంతో ఆనందం కలిగించింది. వ్యాపార సంస్కరణల అమలును ఆధారం చేసుకునే ఈ ర్యాంకులిచ్చామని, ఫీడ్‌బ్యాక్ మదింపు స్కోర్లను పరిగణనలోకి తీసుకోలేదని డి.ఐ.పి.పి. విడుదల చేసిన కమ్యూనికేషన్ తెలియజేసింది. (మొత్తం 405లో) కొత్తగా 103 సంస్కరణలను 2017 సంవత్సరానికి పరామితిగా తీసుకున్నారు. కేంద్ర తనిఖీ వ్యవస్థ, నిర్మాణ పర్మిట్లు మంజూరు చేయడానికి ఆన్‌లైన్‌లో భూ కేటాయింపు వ్యవస్థ, 1979 నాటి అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం కింద రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. బ్రాప్ 2017లో ఆరోగ్య రక్షణ, ఆతిథ్యం అనే రెండు కొత్త రంగాలను చేర్చారు. బ్రాప్ ర్యాంకులలో 2016లో పశ్చిమ బెంగాల్ 15వ స్థానంలో నిలిచింది.

విద్యుత్ ప్రాజెక్టులపై జైట్లీ సమీక్ష

న్యూఢిల్లీ: టాటా పవర్, గుజరాత్‌లో అదానీ గ్రూప్‌తో సహా విద్యుదుత్పాదన ప్రాజెక్టులలో కొన్ని ఎదుర్కొంటున్న ఫైనాన్షియల్ ఒత్తిడిపై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ శనివారంనాడు రుణదాతలు, సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాన మంత్రి ముఖ్య కార్యదర్శి నృపేంద్ర మిశ్రా, విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్.బి.ఐ) చైర్మన్ రజనీశ్ కుమార్, మరికొందరు పాల్గొన్నారని విశ్వసనీయ వర్గాలవారు తెలిపారు. విద్యుదుత్పాదన వ్యాపారం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు 4000 మెగావాట్ల ముంద్రా విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులో 51 శాతం వాటాను గుజరాత్ వంటి రాష్ట్రాలకు విక్రయించడానికి టాటా పవర్ గత ఏడాది ముందుకు వచ్చిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకోవాలి. ముంద్రా పవర్ ప్రాజెక్టు నుంచి విద్యుత్ పొందుతున్నవాటిలో గుజరాత్ కూడా ఉంది. గుజరాత్‌లో అదానీ గ్రూప్ విద్యుచ్ఛక్తి టారిఫ్‌ను అపరిమితంగా వసూలు చేస్తోందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కానీ, కంపెనీ ఆ ఆరోపణలను తోసిపుచ్చింది. గుజరాత్ రాష్ట్రానికి ''చాలా ఆకర్షణీయమైన'' ధరలో యూనిట్ రూ. 2.65 చొప్పున గత నాలుగేళ్ళుగా విక్రయిస్తూ వస్తోందని అదానీ గ్రూప్ తెలిపింది. టాటా పవర్ విభాగమైన కోస్టల్ గుజరాత్ పవర్ లిమిటెడ్ (సి.జి.పి.ఎల్) ముంద్రా ప్రాజెక్టును నిర్వహిస్తోంది. దానిలో 49 శాతం వాటాను మాత్రమే అట్టేపెట్టుకోదలిచామని తెలుపుతూ గుజరాత్ ఊర్జ వికాస్ నిగమ్ లిమిటెడ్‌కు సి.జి.పి.ఎల్. ఒక లేఖ రాసింది. ఒక కాంట్రాక్టరుగా మాత్రమే ఆ ప్రాజెక్టును నడపదలచుకున్నానని చెప్పింది. అదీ హెచ్చు టారిఫ్‌ల వద్ద మొత్తం విద్యుత్తును కొనడానికి కొనుగోలుదార్లు ముందుకు వస్తేనే ఆ పని చేస్తానని



చెప్పింది. ఆ లేఖ కాపీలను ప్రధాన మంత్రి ముఖ్య కార్యదర్శికి, కేంద్ర విద్యుచ్ఛక్తి శాఖ కార్యదర్శికి కూడా పంపింది. రూ. 6,083 కోట్ల పెయిడప్ ఈక్విటీపై ముంద్రా రూ. 6,457 కోట్ల నష్టాలను మూటగట్టుకుందని సి.జి.పి.ఎల్. ప్రధాన కార్యనిర్వహణాధికారి కృష్ణ కుమార్ శర్మ ఆ లేఖలో వెల్లడించారు. అది చెల్లించవలసిన రుణం ఇంకా రూ. 10,159 కోట్ల మేరకు ఉందని తెలిపారు. ప్రాజెక్టుకు స్వయంభరణ శక్తి లేనందువల్ల రుణదాతలు తదుపరి రుణాలు పంపిణీ చేయడం నిలిపేశారని ఆయన ఆ లేఖలో చెప్పారు.

గుజరాత్‌లోని 4000 మెగావాట్ల ముంద్రా ప్రాజెక్టు బిడ్‌ను టాటా సంస్థ 2006 ఫిబ్రవరిలో గెలుచుకుంది. అక్కడ ఉత్పాదనయ్యే విద్యుచ్ఛక్తి యూనిట్‌కు అది రూ. 2.26 ధరను కోట్ చేసింది. ఇండోనేసియాలో టాటా గ్రూప్‌నకు ఉన్న గనుల నుంచి దిగుమతి చేసుకున్న బొగ్గుతో ఆ విద్యుదుత్పాదన కేంద్రాన్ని నడిపించాలని అది భావించింది.

గ్రాఫెన్‌స్టోన్‌తో కామధేను పొత్తు

హైదరాబాద్: భారతదేశంలో పర్యావరణ స్నేహపూర్వకమైన, హరిత పెయింట్లను ప్రవేశపెట్టేందుకు ప్రసిద్ధ అంతర్జాతీయ పెయింట్ల తయారీ సంస్థ గ్రాఫెన్‌స్టోన్ (స్పెయిన్)తో కామధేను లిమిటెడ్ చేతులు కలిపింది. ఈ ఒప్పందం కింద గ్రాఫెన్‌స్టోన్ ఉత్పత్తులను భారతదేశంలో ప్రత్యేకించి కామధేను సంస్థ మాత్రమే దిగుమతి చేసుకుని, మార్కెట్ చేస్తుంది. ఈ పెయింట్లలో వోలాటైల్ ఆర్గానిక్ కాంపౌండ్ (వి.ఓ.సి) ఉద్గారం ఉండదని, సురక్షితమైనవిగా ధ్రువీకరణ పొందినవని గుర్గాంవ్ కేంద్రంగా ఉన్న కామధేను సంస్థ తెలిపింది. ''పర్యావరణ స్నేహపూర్వకమైన, హరిత పెయింట్ల కంపెనీగా కొనసాగాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నాం'' అని కామధేను లిమిటెడ్ డైరెక్టర్ సౌరవ్ అగర్వాల్ చెప్పారు. ''భారతదేశంలో డెకరేటివ్ పెయింట్ల మార్కెట్‌లో ఈ నూతన శ్రేణి పర్యావరణ స్నేహపూర్వక పెయింట్లకు గణనీయమైన డిమాండ్ ఉంది'' అని ఆయన చెప్పారు. ''ఈ సంప్రదాయేతర పెయింట్లలో ఫార్మల్‌డిహైడ్, బెంజీన్ వంటి వివిధ హానికరమైన రసాయనాలు, పదార్థాలు ఉండవు. ఈ పెయింట్లు దురద పుట్టించవు. కళ్ళు, ముక్కు, గొంతు, చర్మానికి మంట పుట్టించవు. తలనొప్పి, తలతిరగడం, వికారం వంటి రియాక్షన్లు కలిగించవు'' అని మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగ డైరెక్టర్ గియాన్ కార్లో చెప్పారు.

గాలిపటమా... పదపదపదా!



హాయ్... ఫ్రెండ్స్... అదేంటీ ఆకాశంలో ఎగరాల్సిన గాలిపటం ఇలా వచ్చిందేంటీ అనుకుంటున్నారా? మీకు నా గురించి కొన్ని కబుర్లు చెప్పాలని ఇలా వచ్చా. 'ఏమిటబ్బా పతంగుల గురించి మాకు తెలియని విషయాలున్నాయా?' అని ఆశ్చర్యపోకండి. చదివితే మీకే తెలుస్తుంది...



గుండ్రంగా ఉండొచ్చా?

నారూపం గమనించే ఉంటారుగా. రాంబస్ ఆకారంలోనే కనిపిస్తుంటా. 'గాలిపటం గుండ్రంగా ఉండదేం?' అని అనుకున్నారా ఎప్పుడైనా? అనుకున్నా అనుకోకపోయినా అసలు సంగతేంటో ఇప్పుడు చెప్పేస్తా. నేను ఇదే ఆకారంలో ఉండాలన్న నియమం ఏమీ లేదు. కానీ దారం కట్టుకోవడానికి సాయపడే ఆధార తీగలు, అదేనండి... చీపురు, కొబ్బరి పుల్లలు, తేలిక పాటి లోహ తీగలు. ఇవి పరస్పరం లంబంగా బిగించుకుంటే నేను చినిగిపోకుండా ఉంటా. గుండ్రంగా ఇంకా వేరే ఆకారంగా ఉండటం కన్నా రాంబస్ ఆకారంలో ఉంటేనే మంచిది. నా కర్ణాల మీదుగా పుల్లల్ని అతికిస్తేనే వాటిని పరస్పర లంబకోణంలో బిగించడానికి కుదురుతుంది. చతురస్రాకారం, దీర్ఘచతురస్రాకారం కన్నా రాంబస్ ఆకారం వల్ల నేను స్థిరంగా ఉంటా.

తోక ఎందుకంటే..

ఇంకో విషయం.... మరి నాకు తోక ఎందుకో తెలుసా? నా పొడవైన తోక వల్ల నేను ఆకాశంలో గుండ్రంగా అడ్డదిడ్డంగా తిరగకుండా స్థిరంగా ఉంటా. మీ టీచర్ చెప్పే ఉంటారు... ఒక వస్తువులో కణాల భారమంతా ఆ వస్తువు ఏదో ఒక బిందువు దగ్గర కేంద్రీక తమై ఆబిందువు ద్వారా కింది దిశలో పనిచేస్తుంది. ఆ బిందువును గరిమనాభి అంటారు. ఇప్పుడు ఇదంతా ఎందుకంటే... నాపై నికర గరిమనాభి మీరు లాగే దారానికి అభిముఖంగా సర్దుకుంటుంది. నేను ఎగరడానికి ప్రధాన కారణం... నేను గాలిలో ఏటవాలుగా ఉండటమే. భూమికి నిట్టనిలువుగా ఉన్నా, సమాంతరంగా ఉన్నా నేను పడిపోతా.

దారమే ఆధారం




నాకు దారం అలా ఇలా కట్టేస్తే సరిపోతుంది అనుకుంటే కుదరదు మరి. నన్ను తయారు చేయడానికి ఎంచుకున్న దారం, కాగితం తేలికగా ఉండాలి. దారం కట్టే తీరు వల్లే.. బాగా ఎగరగలను. నాలో రెండు పుల్లలు కలిసే చోటు ఒకటుందిగా. వాటికి దారాలు సరిగ్గా కడితేనే మంచిగా ఎగురుతా. ఇది ఎలా అంటే... సాధారణంగా ఇంగ్లీషు అక్షరం. ఒక దారం చివరను పుల్లలు రెండు కలిసే చోట బిగిస్తారు. మరో దారం చివరను నిలువు పుల్లమీద గాలిపటం కింది భాగం దగ్గర వ్కెపు బిగిస్తారు. ఇక్కడ దారాన్ని దృఢంగా కట్టే విధానమే ముఖ్యమన్నమాట.

ఎగరడం వెనుక...!



మీరంతా నన్ను ఏదో ఆటబొమ్మలా అనుకుంటారు కానీ నా తయారీ వెనుక, నేను ఎగరడం వెనుక బోలెడంత సైన్సు ఉంది మరి. అదేంటో చెబుతా సరిగా వినండేం. నన్ను ఏటవాలుగా పట్టుకుని మీరు లాగినప్పుడు నా అడుగు భాగానికి లంబదిశలో గాలిమీద ఒత్తిడి కలుగుతుంది. అందుకే నేను ఎగురుతున్నప్పుడు ఒత్తిడి వల్ల మీకు బరువుగా అనిపిస్తుంది. బలంతో పైకి లాగినట్టు ఉంటుంది. మీరు చదువుకునే ఉంటారుగా! న్యూటన్ మూడో గమన సూత్రం ప్రకారం నేను గాలి మీద కలిగించిన ఒత్తిడికి వ్యతిరేక దిశలో నా మీద గాలి ఒత్తిడి ఏర్పడు తుంది. ఈ ఒత్తిడి అటు నిలు వుగానూ, ఇటు భూ సమాం తరంగానూ ఉండకుండా ఏటవాలుగా ఉంటుంది. దీంతో ఈ ఒత్తిడిలో కొంత భాగం నన్ను పైకి నెట్టేలా చేస్తుంది. అదే సమయంలో గాలి పొరలు కొన్ని నా మీదుగా, ఇంకొన్ని నా కింది భాగం మీద ఇవతలి నుంచి అవతలికి వెళతాయి. అయితే ఈ గాలి పొరల వేగం పైభాగంలో అధికంగా కిందవైపునకు తక్కువగా ఉంటుంది. ఇంకో శాస్త్రవేత్త బెర్నొలీ సూత్రాల ప్రకారం గాలి ప్రవాహానికి గాలి పీడనానికి విలోమ సంబంధం ఉంటుందట. అంటే నాపై భాగంలో గాలి పొరల వేగం ఎక్కువగా ఉండటం వల్ల అక్కడ తక్కువ పీడనం, కింది వైపు గాలిపొరల వేగం తక్కువగా ఉండటం వల్ల అధిక పీడనం ఉంటుంది. ఇది కూడా మునుపు చెప్పిన పైవైపు పనిచేసే బలానికి తోడవుతుంది. ఫలితంగా నేను పై పైకి ఎగురుతా. మీరు దారాన్ని ఎంత గట్టిగా మీ వైపునకు లాక్కుంటే అంత ఎక్కువగా నేను పైపైకి పోతాను. అదీ సంగతి! ఇప్పటికే నా కబుర్లు చాలా తెల్సేసుకున్నారు. ఎగరే టైం అయ్యింది నేను వెళ్లొస్తా బైబై!

అల్లరి చిలకా?



కథ

పంచవన్నెల రామచిలక పచ్చని చెట్టుపై గూడు కట్టుకుని ఉంది. ముచ్చటగా ముద్దు గొలిపే ముగ్గురు పిల్లలు. దానిది చల్లని సంసారం. చక్కని సంతానం. చిన్నారి చిలకలు ముద్దుముద్దు మాటలతో మురిపిస్తు న్నాయి. ఒకనాడు పిల్లలకు ఆహారం తీసుకురావడానికి బయటకు వెళ్లింది. తల్లి తిరిగొచ్చే సమయానికి ఓ 'అల్లరిపిల్ల' గూటి నుంచి తల బయటకు పెట్టి చూస్తోంది. రంగు రంగుల సీతాకోక చిలుకల అందాలు, తెల్ల కుందేళ్ల గంతులు, పురివిప్పి నాట్యమాడే నెమలి సోయగాలు ఎంత అందం? ఎంత ఆనందం? అంటూ మురిసిపోతోంది. గూటికి తిరిగొచ్చిన తల్లి, పిల్ల చేష్టలకు మందలించింది. 'ఓ... నా ... చిట్టి తల్లీ... అలా తల బయటకు పెట్టి ఇంకెప్పుడూ చూడబోకమ్మా. కాలు జారి కింద పడవచ్చు. లేదా మన శత్రువులు హఠాత్తుగా వచ్చి ఎత్తుకెళ్లవచ్చు. మీరు కూడా పెద్ద అయిన తర్వాత ఎంచక్కా నాలాగే బయటకు వెళ్లవచ్చు' అంటూ బుద్ధి చెప్పింది .మరునాడు తల్లి మేతకు వెళ్లింది. అమ్మ మాట లెక్కచెయ్యకుండా ఆ అల్లరిచిలక మెల్లగా తల బయటకు పెట్టి చూడటం ప్రారంభించింది. ఆకాశంలో తెల్ల హంసల్లా పరుగులు తీసే మబ్బులు. చల్లని పిల్లగాలి తెమ్మెరకు నాట్యం చేస్తున్న పువ్వులు. తన్మయత్వంతో తల మరింత ముందుకు జరిపింది. అదే సమయంలో ఒక్కసారిగా పెనుగాలి వీచింది. అల్లరి చిలక పట్టుతప్పి చెట్టు కిందున్న పుట్టమీద పడింది. చలి చీమలు దాని ఒంటిమీద పాకి కుట్టసాగాయి. 'కుయ్యో... మొర్రో' అంటూ గెంతడం ప్రారంభించింది. ఇంకా ఎగరడానికి రెక్కలు పూర్తిగా సహకరించలేదు. అప్పుడే మేత కోసం వెళ్లి తిరిగొస్తున్న తల్లి ఆదృశ్యం చూసింది. పిల్లను తీసుకువెళ్లి దగ్గరలో ఉన్న కొలనులో ముంచింది. చిలక పిల్ల ఒంటి మీదున్న చలిచీమలు నీటిలో కొట్టుకుపోయాయి. గండం గడచి ప్రాణం గట్టెక్కినట్టియ్యింది. చిలక పిల్లకు పెద్దల మాట వినకపోతే ఎంత ప్రమాదమో అర్థమై బుద్ధిగా నడుచుకోవడం నేర్చుకుంది.

పిల్లలు చేసే పనులు




పిల్లలు అనేక పనులను చేస్తారు. పిల్లలను అమాయకత్వంతో అత్యంత స్వచ్ఛేమైన రూపంగా భావించవచ్చు. మీ జీవితం మంచి నుండి అనూహ్యమైన మలుపు తిరగవచ్చు. పిల్లలు చేసే కొన్ని పనులు మీకు దిగ్భ్రాంతిని కలిగించవచ్చు. అయితే కొన్ని పనులు మిమ్మల్ని సంతోషపెట్టవచ్చు, ఇంకా అవి ప్రత్యేకంగా ఉండవచ్చు. మీరు వారి చుట్టూ ఉన్నప్పుడు పిల్లలు వాటిని ఆవిష్కరించవచ్చు. మీరు తప్పనిసరిగా పిల్లలు చుట్టుప్రక్కల ఉండవలసిన అవసరం లేదు. ఎలాంటి చిన్నపిల్లలైనా,వారు మీ పొరుగు లేదా స్వంతంగా ఉన్నప్పుడు మీరు వారితో ఉన్నప్పుడు మీరు వారికీ స్ఫూర్తిని ఇవ్వాలి. వారికి మీ నవ్వు మరియు చిరునవ్వు చాలా సంతోషకరముగా ఉంటుంది. తల్లిదండ్రులకు కూడా కొన్ని గాభరాపెట్టే విషయాలు ఉంటాయి. మీరు మీ పిల్లలు హాస్యాస్పదమైన మరియు అందమ్కైన విషయాలకు నవ్వడం చేస్తే జీవితంలో అత్యంత సంతోషకరమైన అనుభూతుల్లో ఒకటిగా ఉంటుంది. నిజంగా పిల్లలకు అల్లరి ఉండవచ్చు. కానీ అల్లరి కొద్దిగా చేసినప్పుడు అందముగా మరియు ఫన్నీగా ఉంటుంది.

పిల్లలకు గుణపాఠం!



సహజంగా మనం గ్రహించి వుండంగానీ, మన వ్యక్తిత్వంలో చాలా భాగం మన తల్లితండ్రులు మనల్ని పెంచటంలోనే ఏర్పడుతుంది. ఒక్కసారి వెనక్కు తిరిగి చూస్తే, మనకున్న అనేక మంచి గుణాలలో చాలావరకు మనం మన తల్లితండ్రులనుండే నేర్చుకున్నాం. తల్లితండ్రులు తమ పిల్లలకు ఈప్రపంచంలో జీవించేందుకు ఎన్నో జీవిత పాఠాలు బోధిస్తారు. ఈ పాఠాలు వారు తమ వ్యక్తిగత అనుభవాలతో పొందుతారు. మీరు కనుక మీ పిల్లలకు కొన్ని అటువంటి జీవిత పాఠాలు బోధించాలని తలిస్తే అది అతని చిన్నతనంలోనే చెప్పండి. పిల్లలు చాలా విషయాల్ని పెద్దల్ని అనుకరిస్తూ తెలుసుకొంటారు ప్రతీరోజూ నిద్రలేచిన తరువాత, రాత్రి పడుకోబోయే ముందు పళ్లను శుభ్రంగా తోముకోవడం నేర్పించాలి. పిల్లలకు ఊహ తెలిసినప్పటి నుండి వారికి ఆహారపు అలవాట్లను క్రమేపీ అభివ ద్ధి చేయాలి. పాలు తాగేటప్పుడూ, ఏదైనా తినేటప్పుడూ ఏవో ఆంక్షలు పెట్టి వారిని నివారించకూడదు. అతిధుల ముందు ఎట్లా ప్రవర్తించాలో పిల్లలకు నేర్పాలి. భోజనం చేసేటప్పుడు నేలమీద కాని, టేబుల్‌పైనగాని ఎట్లా జాగ్రత్తగా కూర్చోవాలో పిల్లలకు నేర్పాలి. స్వీట్స్, ఐస్‌క్రీములూ పిల్లలు ఎంతో ఇష్టంగా తింటారు. కాని అవి వారి ఆరోగ్యానికి మంచివి కావు.


కాన్ఫిడెన్స్ పెంచడం ఎలా?




చిన్నప్పటి నుంచే పిల్లల్లో కాన్ఫిడెన్స్ మెరుగుపరచాలి. పిల్లలకైనా, పెద్దవాళ్లకైనా ఏ పని చేసేటప్పుడైనా కాన్ఫిడెన్స్ ఉంటేనే అందులో సక్సెస్ అవుతారు. కాబట్టి చదువులోనైనా, పనిలోనైనా, ఎందులో అయినా.. సక్సెస్ అవ్వాలంటే.. కాన్ఫిడెన్స్ చాలా అవసరం. కాబట్టి పిల్లలకు చిన్నప్పటి నుంచే వాళ్ల ఎబిలిటీ గురించి కాన్ఫిడెన్స్ పెరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలి. వాళ్లలో ఉన్న టాలెంట్, వాళ్ల ఆసక్తికి అనుగుణంగా నిర?యాలు తీసుకోవడమే కాకుండా.. అందులో సక్సెస్ అవడానికి సరైన ప్రోత్సాహం చాలా అవసరం. దాంతో పాటు వాళ్లు ఆ పని చేయగలరు, అందులో అనుకున్నది సాధించగలరు అన్న కాన్ఫిడెన్స్ రావాలి అంటే.. తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరం. కాబట్టి పిల్లల్లో కాన్ఫిడెన్స్ మెరుగుపరిచే.. సింపుల్ టిప్స్ ఏంటో చూడండి..

ఆత్మగౌరవం కొన్ని సందర్భాల్లో పిల్లలు ఆత్మ గౌరవం కోల్పోతారు. అలాంటప్పుడు వాళ్లలో ఎందుకు ఆ ఫీలింగ్ వచ్చిందో గుర్తించాలి. అప్పుడే.. వాళ్ల సమస్య అర్థమవుతుంది. దానికి సరైన పరిష్కారం సూచిస్తారు. పిల్లలు ఎప్పుడైతే.. ఆత్మ గౌరవంపై అనుమానం చూపించారో.. అప్పుడు వాళ్లలో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడం చాలా అవసరం. అపనమ్మకాలు గుర్తించడం వాళ్ల గురించి వాళ్లకు ఉన్న అభిప్రాయాలను, భయాలను మార్చేలా చర్యలు తీసుకోవాలి. ఉదాహరణకు కొంతమంది పిల్లలు తమకు మ్యాథ్స్ అంటే భయం అని అంటుంటారు. అలా తరచుగా చెబుతూ ఉంటే.. తనను ప్రోత్సహించాలి. మంచి స్టూడెంట్ అని, ఇంకాస్త టైం ఆ సబ్జెక్ట్ కోసం కేటాయిస్తే.. ఈ సారి మంచి మార్కులు స్కోర్ చేస్తావని ఎంకరేజ్ చేయాలి. పోల్చడం ముఖ్యంగా తల్లిదండ్రులు చేసే పెద్ద పొరపాటు ఇతరులతో పోల్చడం, లేదా అన్నదమ్ములతో పోల్చడం. ఇలా చేయడం వల్ల వాళ్ల కాన్ఫిడెన్స్ లెవెల్స్ దెబ్బతింటాయి.


రంగులు వేయండి



చుక్కలు కలపండి



దారి కనుక్కోండి




వివేక్ అధికార దుర్వినియోగం

- వెంకటస్వామి టోర్నీకి అనుమతి లేదు
- జైన్‌పై కేసు వేస్తా.. కోర్టుకు వెళ్తా
- హెచ్‌సీఏ తీరుపై అజారుద్దీన్ ఆగ్రహం

హైదరాబాద్, జనవరి 13 (మనం ప్రతినిధి): హెచ్‌సీఏ అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారు జి వివేకానంద అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ ఆరోపించారు. బీసీసీఐ నుంచి క్లియరెన్స్ ఉన్నా ఉద్దేశపూర్వకంగానే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఎన్నికల్లో పోటీ చేయకుండా తనను అడ్డుకున్నారని అజారుద్దీన్ తెలిపారు. ఈ విషయమై న్యాయ పోరాటం చేస్తానన్నారు. శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో అజారుద్దీన్ మాట్లాడుతూ.. 'ఎన్నికల్లో తనను పోటీ చేయకుండా అడ్డుకున్న ప్రకాశ్ జైన్‌పై కేసు వేస్తా. తనకు అర్హత లేదని జైన్‌తోపాటు హెచ్‌సీఏ అధికారులు కూడా రిటర్నింగ్ ఆఫీసర్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారు. తనకు క్లియరెన్స్ ఇస్తూ బీసీసీఐ పంపిన లేఖలు నా వద్ద ఉన్నాయి. వాటితో లీగల్‌గా ముందుకు వెళ్తాను. బీసీసీఐ నుంచి తనకు అనుమతిలేదని హెచ్‌సీఏ అధ్యక్షుడు జి వివేక్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. వివేక్ ఇలా అబద్ధాలు చెప్పడం మంచిది కాదు. వివేక్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు' అని అజార్ ఆరోపించారు. బీసీసీఐ అనుమతి లేకుండానే హెచ్‌సీఏ 'జి వెంకటస్వామి' (వివేక్ తండ్రి) కప్ టోర్నీ నిర్వహిస్తోందని ఆయన చెప్పారు. సుప్రీం కోర్టు ఆదేశాలు, లోథా కమిటీ సూచనలను హెచ్‌సీఏ పాటించడం లేదని విమర్శించారు. క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్న వివేక్ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అనర్హుడని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని అజార్ డిమాండ్ చేశారు. బీసీసీఐ అధికారులు రాహుల్ జొహ్రీ, వినోద్ రాయ్‌లను కలిసి ఈ అంశాలన్నింటిపై చర్చిస్తానని ఆయన చెప్పారు.

బీసీసీఐకి లేఖ రాశా

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జి. వివేక్ చేసిన ఆరోపణలను టీమిండియా మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ శనివారం ఖండించారు. హెచ్‌సీఏలో జరుగుతున్న సంఘటనలపై బీసీసీఐకి లేఖ రాశానని ఆయన చెప్పారు. ఈ నెల 7వ తేదీన జరిగిన స్పెషల్ జనరల్ మీటింగ్ (ఎస్‌జీఎం)కు అజారుద్దీన్‌ను హెచ్‌సీఏ అనుమతించకపోవడంతో ఈ వివాదం మొదలైంది. లోథా కమిటీ సంస్కరణలకు ఆమోద ముద్ర పడిన ఈ ఎస్‌జీఎంకు తొలుత అజారుద్దీన్‌ను అనుమతించలేదు. తర్వాత అధ్యక్షుడు వివేక్‌తో శివలాల్ యాదవ్ మాట్లాడిన అనంతరం అనుమతించినట్టు వార్తలు వచ్చాయి. తాను నేషనల్ క్రికెట్ క్లబ్‌కు వైస్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నానని.. కానీ తనకు ఏ క్లబ్‌లోనూ సభ్యత్వం లేదని చెప్పి మీటింగ్‌కు అనుమతించలేదని అజారుద్దీన్ చెప్పారు. 'ఏ క్లబ్‌లోనూ నాకు సభ్యత్వం లేదని వారంటూనే ఉన్నారు. నిజానికి నేను నేషనల్ క్రికెట్ క్లబ్‌కు ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నాను. ఆ లెటర్ కూడా వారిదగ్గర ఉంది. అప్పటి హెచ్‌సీఏ కార్యదర్శి (శేష్) దానికి ఆమోద ముద్ర కూడా వేశారు. అయితే సస్పెండ్‌కు గురైన కార్యదర్శి శేష్ నారాయణ్ ఈ నెల 3వ తేదీనే అజారుద్దీన్‌కు ఇన్విటేషన్ కార్డ్ పంపారు. '5వ తేదీన సెక్రెటరీని సస్పెండ్ చేస్తారని నాకెలా తెలుస్తుంది. నాకు ఆహ్వానం ఉంది. అది నాతప్పు కాదు కదా!' అని అజారుద్దీన్ వివరించారు.



ఒక అంతర్జాతీయ క్రికెట ర్‌గా తనను సమావేశానికి అనుమతించాల్సిందని మాజీ కెప్టెన్ అన్నారు. లోథా కమిటీ సంస్కరణలను ఇంతకుముందే పాస్ చేసిన తర్వాత మళ్లీ ఎస్‌జీఎంను ఏర్పాటు చేయడమేంట ని అజారుద్దీన్ ప్రశ్నించారు. 'ఇప్పటికే నమోదైన లోథా రిపోర్ట్‌ను మళ్లీ ఆమోదించ మేంటి? ఎన్నిసార్లు ఆమోదిస్తారో నాకు అర్థం కావడం లేదు' అని ఆయన అన్నారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలతో జీవితకాల నిషేధానికి గురైన తన నిర్దోషిత్వాన్ని బీసీసీఐ గుర్తించిందని అజారుద్దీన్ చెప్పారు. 'బీసీసీఐ కూడా నా నిర్దోషిత్వాన్ని గుర్తించింది. నన్ను సన్మానించింది. నిజంగా నేను నిషేధిత సభ్యుడిని అయితే నేను నిర్దోషిని కాకపోతే సన్మాన కార్యక్రమానికి నన్నెందుకు పిలుస్తారు? ఆ వేదికపై నేనెలా కూర్చుంటాను? 2005లో నాపై నిషేధం అమల్లో ఉన్న సమయంలోనే అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు శరద్ పవార్ నన్ను సన్మానించారు' అని అజారుద్దీన్ చెప్పారు. హైకోర్టు ఉత్తర్వుల వల్ల తనపై ఎటువంటి నిషేధమూ లేదన్నారు. హెచ్‌సీఏలో జరుగుతున్న పరిణామలన్నీ బీసీసీఐకి లేఖ రాశానని ఆయన చెప్పారు. 'తదుపరి చర్య కింద బీసీసీఐకి, సీఓఏ (కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్)కు హెచ్‌సీఏలో జరుగుతున్న పరిణామాలపై లేఖ రాశాను. హెచ్‌సీఏలో అన్నీ అక్రమాలే జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ కఠిన చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నాను. ఖచ్చితంగా దీనిపై బీసీసీఐ స్పందిస్తుందని భావిస్తున్నాను. సీఓఏ చీఫ్ వినోద్ రాయ్ ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారనుకుంటాను. ఆయన రాగానే తప్పకుండా కలుస్తాను' అని అన్నారు. లోథా సంస్కరణల నేపథ్యంలో హెచ్‌సీఏకు మళ్లీ ఎన్నికలు జరగాలని అజారుద్దీన్ చెప్పారు.

అజారుద్దీన్ ఆరోపణల్లో వాస్తవం లేదు: హెచ్‌సీఏ సెలెక్టర్లు

యువ క్రికెటర్ల సెలెక్షన్స్‌లో అవినీతి జరుగుతోందన్న అజారుద్దీన్ ఆరోపణలను హెచ్‌సీఏ సెలెక్టర్లు శనివారం ఖండించారు. ఈ మేరకు మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఈ నెల 7వ తేదీన జరిగిన ఎస్‌జీఎంలో అంతర్జాతీయ మాజీ క్రికెటర్ అజారుద్దీన్ మాపై ఆరోపణలు చేశారు. రాష్ట్ర జట్టుకు క్రికెటర్లను ఎంపిక చేసే సెలెక్టర్లు లంచం తీసుకుంటున్నారని అన్నారు. అంతేకాదు ఒక మహిళ తన వద్దకు వచ్చి ఒక క్రికెటర్‌ను జట్టుకు ఎంపిక చేయడానికి సెలెక్టర్లు రూ. 5 లక్షలు అడుగుతున్నారని తనకు చెప్పినట్టు అజారుదీన్ స్పష్టంగా చెప్పారు. 2017-18కి హెచ్‌సీఏ సెలెక్టర్లుగా కొనసాగుతున్న మేము ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. సెలెక్టర్లందరికీ మచ్చ తెచ్చే ఈ ఆరోపణలను అజారుద్దీన్ నిరూపించాలి. ఆ సెలెక్టర్ ఎవరో చెప్పాలి. ఎటువంటి ఆధారాలూ లేకుండా ఆయన ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు. తన ఆరోపణలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం' అని ఆ ప్రకటనలో సెలెక్టర్లు పేర్కొన్నారు. ఆరుగురు సెలెక్టర్లు జి. అరవింద్ శెట్టి, ఎస్. విష్ణు వర్ధన్, పీఎస్ నిరంజన్, పి. విజయ్ కుమార్, పి. సుందర్ రాజన్, జి. సంజయ్ పటేల్ స్వయంగా సంతకాలు చేసిన ప్రకటనను మీడియాకు విడుదల చేశారు.

ఆఫ్ఘనిస్థాన్ శుభారంభం

- తొలి మ్యాచ్‌లో పాక్‌పై గెలుపు
- రసూలి అజేయ అర్ధ సెంచరీ
- అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్

వాంఘరి (న్యూజిలాండ్): డార్విష్ రసూలి అజేయ అర్ధ సెంచరీ చేయడంతో అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు శుభారంభం చేసింది. శనివారమిక్కడ ప్రారంభమైన ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ 5 వికెట్లతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. తొలుత బ్యాటిగ్‌కు దిగిన పాకిస్థాన్ జట్టు 47.4 ఓవర్లలో 188 పరుగులకు ఆలౌటైంది. తర్వాత ఆఫ్ఘనిస్థాన్ జట్టు 47.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసింది. గెలవగల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కానీ తర్వాత వచ్చిన రసూలి వికెట్ కీపర్ ఇక్రమ్ అలీ ఖిల్‌తో కలిసి జట్టును ఒడ్డుకు చేర్చాడు. ఖిల్‌తో (46) కలిసి రసూలి 75, నిసార్ వహ్‌దత్ (19)తో కలిసి అజేయ 27 పరుగుల భాగస్వామ్యాన్ని అందించిన రసూలి.. అజ్మతుల్లా ఒమర్‌జాయ్‌తో కలిసి మరో 15 బంతులు మిగిలివుండగానే జట్టును లక్ష్యానికి చేర్చాడు. ఎక్కువ సేపు క్రీజులో ఉండి జట్టును ఇబ్బందుల నుండి బయటపడేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని రసూలి చెప్పాడు.



అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ జట్టులో ఓపెనర్ మహ్మద్ జైద్ (0) డకౌటయ్యాడు. మూడో నంబర్ బ్యాట్స్‌మన్ అమ్మద్ ఆలమ్ 1 పరుగుకే వెనుదిరిగాడు. అయితే అలీ జర్యాబ్ ఆసిఫ్‌తో (30) కలిసి వికెట్ కీపర్ రొహైల్ నాజిర్ పాక్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ 138 బంతుల్లో 88 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. నాజిర్ (81) అవుట్ కావడంతో పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. 42 పరుగులకు ఏడు వికెట్లు కోల్పోయింది. ఆఫ్ఘనిస్థాన్ ఫాస్ట్ బౌలర్ ఒమర్‌జాయ్, లెగ్ స్పిన్నర్ క్వైస్ అహ్మద్ మూడేసి వికెట్లు తీసుకున్నారు.

ఇక తొలి రోజు జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో జింబాబ్వే 10 వికెట్లతో పపువా న్యూ జెనీవాపై గెలిచింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన జెనీవా జట్టు 95 పరుగులకు ఆలౌటైంది. తర్వాత జింబాబ్వే జట్టు వికెట్ నష్టపోకుండా 14 ఓవర్లలో 98 పరుగులు చేసింది. మరో మ్యాచ్‌లో నమీబియాపై బంగ్లాదేశ్ 87 పరుగులతో గెలిచింది. వర్షం అంతరాయం వల్ల 20 ఓవర్ల మ్యాచ్ ఆడాల్సివచ్చింది. దీంతో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ 4 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. తర్వాత నమీబియా జట్టు 6 వికెట్లు కోల్పోయి 103 పరుగులు మాత్రమే చేయగలిగింది.

మరో మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై న్యూజిలాండ్ జట్టు 8 వికెట్లతో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 233 పరుగులు చేసింది. తర్వాత న్యూజిలాండ్ జట్టు 39.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 234 పరుగులు సాధించింది.



తొలి రోజు

బౌలర్ల హవా

- అశ్విన్‌కు మూడు వికెట్లు
- మార్‌క్రమ్, ఆమ్లా సెంచరీ మిస్
- తొలి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా 269/6
- టీమిండియాతో రెండో టెస్టు

సెంచూరియన్: సౌతాఫ్రికాతో రెండో టెస్టును టీమిండియా ఆశావహంగా ప్రారంభించింది. టాస్ గెలిచిన సౌతాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి సెషన్‌లో వికెట్ పడకుండా ఓపెనర్లు జాగ్రత్తగా ఆడుతూనే స్కోరు బోర్డ్‌పై పరుగులు కూడా నమోదు చేశారు. ఓపెనర్ల భాగస్వామ్యాన్ని విడగొట్టేందుకు టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ అన్ని ప్రయత్నాలూ చేశాడు. కానీ ఫలితం దక్కలేదు. వికెట్ నష్టపోకుండానే తొలి సెషన్ ముగిసింది. కానీ రెండో సెషన్‌లో భారత బౌలర్ల కష్టానికి ఫలితం దక్కింది. ప్రమాదకరమైన ఈ జోడీని రవిచంద్రన్ అశ్విన్ విడగొట్టాడు. సెంచరీకి చేరువైన మరో ఓపెనర్‌ను కూడా పెవిలియన్ పంపాడు. తర్వాత చివరి సెషన్‌లో టీమిండియాను అదృష్టదేవత వరించింది. ఇద్దరు క్రికెటర్లు రనౌటయ్యారు. ప్రమాదకరమైన డివిలియర్స్‌ను ఇషాంత్ అవుట్ చేశాడు. మొత్తానికి తొలి రోజు భారత బౌలర్ల హవా కొనసాగింది. శనివారం ఆట ముగిసే సమయానికి సౌతాఫ్రికా 6 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది.

సౌతాఫ్రికా జట్టులో ఒక మార్పు జరగగా, టీమిండియాలో మూడు మార్పులు చోటు చేసుకున్నాయి. లుంగి ఎంగిడికి తుది జట్టులో చోటు దక్కింది. దీంతో అంతర్జాతీయ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. డేల్ స్టెయిన్ స్థానంలో ఎంగిడిని తీసుకున్నారు. ఇక టీమిండియా విషయానికొస్తే.. ఈ మ్యాచ్‌లో ఇషాంత్ శర్మ కోసం భువనేశ్వర్ కుమార్‌ను తప్పించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తొలి టెస్టులో భువీ ఆరు వికెట్లు తీశాడు. తొలి రోజు ఆటలో 12 పరుగులకే 3 వికెట్లు తీశాడు. వృద్ధిమాన్ సాహ స్థానంలో పార్థివ్ పటేల్‌ను తీసుకున్నారు. శిఖర్ ధావన్ స్థానంలో కేఎల్ రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కింది.

మార్‌క్రమ్, ఎల్గార్ షో

తొలి సెషన్‌లో ఓపెనర్లు ఐడెన్ మార్‌క్రమ్, డీన్ ఎల్గార్ షో నడిచింది. వీరిద్దరి భాగస్వామ్యాన్ని విడగొట్టేందుకు కెప్టెన్ కోహ్లీ చేసిన ప్రయోగాలేవీ ఫలించలేదు. ఈ ఓపెనర్లిద్దరినీ ఇషాంత్ శర్మ ఇబ్బంది పెట్టాడు. అయినప్పటికీ మార్‌క్రమ్ కొన్ని చూడచక్కని కవర్ డ్రైవ్స్ కొట్టగా.. ఎల్గార్ ఇబ్బంది పడ్డాడు. ఎల్గార్‌ను అవుట్ చేసే అవకాశం చేజారింది. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో ఎల్గార్ ఫైన్‌లెగ్ మీదుగా హుక్ షాట్ కొట్టాడు. అయితే చాలా దూరంలో ఉన్న మురళీ విజయ్ ఆ క్యాచ్‌ను అందుకునేందుకు ప్రయత్నించాడు. కానీ అతని ముందు పడ్డ బంతి బౌన్స్ అయి అందకుండా బౌండరీ దాటింది. రవిచంద్రన్ అశ్విన్ బౌలింగ్‌లో ఎల్గార్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చినట్టు భావించిన టీమిండియా అప్పీల్ చేసింది. కానీ ఫీల్డ్ అంపైర్ 'నాటౌట్' నిర్ణయంతో సంతృప్తి చెందని కోహ్లీ రివ్యూ కోరాడు. అయితే బంతి బ్యాట్ అంచును తాకలేదని రీప్లేలో స్పష్టంగా తెలిసింది. భోజన విరామ సమయానికి సౌతాఫ్రికా వికెట్ నష్టపోకుండా 78 పరుగులు చేసింది. మార్‌క్రమ్ అర్ధ సెంచరీ సాధించాడు.

లంచ్ తర్వాత 2 వికెట్లు

ఎట్టకేలకు భోజన విరామం తర్వాత ఈ బ్యాటింగ్ పిచ్‌పై భారత బౌలర్ల కష్టానికి ఫలితం దక్కింది. రవిచంద్రన్ అశ్విన్ ముందుగా డీన్ ఎల్గార్‌ను (31), తర్వాత ఐడెన్ మార్‌క్రమ్‌ను (94)ను పెవిలియన్ పంపాడు. సొంత అభిమానుల ముందు మార్‌క్రమ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 150 బంతుల్లో 15 బౌండరీలు కొట్టిన మార్‌క్రమ్ సెంచరీని పూర్తి చేయలేకపోయాడు. మైదానమంతటా పరుగులు సాధించిన మార్‌క్రమ్ ఏకాగ్రత కోల్పోవడంతో అవుటయ్యాడు. రెండో సెషన్ ప్రారంభమైన కొద్ది సేపటికే ఎల్గార్ అవుటయ్యాడు. అశ్విన్ వేసిన బంతిని ఆడేందుకు క్రీజు వదిలి ముందుకొచ్చాడు. కానీ తర్వాత వెనక్కితగ్గి మిడాఫ్ మీదుగా ఆడబోయి సిల్లీ మిడాఫ్ స్థానంలో ఉన్న మురళీ విజయ్ చేతికి చిక్కాడు. తర్వాత వచ్చిన హాషీం ఆమ్లాతో కలిసి మార్‌క్రమ్ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. వీరిద్దరూ 50 పరుగుల భాగస్వామ్యం పూర్తి చేసిన తర్వాత మార్‌క్రమ్ అవుటయ్యాడు. అశ్విన్ వేసిన బంతిని కట్ షాట్ ఆడబోయి కీపర్ పార్థివ్ పటేల్ చేతికి చిక్కాడు. అనుమానం వచ్చిన మార్‌క్రమ్ రివ్యూ కోరాడు. బంతి బ్యాట్ అంచును తాకినట్టు స్పష్టంగా తేలడంతో పెవిలియన్ వెళ్లకతప్పలేదు.

మూడో సెషన్‌లో బౌలర్ల హవా

టీ విరామం తర్వాత పిచ్ భారత బౌలర్ల హవా కొనసాగింది. ముందుగా సెంచరీ దిశగా వెళుతున్న హాషీం ఆమ్లా రనౌటయ్యాడు. తర్వాత డివిలియర్స్‌ను ఇషాంత్ శర్మ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇషాంత్ వేసిన బంతికి డివిలియర్స్ షాట్ కొట్టబోయాడు. బంతి అతని బ్యాట్ లోపలి అంచును తాకి వికెట్లపై బేల్స్‌ను పడగొట్టింది. తర్వాత క్వింటన్ డి కాక్ డకౌట్ కాగా.. వెర్నాన్ ఫిలాండర్ పరుగుల ఖాతా ప్రారంభించకుండానే రనౌటయ్యాడు. 47వ ఓవర్లో టీమిండియా కొత్త బంతిని తీసుకుంది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ప్లెసిస్ (24), మహరాజ్ (10) క్రీజులో ఉన్నారు.

స్కోరు బోర్డు

సౌతాఫ్రికా ఇన్నింగ్స్: డీన్ ఎల్గార్ (సి) విజయ్ (బి) అశ్విన్ 31, మార్‌క్రమ్ (సి) పటేల్ (బి) అశ్విన్ 94, ఆమ్లా రనౌట్ 82, డివిలియర్స్ (బి) ఇషాంత్ 20, డు ప్లెసిస్ నాటౌట్ 24, డి కాక్ (సి) కోహ్లీ (బి) అశ్విన్ 0, ఫిలాండర్ రనౌట్ 0, మహరాజ్ నాటౌట్ 10; ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం 90 ఓవర్లలో 269/6; వికెట్ల పతనం: 1-85, 2-148, 3-199, 4-246, 5-250, 6-251; బౌలింగ్: బుమ్రా: 18-4-57-0, షమీ: 11-2-46-0, ఇషాంత్: 16-3-32-1, పాండ్యా: 14-4-37-0, అశ్విన్: 31-8-90-3.



యాక్సెల్‌సెన్

అహ్మదాబాద్ 'స్మాష్'

- ఉత్కంఠ భరిత సెమీఫైనల్లో బెంగళూరు గెలుపు
- ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్

హైదరాబాద్: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్‌లో బెంగళూరు బ్లాస్టర్స్ ఫైనల్‌కు చేరుకుంది. శనివారమిక్కడ జరిగిన ఉత్కంఠ రెండో సెమీఫైనల్లో బెంగళూరు జట్టు 4-3తో అహ్మదా బాద్ స్మాష్ మాస్టర్స్‌ను చిత్తు చేసింది. దీంతో ఆదివారం జరగనున్న ఫైనల్ పోరులో హైదరాబాద్ హంటర్స్‌తో బెంగళూరు బ్లాస్టర్స్‌తలపడుతుంది.

తొలుత జరిగిన పురుషుల సింగిల్స్‌లో బెంగళూరు బ్లాస్టర్స్‌కు చెందిన చాంగ్ వీ ఫెంగ్ 1-2 (2-15, 15-14, 10-15)తో అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్‌కు చెందిన సమీర్ వర్మ చేతిలో ఓటమిపాలయ్యాడు. దీంతో అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్ 1-0 ఆధిక్యంతో నిలిచింది. తర్వాత జరిగిన పురుషుల డబుల్స్‌ను బెంగళూరు జట్టు ట్రాంప్ మ్యాచ్‌గా ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో బెంగళూరు జట్టుకు చెందిన కిమ్ స రాంగ్, మటియాస్ బోయె జోడీ 2-0 (15-13, 15-12)తో అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్‌కు చెందిన రెగినాల్డ్, నందగోపాల్ జంటపై గెలిచింది. దీంతో బెంగళూరు బ్లాస్టర్స్ జట్టు 2-0 ఆధిక్యంతో నిలిచింది. తర్వాత జరిగిన మహిళల సింగిల్స్‌ను అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్ జట్టు ట్రంప్ మ్యాచ్‌గా ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో బెంగళూరు బ్లాస్టర్స్‌కు చెందిన క్రిస్టీ గిల్మోర్‌ను 1-2 (15-8, 13-15, 8-15)తో అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్‌కు చెందిన ఐ జు యింగ్ ఓడించింది. దీంతో బెంగళూరు 2, అహ్మదాబాద్ 3 పాయింట్లతో నిలిచాయి. తొలి గేమ్‌ను గెలిచిన గిల్మోర్ రెండో గేమ్‌లో అంతో ఇంతో ప్రతిఘటించింది. కానీ మూడో గేమ్‌లో ఆ మేరకు పోటీ ఇవ్వలేకపోయింది. తర్వాత జరిగిన మరో పురుషుల సింగిల్స్‌లో బెంగళూరు బ్లాస్టర్స్‌కు చెందిన విక్టర్ యాక్సెల్‌సెన్ 2-0 (15-11, 15-14)తో అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్‌కు చెందిన హెచ్‌ఎస్ ప్రణయ్‌పై గెలిచాడు. దీంతో స్కోరు 3-3తో సమమైంది. దీంతో చివరి మ్యాచ్‌పై ఉత్కంఠ పెరిగింది. ఇక చివరిగా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో బెంగళూరు బ్లాస్టర్స్‌కు చెందిన కిమ్ స రాంగ్, ఎన్. సిక్కి రెడ్డి జోడీ 2-1 (15-12, 13-15, 15-9)తో అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్‌కు చెందిన లా చుక్ హిమ్, కమిల్లా రిథర్ జుహల్ ద్వయాన్ని చిత్తు చేసింది. దీంతో 4-3తో బెంగళూరు జట్టు ఫైనల్‌కు చేరుకుంది.

ఐపీఎల్ వేలంలో 1122 ప్లేయర్స్

- పేర్లు నమోదు చేసుకున్న యువరాజ్, గంభీర్, రూట్

న్యూఢిల్లీ: ఈ ఏడాది ఐపీఎల్ వేలానికి 1122 మంది క్రికెటర్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారని శనివారం బీసీసీఐ ప్రకటించింది. ఈ వేలం ఈ నెల 27, 28 తేదీల్లో బెంగళూరులో జరగనుంది. అయితే కోచ్ వద్దంటున్నా ఇంగ్లండ్ టెస్టు జట్టు కెప్టెన్ జో రూట్ తన పేరును నమోదు చేసుకోవడం గమనార్హం. ఈ వేలంలో 282 మంది విదేశీ క్రికెటర్లు ఐపీఎల్ కాంట్రాక్ట్‌ను దక్కించుకోనున్నారు. ఇంగ్లండ్ నుంచి 26 మంది, ఆస్ట్రేలియా నుంచి 58 మంది, న్యూజిలాండ్ నుంచి 30 మంది, సౌతాఫ్రికా నుంచి 57 మంది క్రికెటర్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి కూడా 13 మంది క్రికెటర్లు ఐపీఎల్‌పై ఆసక్తి కనబరిచారు. శ్రీలంక నుంచి 39, వెస్టిండీస్ నుంచి 39 మంది క్రికెటర్లు ఈ వేలంలో పాల్గొననున్నారు.

భారత్ యువ సేన రెడీ

- నేడు ఇండియా, ఆస్ట్రేలియా మ్యాచ్
- అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్

మౌంట్ మాంగనుయ్: భారత యువకులు ఎలా ఆడతారో? అన్న ఉత్కంఠ అందరిలోనూ ఉంది. ఐసీసీ అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్‌లో ఆదివారం ఇండియా, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. రాహుల్ ద్రవిడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న ఈ జట్టులో ప్రతిభకు కొదువ లేదు. స్థానిక వాతావరణానికి అలవాటు పడేందుకు టోర్నీ ప్రారంభానికి చాలా రోజుల ముందే ఇక్కడికి చేరుకుంది. ఇండియా మూడుసార్లు చాంపియన్‌గా నిలిచింది. చివరిసారి 2014లో టైటిల్ గెలిచింది. అండర్-19, ఇండియా-ఎ జట్లకు కోచ్‌గా వ్యవహరిస్తున్న ద్రవిడ్ వ్యక్తిగత ప్రతిభపై దృష్టి పెట్టడాన్ని ఇష్టపడరు. బ్యాటింగ్‌లో కెప్టెన్ పృథ్వీ షా కీలకపాత్ర పోషిస్తాడనుకోవడం లేదు. ఎందుకంటే షాతో పాటు ముంబైకి చెందిన హిమాన్షు రాణా కూడా దేశవాళీ క్రికెట్‌లో విధ్వంసకర బ్యాటింగ్ చేశాడు. మూడో నంబర్ బ్యాట్స్‌మన్‌గా పంజాబ్‌కు చెందిన శుభ్‌మన్ గిల్ బరిలోకి దిగుతుండడం అందరిలో ఉత్కంఠను రేపుతోంది. ఈ ఏడాది రంజీ సీజన్‌లో స్ఫూర్తిదాయక ఆటను ప్రదర్శించి గుండెల నిండా ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు.



తొలి మ్యాచ్‌కు సన్నాహకంపై కెప్టెన్ పృథ్వీ షా పూర్తి సంతృప్తి వ్యక్తం చేశాడు. 'టోర్నీ ప్రారంభానికి వారం రోజుల ముందే ఇక్కడికి వచ్చాం. రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌లు కూడా ఆడాం. అన్నీ సవ్యంగా జరుగుతున్నాయి. టోర్నీకి పూర్తి స్థాయిలో సిద్ధపడ్డాం. వరల్డ్ కప్ గెలవడమే మా ఏకైక లక్ష్యం. అదే సమయంలో తొలి మ్యాచ్ గెలవడం కూడా ముఖ్యమే' అని షా అన్నాడు. ప్రత్యర్థి ఆస్ట్రేలియా కెప్టెన్ జాసన్ సంఘ కూడా దేశవాళీ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. మాజీ కెప్టెన్ స్టీవ్ వా కుమారుడు ఆస్టిన్ ఈ టోర్నీలో ఆడుతుండడం మరో విశేషం. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ జేమ్స్ సూదర్లాండ్ కుమారుడు విల్ కూడా ఈ జట్టులో ఆడుతున్నాడు.

ఇండియా: పృథ్వీ షా (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, ఆర్యన్ జుయల్, అభిషేక్ శర్మ, ఆర్షదీప్ సింగ్, హార్విక్ దేశాయ్, మన్‌జోత్ కల్రా, కమలేష్ నగర్‌కోటి, పంకజ్ యాదవ్, రియాన్ పరాగ్, ఇషాన్ పోరె ల్, హిమాన్షు రాణా, అనుకుల్ రాయ్, శివం మవి, శివ సింగ్.

ఆస్ట్రేలియా: జాసన్ సంఘ (కెప్టెన్), విల్ సూదర్లాండ్, జేవియర్ బార్లెట్, మాక్స్ బ్రియాంట్, జాక్ ఎడ్వర్డ్స్, జాక్ ఇవాన్స్, జర్రాడ్ ఫ్రీమన్, రియాన్ హాడ్లీ, బాక్స్‌టర్ హోల్ట్, నాథన్ మెక్‌స్వీనే, జోనాథాన్ మెర్లో, లాయిడ్ పోప్, జాసన్ రాల్స్‌టన్, పరమ్ ఉప్పల్, ఆస్టిన్ వా.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam publications private limited, Printed at JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, Survey No:127, Plot No:12, Mallapur Village, Nacharam, Medchal District.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade,4th&5th Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-46519999. E-mail Id. manamtelugudaily1@gmail.com.